www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 207   బుధవారం, ఏప్రిల్ 22, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




# ప్రధాని మోదీ ఓ ఉగ్రవాది..

**కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు**



**చెన్నై,21 :** ప్రధాని మోదీ ఓ ఉగ్రవాది అని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయితే ఆయన ప్రత్యర్థులను బెదిరించి, భయపెడతారని.. ఆ అర్థంలోనే ఆ పదం వాడానని తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. సోమవారం చెన్నైలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.బీజేపీతో ఏఐఏడీఎంకే పొత్తు పెట్టుకోవడం గురించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'వాళ్లు ఎలా మోదీతో కలుస్తారు? ఆయనొక ఉగ్రవాది. ఆయనకు సమానత్వంపై

మిగతా2లో...

# రూల్ ఆఫ్ లాకు లోబడి సేవలు

## - సివిల్ సర్వెంట్స్‌కు సిఎస్ సూచనలు



**అమరావతి,ఏప్రిల్ 21 :** సివిల్ సర్వెంట్స్ రూల్ ఆఫ్ లాకు లోబడి సేవలు అందించేందుకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో 18వ సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సీఎస్ మాట్లాడుతూ..సివిల్ సర్వెంట్‌లు ఎల్లప్పుడూ ఆదర్శవంతంగా ఉండాలని అన్నారు. నిరంతరం విజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతను అలవర్చుకోవాలని సూచించారు. భారతదేశ పరిపాలన వ్యవస్థకు సివిల్ సర్వెంట్లు వెన్నెముక వంటివారని

మిగతా2లో...

# తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

**రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు వెల్లడి**



**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** తెలంగాణకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన మేరకు చేయూతను ఇస్తోందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.12 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. అలాగే గత రెండేళ్లలో రూ. లక్ష యాభై వేల కోట్లు రాష్ట్రానికి ఇచ్చిందని ఆయన వివరించారు. దీనిపై

మిగతా2లో...

# ఔను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా...

**కెసిఆర్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసు**

**హుందాగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిది**

**కావాలనే కెసిఆర్ సభరోజు సభ పెట్టారు**

**కురచ బుద్ధి చాటుకున్న రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే ఢిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనే ందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరఫున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీలో

మిగతా2లో...



# తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

**నార్వే బృందంతో మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** తెలంగాణలో పెట్టుబడుల కోసం నార్వే కంపెనీలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే ప్రతినిధులు ఈరోజు మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యారు. మే ఎలిన్ స్టెనర్

మిగతా2లో...

# తెలంగాణకు 8 కొత్త రైళ్లు



**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** రైల్వే మంత్రిత్వ శాఖ తెలంగాణకు ఎనిమిది కొత్త రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్‌లోని కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి స్టేషన్ల నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా ఈ కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. హైదరాబాద్ నుంచి ఈ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లు భువనేశ్వర్, తిరుచానూరు, తిరుపతి, శ్రీ గంగానగర్, జైపూర్ వంటి ముఖ్యమైన నగరాలకు కనెక్టివిటీని పెంచుతాయని, దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కాగా, ఈ రైళ్లు మే నుంచి జూలై మధ్య దశల వారీగా ప్రారంభం అవుతాయి. రైళ్లన్నీ వారానికి ఒకసారి నడుస్తాయి. కాగా, తెలంగాణకు ఎనిమిది రైళ్లను కేటాయించినందుకు ప్రధాని మోదీకి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రైవేట్ పరం చేసే యత్నాలను అడ్డుకుంటాం
- ప్రజలు సమస్యల్లో ఉంటే సభలతో కాలయాపనా..?
- 25న రాజకీయ శక్తిగా ముందుకు రాబోతున్నాం
- జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్ 21:** ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికులంటే లెక్కలేనితనంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు. ఆర్‌టిసిలో కార్మికులు లేకుండా చేసి సంస్థను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమ్మెకు

మిగతా2లో...

# భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

**కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,ఏప్రిల్ 21** భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పుకొచ్చారు. ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భూభారతి పోర్టల్ రైతులకు భద్రత, కుటుంబాలకు నమ్మకమని తెలిపారు.

మిగతా2లో...



# 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ భవన్‌లోనే సమావేశాలు**

**తాజా రాజకీయ పరిణాలపై చర్చించే ఛాన్స్**

**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం, రజతోత్సవాల ముగింపు కార్యక్రమాలకు సిద్ధం అవుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు

మిగతా2లో...

# మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

2లో

# సమ్మె ఆలోచన విరమించండి

**చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే**

**ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి**

**విభజనపై ఎంపి తేజస్వీ వ్యాఖ్యలపై చంద్రబాబుకు లేఖ**



2లో

# ఔను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా...

(మొదటి పేజీ తరువాయి)

రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారని హరీశ్‌రావు అన్నారు. నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికే కాంగ్రెస్ సభ పెట్టడంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుందని సెటైర్లు వేశారు. కేసీఆర్ స్థాయి ఏంటో, రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. కానీ రేవంత్ పదేపదే క ఎసిఆర్ పేరు ఎత్తడం, ఆయనకున్న భయాన్ని గుర్తు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ ఇప్పటికైనా హుందాగా మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో కనీసం డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు. మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని సూచించారు.

కేసీఆర్ సభకు పోటీగా సీఎం రేవంత్ రెడ్డి నిన్న సభ పెట్టి తన కురచ బుద్ధి బయట పెట్టుకున్నాడని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభను ముందుగానే నిర్ణయించామని.. కానీ సంకుచిత మనస్తత్వంతో రేవంత్ రెడ్డి పోటీగా సభ పెట్టారని అన్నారు. కేసీఆర్ మాట్లాడే సమయానికి మైక్ పట్టుకున్నాడని విమర్శించారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. సోషల్‌మీడియాలో కేసీఆర్ ప్రసంగాన్ని 36లక్షల మంది లైవ్ చూశారని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కనీసం 4 లక్షల మంది కూడా చూడలేదని అన్నారు. కాంగ్రెస్ అఫిషియల్ సైట్‌లో కేవలం 54 మంది చూశారని పేర్కొన్నారు. రేవంత్ స్థాయి ప్రజలకు అర్థమైందని అన్నారు. ఇప్పటికైనా నీ స్థాయి తెలుసుకో అని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. కేసీఆర్ ప్రసంగం అంతా హుందాగా ఉందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ రేవంత్ రెడ్డి పేరు కూడా తీయలేదని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి ఎంతో ఫ్రస్టేషన్‌తో మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రసంగం స్ట్రీట్ మెన్ కంటే ఘోరంగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి స్పీచ్‌ను ప్రజలు చూడలేదంటేనే స్టేట్ మూడ్ తెలిసిపోయిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సూచనలు పాటించి.. రెండున్నరేళ్లలోనైనా సరిగ్గా పనిచేస్తే కనీసం డిపాజిట్లు అయినా దక్కుతాయని అన్నారు. కేసీఆర్ వ్యాఖ్యలను బాధ్యతగా తీసుకుంటే బాగుంటుందని అన్నారు.

# మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

## ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియ ఏదీ

## ఆర్టీసీ జేఏసీ చైర్మన్ వెంకన్న వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజులవు తున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపక పోవడం విచారకరమన్నారు. 22 నుంచి తలపెట్టిన సమ్మెపై ఆర్టీసీ జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడా రు. సమ్మె కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమ్మెపై జోక్యం చేసుకోవాలి. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన పక్రియ ఇప్పటికీ మొదలుపెట్టలేదు. కాలయాపన కోసమే విలీన కమిటీ వేశారు. నష్టాల్లో ఉన్న మెట్రోను ప్రభుత్వపరం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీని మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోతే.. మూసీ అభివృద్ధి ఎలా చేస్తున్నారు.. ఎలక్టిక్రల్ బస్సులతో ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఆర్టీసీని హైదరాబాద్‌లో లేకుండా చేయాలని ప్రయత్నిస్తు న్నారు. ఆర్టీసీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొనాలి. ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతోందని జేఏసీ ఛైర్మన్ వెంకన్న హెచ్చరించారు. సమ్మె ప్రారంభం అవుతున్నా.. ఇప్పటి వరకు ఆర్టీసీ అధికా రులు, ప్రభుత్వం మమ్మల్ని చర్చలకు పిలవలేదని.. సమ్మె నివారణ కోసం కనీస చర్యలు తీసుకోవటం లేదన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ




ఉద్యోగులను విలీనం చేయాలని అడుగుతున్న పట్టించుకోలేదని.. అధికారం లోని కాంగ్రెస్ పార్టీ.. తన మేనిఫెస్టో లో ఈ అంశాన్ని పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తప్పని పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామన్నారు. ఇవి బస్సులు తీసుకొస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్ డిపోల్లో ఉన్న ఉద్యోగులను జిల్లాలకు పంపే ప్రయత్నం చేస్తుందని.. ఆర్టీసీని నిర్వీ ర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలో భాగంగానే ఇస్తున్నారని విమర్శించారు జేఏసీ చైర్మన్ వెంకన్న. సమ్మె చేయ కుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఎవరు భయపడొద్దని.. కార్మికులు అంద రూ సమ్మె చేయడానికీ సిద్ధంగా ఉన్నారంటూ స్పష్టం చేశారాయన. కాలయాపన కోసమే కమిటీ అంటున్నా రని.. మెట్రో రైల్ వ్యవస్థను వెంటనే విలీనం చేసిన ప్రభుత్వం.. ఆర్టీసీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు.. చర్చలకు వెళ్లటానికి జేఏసీ సిద్ధంగా ఉందని వెల్లడించారు.

# 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో రజతోత్సవ సంబరాల ముగింపు సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, సంస్థాగతంగా పార్టీని బలపరిచే అంశాలపై గులాబీ బాస్ మార్గనిర్దేశర చేయనున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొత్త సమీకరణాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన వ్యూహాన్ని పునర్నిర్మించుకునే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సమావేశం భవిష్యత్తు ఎన్నికల వ్యూహాలు, ప్రజల్లో తిరిగి బలం పెంపొందించుకోవడం, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడంపై దృష్టి సారించనుంది. బీఆర్ఎస్ ప్రస్తుతం తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి ప్రయత్నిస్తోంది. గ్రామస్థాయి నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం పెంచడం, యువతను ఆకర్షించడం, పాత సభ్యత్వాలను తిరిగి క్రియాశీలం చేయడం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రానునట్లు సమాచారం. ఈ నెల 27వ తేదీన తెలంగాణ భవన్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ ముగింపు సమావేశం పార్టీ భవిష్యత్తు దిశను నిర్ణయించే కీలక ఘట్టమని కేడర్ భావిస్తోంది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం ద్వారా గులాబీ పార్టీ తన రాజకీయ వ్యూహాలను పునరుద్ధరించుకునే అవకాశం ఉంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణంపై గులాబీ కేడర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడం, కొత్త కమిటీల ఏర్పాటు, నాయకత్వ బాధ్యతల పునర్వ్యవస్థీకరణపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త వ్యూహాలు రూపొందించనున్నట్లు సమాచారం.

ఈ సమావేశానికి బీఆర్ఎస్ కీలక నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్లు పాల్గొననున్నారు. ఈ సమావేశం ద్వారా పార్టీ అంతర్గత సమన్వయాన్ని బలోపేతం చేయడమే కాకుండా, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కేసీఆర్ సమగ్ర సమీక్ష చేయనున్నారు.

# సమ్మె ఆలోచన విరమించండి



**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** టీజీఎస్‌ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి వద్దని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొనడం పట్ల పొన్నం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం అని లేఖలో పొన్నం పేర్కొన్నారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# ప్రధాని మోదీ ఓ ఉగ్రవాది..

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం లేదు. ఆయన పార్టీ సమానత్వాన్ని, న్యాయాన్ని నమ్మదు. వీళ్లు వెళ్లి వాళ్లతో కలుస్తున్నారు. దానర్థం ప్రజాస్వామ్యాన్ని వాళ్లు బలహీనపరుస్తున్నారనే' అని ఖర్గే ధ్వజమెత్తారు.

# రూల్ ఆఫ్ లాకు లోబడి సేవలు

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు.. వీరి అంకితభావాన్ని, నిరంతర కృషిని గౌరవిస్తూ ప్రతి ఏడాది ఏప్రిల్ 21న జాతీయ పౌర సేవల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే అధికారులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని సీఎస్ పేర్కొన్నారు.

# తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

తాను చర్చకు సిద్ధమని ప్రకటించారు. అందుకు మీరు సిద్ధమా అంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సవాల్ విసిరారు. ఈ అంశంపై మీరు ఇద్దరు ఎక్కడికి వచ్చినా తాను చర్చకు సిద్ధమన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించి చెబితే తాను సైతం చర్చకు సిద్ధమని కుండబద్దలు కొడతానన్నారు. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తమ వద్ద రాయబారాలు నడపడం లేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి.. ఆ పార్టీ నేతల వద్ద మోకరిల్లుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం సీబీఐకి ఇవ్వమంటే.. నాణ్యత లేని బ్యారేజీలను మాత్రమే సీబీఐకి అప్పగించారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. దీనిని కాళేశ్వరం మొత్తం మీద సీబీఐ విచారణ అంటే ఎలా? అంటూ ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు కాదు.. గత పదేళ్లలో టీఆర్ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ అక్రమ మీటర్లు వేసి రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకే సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు సమావేశాలు పెట్టినట్లుగా ఉందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు పేర్కొన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌పై నేడు తీర్పు

**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై ఏర్పాటు చేసిన కమిషన్‌కు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక తీర్పు ఇవ్వనుంది. ఈ కమిషన్‌ను సవాల్ చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ ఘోష్ నేతృత్వంలోని కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ వారు కోర్టును ఆశ్రయించారు. ఇదిలా ఉండగా, కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకూ డదని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో నేడు వెలువడే తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసులో కోర్టు తీసుకునే నిర్ణయం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన తదుపరి పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

నేతృత్వంలో హై లెవల్ డెలిగేషన్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రితో వారు చర్చించారు. 'తెలంగాణ-నార్వే' ద్వైపాక్షిక సహకారంపై కీలక చర్చలు జరిగాయి. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో అనుకూల విధానాలు ఉన్నాయని తెలిపారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఏఐ, ÷-లకైమేట్ టెక్, హెల్త్ టెక్ రంగాల్లో కలసి పని చేసేందుకు రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. 'తెలంగాణ-నార్వే వర్కింగ్ గ్రూప్' ఏర్పాటు ప్రతిపాదనపై కూడా చర్చించారు. పెట్టుబడులకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి నార్వే సిద్ధమని రాయబారి వెల్లడించారు.ం

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

దిగిన ఆర్టిజన్లను బెదిరించి విధుల్లో చేరేలా ఒత్తిడి చేశారని అన్నారు. ప్రజలందరూ సమస్యల్లో ఉంటే అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయని మండిపడ్డారు. కార్మికులంటే ఈ ప్రభుత్వానికి లెక్కలేదని అన్నారు. ఆర్టిసిని ప్రైవేటుపరం చేసే కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరిచారు. వెంటనే ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని కవిత డిమాండ్ చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం, ప్రతిపక్షం సభలు పెట్టాయంటూ మండిపడ్డారు. ప్రతిపక్షం ఉట్టికథలు చెబితే.. ప్రభుత్వం పిట్టకథలు చెప్పిందంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సభలో బీజేపీపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడలేదని జాగృతి అధ్యక్షురాలు నిలదీశారు. వెయ్యి ఏళ్లైనా బీఆర్ఎస్ మారదని కవిత వ్యాఖ్యానించారు. గుంటనక్క నిన్న ఢిల్లీ వెళ్లి ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిసిందన్నారు. ప్రాజెక్ట్‌ల్లో అవినీతి నుంచి బయటపడేందుకు ఆర్ఎస్ఎస్‌తో చర్చలు జరిపారంటూ కవిత ఆరోపించారు. ఈనెల 25న తెలంగాణ రాజకీయాల్లోకి నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని, ప్రజలందరికీ ఈ వేదిక నుంచి ఆహ్వానం పలుకుతు న్నామని చెప్పారు. పార్టీ ఆవిర్భావ సభకు సిరిసిల్ల నుంచి పార్టీ కార్యకర్తలు మంగళవారం పాదయాత్రగా బయలుదేరారని తెలిపారు. తమ పార్టీ ఆవిర్భావ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చే క్యాడర్ వాహనాలకు ఎలాంటి ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దని పోలీసులు, అధికార యంత్రాంగాన్ని కోరారు.

# భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వంలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఐదు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలవుతోందని చెప్పుకొచ్చారు. ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలు ఒకే ఎ÷-లాట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చామని తెలిపారు. దేశానికి ఆదర్శంగా భూభారతి పోర్టల్ ఉంటుందని వ్యాఖ్యానించారు. కూసుమంచిలో చారిత్రాత్మకంగా తొలి నమోదు చేశామని వివరించారు. రైతు భూమి హక్కులకు ఓ స్పష్టత ఇచ్చామని.. సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పుకొచ్చారు. సర్వే మ్యాప్‌తో యాజమాన్యంపై ఎలాంటి సందేహం లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆధునాతన టెక్నాలజీతో ఖచ్చితమైన భూసర్వేలు చేపడతామని.. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డిపై అవాస్తవాల ప్రకటన

## 95శాతం ప్రాజెక్టు పూర్తయినట్లు రుజువు చేస్తే రాజీనామా: మంత్రి

**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు సంబంధించి బీఆర్ఎస్ నేతలకు మంత్రి వాకిటి శ్రీహరి సవాల్ విసిరారు. మంగళవారం మంత్రి మాట్లాడుతూ... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 95 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని అన్నారు. నిరూపిస్తే ఇక్కడి నుంచి వెళ్లి ఇప్పుడే రాజీనామాకు సిద్ధమని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాదు రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఇంకా భ్రమల్లో ఉన్నారని.. ఆయన మాటలకు విశ్వసనీయత లేదని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉందని మంత్రి తెలిపారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించండి




**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21( పీపుల్స్ న్యూస్ ):**వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రాధిక గారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలనే దృఢ సంకల్పంతో ఈ మాసం 23 నుంచి ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవులను ప్రకటించినందున వచ్చే విద్యా సంవత్సరం జూన్ నుంచి జరిగే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలే ముద్దు, ప్రైవేట్ పాఠశాలలు వద్దు, డబ్బులు ఎందుకు దండగా ప్రభుత్వ పాఠశాలలు ఉండగా,మన ఊరు మనబడి,బడి మనదే బాధ్యత మనదే అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. వచ్చే జూన్ మాసంలో పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న దృష్ట్యా తప్పకుండా మేధావులందరూ, యువకులు విద్యాభిమానులు విద్యార్థుల తల్లిదండ్రులు,వివిధ కుల సంఘ నాయకులు, విద్యా అభిమానులు,ఆలోచన చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని అర్హతలు ఉన్నా ఉపాధ్యాయులు సకల సౌకర్యాలు ఉన్నందున ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని,విద్యార్థుల యొక్క భవిష్యత్తు బాగుండాలనే సంకల్పంతో విద్యార్థులందరూ సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ప్రభుత్వ పాఠశాలలు ఉపయోగపడతాయని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు డి.కిరణ్ కుమార్,ఫెరోజ్,సంధ్యా రాణి,కిషోర్,చెన్నకేశవరావు, స్వప్న,సుమలత,సీఆర్పీ కుమార్ పాద్య విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసిన మహేష్ ఫ్యాన్స్ లీడర్ కె.మహేశ



**ఖమ్మం/ఏప్రిల్22/(పీపుల్స్ న్యూస్):**ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యని మహేశ్ ఫ్యాన్స్ లీడర్ కందుల మహేశ్ ఇల్లందు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో కలిశారు. ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య ప్రజల మనిషి అని,నేటి యువతకు రోల్ మోడల్ అని మహేశ్ అన్నారు. ఎమ్మెల్యే కనకయ్య పేద వారికి ఎంతో సహాయం చేశారని కందుల మహేశ్ అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య గొప్ప సామాజిక కార్యక్రమాలు చేపట్టారు అని మహేశ్ ఫ్యాన్స్ లీడర్ మహేశ్ అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్యని కలవడం చాలా సంతోషంగా ఉందని మహేశ్ ఫ్యాన్స్ లీడర్ మహేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్ తో పాటు పలువురు మహేశ్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# జంట హత్యల కేసును చేదించిన మీర్‌చౌక్ పోలీసులు.



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 22 (పీపుల్స్ న్యూస్) :** మృతులకు సంతానం ఉండటం, తనకు సంతానం లేకపోవడంతో ఆసూయతో తమ్ముడిని, అతని భార్యను కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...... ఈ నెల 20న సాయంత్రం సుమారు 18:00 గంటల సమయంలో, మృతుడైన అకీల్ ఖాన్ తన భార్య అజ్మీరా బేగంతో కలిసి సుల్తాన్‌పురాలోని వారి నివాసంలో ఉన్నారు. అదే సమయంలో అకీల్ ఖాన్ అన్న అయిన ఆదిల్ ఖాన్ కత్తితో వచ్చి అకీల్ ఖాన్ అతని అజ్మీరా బేగంలను పొడిచాడు.ఈ దాడిలో వారిద్దరికీ మెడ మరియు ఛాతి భాగాల్లో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించారు.ఘటన జరిగిన వెంటనే నిందితుడు ఆదిల్ ఖాన్ అక్కడి నుండి పరారయ్యాడు. మంగళవారం మధ్యాహ్నం 2:00 గంటల సమయంలో విచారణలో భాగంగా నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు.అతని వద్ద నుండి ఒక సెల్ ఫోన్ మరియు రక్తపు మరకలతో ఉన్న బట్టలను స్వాధీనం చేసుకున్నారు.హత్యకు ఉపయోగించిన కత్తిని క్రైమ్ సీన్ వద్ద పోలీసులు రికవరీ చేశారు.

# నకిలీ నంబర్ ప్లేట్‌తో తిరుగుతున్న వ్యక్తి అరెస్ట్




**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్) :** వాహనానికి నకిలీ నంబర్ ప్లేట్‌ను అమర్చి చట్టాన్ని అతిక్రమించేందుకు ప్రయత్నించి న ఒక వ్యక్తిని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ మరియు జూబ్లీహిల్స్ పోలీసులు సంయుక్త ఆపరేషన్‌లో పట్టుకున్నారు . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... ట్రాఫిక్ నిబంధనల నుంచి తప్పించుకోవడానికి మరియు అధికారులను తప్పుదోవ పట్టించడానికి నిందితుడు ఈ అక్రమానికి పాల్పడినట్లు నిర్ధారించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ మెట్రో స్టేషన్ సమీపంలో నివసిస్తున్న వి. సురేష్ కుమార్ (26), స్విగ్గీ డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. ఇతను తన హోండా యాక్టివా వాహనానికి అసలు నంబర్ (టీఎస్ 09 బీడబ్ల్యుటీఆర్ 7624) కు బదులుగా ఎపీ 39కేజీ 7219 అనే నకిలీ నంబర్ ప్లేట్‌ను తగిలించాడు. విచారణలో ఈ నంబర్ నెల్లూరు అర్బన్ ప్రాంతానికి చెందిన నవులూరు వాసు పేరిట నమోదై ఉన్నట్లు తేలింది. నిందితుడు ప్రభుత్వానికి నష్టం కలిగించాలనే ఉద్దేశంతో, చట్టపరమైన జరిమానాల నుండి తప్పించుకోవడానికి ఈ విధంగా తప్పుడు నంబర్ ప్లేట్‌ను ఉపయోగించాడు. దీనిని ఫోర్జరీ , మోసపూరిత చర్యగా పరిగణించిన జూబ్లీహిల్స్ పోలీసులు అతనిపై మోటార్ వెహికల్ యాక్ట్ సెక్షన్ 192 ప్రకారం కేసు నమోదు చేశారు. నిందితుడికి సెక్షన్ 35(3) దీపీూూ కింద నోటీసులు జారీ చేసి తదుపరి విచారణ జరుపుతున్నారు. వాహనాలకు నకిలీ లేదా ట్యాంపర్ చేసిన నంబర్ ప్లేట్లను వాడటం తీవ్రమైన నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. నగరంలోని సీసీటీవీ కెమెరాలు ఎఎన్పీఆర్ కెమెరాల ద్వారా నకిలీ నంబర్ ప్లేట్లను గుర్తించడం సులభమని వారు తెలిపారు. ఎవరైనా వాహన నంబర్ ప్లేట్ల దుర్వినియోగానికి సంబంధించి అనుమానం కలిగితే ఈ క్రింది మార్గాల ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు:వెబ్‌సైట్: https://echallan.tspolice.gov.in ఈమెయిల్: echallanhelpdesk.hyd@gmail.com వాట్సాప్ నంబర్: 8712661690

# ముంబైలో అంబేద్కర్ మనవడితో కర్క నాగరాజు భేటీ

## --- ఉద్యమానికి జాతీయ స్థాయిలో ప్రశంసలు



**బాలానగర్ ఏప్రిల్ 22 ( పీపుల్స్ న్యూస్):**ముంబై నగరంలోని దాదర్‌లో జరిగిన ఒక కీలక భేటీ సామాజిక ఉద్యమాలకు కొత్త ఉత్సాహాన్ని నింపింది. గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ.ఎ వై.ఎస్) అధ్యక్షులు, ప్రముఖ కార్మిక నాయకుడు కర్క నాగరాజు తన ఉద్యమ యాత్రలో భాగంగా ముంబైకి చేరుకుని, డా. బి.ఆర్. అంబేద్కర్ మనవడు, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు భీంరావు యశ్వంత్ అంబేద్కర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశం ముంబైలోని అంబేద్కర్ భవన్‌లోని ప్రబుద్ధ ప్రింటింగ్ ప్రెస్ కార్యాలయంలో జరిగింది. స్థానిక అంబేద్కర్ యువజన సంఘాల నాయకులతో కలిసి నాగరాజు భీంరావును కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయంగా పలకరించారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కర్క నాగరాజు తెలంగాణ రాష్ట్రంలో తాను చేపడుతున్న "పూలే--అంబేద్కర్ ఉద్యమం" లక్ష్యాలు, భావజాలం, కార్యకలాపాలను వివరంగా తెలియజేశారు. ఆయన మాటలను ఆసక్తిగా విన్న భీంరావు యశ్వంత్ అంబేద్కర్ నాగరాజు కృషిని అభినందిస్తూ, ఉద్యమాన్ని మరింత విస్తరించాలని ప్రోత్సహించారు. అదేవిధంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై ఆయన ప్రత్యేకంగా ఆసక్తి చూపి వివరాలు తెలుసుకున్నారు. నాగరాజు భుజాన్ని తట్టి ఆయనను అభినందించడం ఈ భేటీకి ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ చారిత్రాత్మక భేటీలో భారతీయ సమాజ్ సేవా సమితి మాదిగ (రిజి) కార్యదర్శి కేదాస్ గురునాథ్ మహరాజ్, ఎం.టి.బి.ఎఫ్ నాయకులు ఎల్లి రఘునాథ్ పద్మశాలి, మూలనివాసి మాలజీ, కర్క లోహిత్ రాజ్, కర్క కార్తీక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం తెలంగాణలో జరుగుతున్న అంబేద్కర్ భావజాల ఉద్యమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తున్నదనే సంకేతాన్ని ఇస్తోందన్నారు.

# ఏకగ్రీవ తీర్పు బాలానగర్ ఇండస్ట్రియల్ అసోసియేషన్‌కు నూతన టీమ్"



**బాలానగర్ ఏప్రిల్ 22 ( పీపుల్స్ న్యూస్):**బాలానగర్ పరిశ్రమల వర్గాల్లో కీలకమైన సంస్థగా పేరొందిన బాలానగర్ మైక్రో స్మాల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు ఘనంగా పారదర్శకంగా జరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో అధ్యక్షుడుగా అంబటి సునీల్ కుమార్ గుప్తా, ఉపాధ్యక్షుడుగా బి.వి.వి బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఖాజా, కోశాధికారిగా ఎన్.వి రత్నం, జాయింట్ సెక్రటరీగా జే. రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు బి. మోతిలాల్, వరప్రసాద్ ఎంపికయ్యారు. ఈ మేరకు శోభన కాలనీలోని అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికల పరిశీలకులుగా ప్రసాద్, అనిల్, బి.వి.ఆర్ రెడ్డి వ్యవహరించగా అడ్వకేట్ కే. రవి సూచనలు, మార్గదర్శకత్వంలో ఎన్నికల ప్రక్రియ ఏప్రిల్ 8 నుంచి 14 వరకు నామినేషన్ల స్వీకరణ ఏప్రిల్ 15తో ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. అదేవిధంగా ఏప్రిల్ 21న ఎన్నికల నిర్వహణ ఒకే ప్యానెల్ మాత్రమే పోటీలో నిలవడంతో, ఎవరూ ప్రత్యర్థులుగా నామినేషన్లు వేయకపోవడం వల్ల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. కమిటీలో మొత్తం సభ్యులు 144 మంది ఎన్నికల్లో పాల్గొనగా 109 మంది నూతన కమిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అంబటి సునీల్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా, కోశాధికారి ఎన్.వి రత్నం మాట్లాడుతూ త్వరలో పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేసి అసోసియేషన్‌ను మరింత సమర్థవంతంగా నడిపిస్తూ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సభ్యుల ఐక్యతకు నిదర్శనమని బాలానగర్ పరిశ్రమల అభివృద్ధికి నూతన కమిటీ కీలక పాత్ర పోషించనుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

# చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## 151 మంది చేనేత కార్మికులకు మొత్తం రూ. 4,56,000 నేతన్న భరోసా చెక్కుల పంపిణీ



**ఖమ్మం/ఏప్రిల్ 21/(పీపుల్స్ న్యూస్):**చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్‌లో మంగళవారం 151 మంది అర్హులైన చేనేత కార్మికులకు మొత్తం రూ. 4,56,000 విలువైన 'నేతన్న భరోసా' చెక్కులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేనేత కార్మికులకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని తెలిపారు. 'నేతన్న భరోసా' పథకం ద్వారా కార్మికులకు భరోసా కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యమని చెప్పారు. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.నేతన్నలు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలను ఉత్పత్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.హన్మకొండ చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి మాట్లాడుతూలి క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పారదర్శకంగా ఈ చెక్కుల పంపిణీ నిర్వహించినట్లు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. 151 మంది చేనేత కార్మికులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అధికారులు, జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణలో ప్రాణాలను సైతం లెక్కచేయనిది పోలీసులే

## -జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 21(పీపుల్స్ న్యూస్):** ప్రజల రక్షణలో భాగంగా 24 గంటల పాటు విధులను నిర్వహిస్తూ..ప్రాణాలను సైతం లెక్కచేయనిది పోలీసులేనని, దేశ రక్షణలో సైనికులు లేకుంటే..దేశంలోకి ఉగ్రమూకలు చొరబడి దేశ సమైక్యతను దెబ్బతీసేవారని, గ్రామాల రక్షణలో పోలీసులు లేకుంటే.. గ్రామాలు తీవ్రవాదుల చేతుల్లో చిక్కుకొని ప్రజలు నానా నరకయాతన పడేవారని, ఉగ్రవాదులను, తీవ్రవాదులను తరిమికొట్టే దిశలో సైనికులు, పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించి, సమగ్రంగా తనిఖీ నిర్వహించారు. జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పెంపొందించడం ఈ తనిఖీ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయన పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణం పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. అలాగే పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వకమైన వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలను అందించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ యాదవ్, మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్లను వారి భర్తలను ఏ అధికార హోదా తో సమావేశానికి పిలిచారు?





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 22 (పీపుల్స్ న్యూస్) :** అధికారులతో ప్రజాప్రతినిధులు నిర్వహించే అధికారిక సమీక్షా సమావేశంలో ప్రస్తుతం ఎలాంటి అధికారిక హోదా లేని మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ భర్త ఇతర కాంగ్రెస్ నాయకులు ఏ అర్హతతో కూర్చున్నారని నవతా రెడ్డి సూటిగా ప్రశ్నించారు. మూడు సర్కిల్ లలో ఈ ముగ్గురుకు తప్ప వేరే వారికి అర్హత లేదా? ఏ హక్కుతో మాజీ కార్పొరేటర్లను, మహిళా నేతల భర్తలను అధికారుల సమావేశానికి పిలిచారు? పాలనాపరమైన, అభివృద్ధి పనుల సమీక్షల్లో అధికారులను ఆదేశించే, లేదా వారితో చర్చించే అధికారిక హోదా వారికి ఎక్కడిది? ఇది ముమ్మాటికీ ప్రొటోకాల్ ఉల్లంఘన , అధికార దుర్వినియోగమేనని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన పరిపాలన సాగాల్సిన చోట ఇలాంటి అనధికారిక జోక్యాలను సహించేది లేదని, అధికారులు చట్టపరంగా, నిబంధనల మేరకే విధులు నిర్వర్తించాలని లేని ఎడల చట్టం వారిని శిక్షించే విధంగా పై అధికారులు దృష్టికి తీసుకువెళ్తాము అని బొబ్బ నవతా రెడ్డి హెచ్చరించారు.

బుధవారం, ఏప్రిల్ 22, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 4

# దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్) :** విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ బృందం , ఓయూ సిటీ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో ఒక గొలుసు దొంగతనాల ముఠాను పట్టుకున్నారు. వివరాల ప్రకారం..... అంబర్‌పేట నివాసి పులిపాటి హేమంత్ కుమార్ అలియాస్ నాను (25) ఫ్లవర్ డెకరేషన్ పని చేస్తాడు. రామంతాపూర్ నివాసి పల్లె దీపక్ (26):, ఇంటర్నెట్ వర్కర్, రామంతాపూర్ నివాసి మాల్ శంకరియ (20):, ప్రైవేట్ ఉద్యోగి. దొంగిలించిన వస్తువులను కొనుగోలు చేసిన వ్యక్తి భగత్ సింగ్ నగర్ నివాసి కందుకూరు రామాచారి (32) ఈ ఏడాది ఏప్రిల్ 17న తెల్లవారుజామున, నిందితులు ముగ్గురు కలిసి హోండా యూనికార్న్ బైక్ పై అంబర్‌పేట నుండి బయలుదేరారు. హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 4 వద్ద ఉన్న కరూర్ వైశ్యా బ్యాంక్ సమీపంలో ఒక మహిళ మెడలోని బంగారు గొలుసును గమనించారు. దీపక్ బైక్ నడుపుతుండగా, హేమంత్ మరియు శంకరియ ఆమె మెడలోని గొలుసును బలవంతంగా లాక్కొని అక్కడి నుండి పరారయ్యారు. అనంతరం ఆ గొలుసును మూడు ముక్కలుగా చేసి పంచుకున్నారు. హేమంత్ తన వాటాకు వచ్చిన సొమ్ముతో కొత్త పల్సర్ బైక్ ను కొనుగోలు చేశాడు ఓయూ సిటీ పోలీస్ స్టేషన్‌లోచ కేసు నమోదు చేశాకరు. రంగంలోకి దిగిన టాస్క్ ఫోర్స్ బృందం, సిసిటివి ఫుటేజీలు మరియు సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితులు హేమంత్ కుమార్ మరియు దీపక్ లపై గతంలో అనేక పోలీస్ స్టేషన్లలో (అంబర్‌పేట, ఉప్పల్, కాచిగూడ, సరూర్‌నగర్, నల్గొండ తదితర) పదుల సంఖ్యలో కేసులు నమోదై ఉన్నాయి. నిందితుల నుంచి దొంగిలించిన బంగారు ఆభరణాలు మరియు నేరానికి ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు ఈ ఆపరేషన్‌ను సికింద్రబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జె. రాజశేఖర్, ఓయూ సిటీ ఎస్హెచ్ఓ ఎం. మహేష్, డిఐ లెనిన్ బాబు, ఎస్సైలు బి. మహేష్, కె. కరుణాకర్ రెడ్డి, ఎస్. రాజు, డి. కృష్ణ , వారి సిబ్బంది విజయవంతంగా పూర్తి చేశారు.

# జిల్లా అడిషనల్ ఎస్పీకి ఘనంగా సన్మానించిన ఆదివాసి నాయకులు

**ఆసిఫాబాద్ :**కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ సుప్రీండెంట్ అఫ్ పోలీస్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చిత్తరంజన్ ఐపీఎస్ ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఆదివాసి రాయి సెంటర్ నాయకులు ఈ కార్యక్రమంలో రాయ్ సెంటర్ జిల్లా సర్మేడి కుర్సేగ మోతీరం జిల్లా సంయుక్త కార్యదర్శి మడవి నర్సింగ్ రావు ఆదివాసి జాతియ నాయకుడు సీడం అర్జున్ మాస్టర్ చింతపల్లి పటేల్ పాల్గొన్నారు

# స్వర్గీయ రామకృష్ణారెడ్డి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం ప్రతినిధి :**
మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్‌పేట్ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకుడు, స్థానిక అధ్యక్షుడు.స్వర్గీయ రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి గారులి పరమపదించిన విషయం తెలిసి, వారి నివాసానికి వెళ్లి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆయన చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు, మరణించిన రామకృష్ణారెడ్డి గారి తల్లిదండ్రులు, సతీమణి మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, రామకృష్ణారెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని.మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని దేవుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం చేసిన తరువాత చెరకు రసం తాగితే పూర్తి పోషణ లభిస్తుందా..?

వ్యాయామం చేసిన తర్వాత శరీరానికి తక్షణ హైడ్రేషన్, శక్తి అవసరం ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో దేశంలో చాలా మంది సహజంగా చెరకు రసం (ాబస్థుతీఝుఅవ జీబఱఎవ) వైపు మొగ్గుతారు. ఇది చల్లగా, తాజాగా ఉండి వెంటనే శక్తిని అందించినట్టు అనిపిస్తుంది. కానీ ఇది నిజంగా ఆరోగ్యకరమైన పోస్ట్ వర్కౌట్ డ్రింకేనా? లేకపోతే కేవలం చక్కెర ఎక్కువగా తీసుకుంటున్నామా? అనే ప్రశ్నలు తలెత్తుతుంటాయి. చెరకు రసం కేవలం చక్కెర మాత్రమే కాదు. ఇది ప్రధానంగా నీరు, సుక్రోజ్‌తో తయారవుతుంది. ఇదే సుక్రోజ్ ను సాధారణ టేబుల్ షుగర్ తయారీలో ఉపయోగిస్తారు. అయితే ప్రాసెస్ చేయని చెరకు రసం ఒక ముఖ్యమైన విషయంలో భిన్నంగా ఉంటుంది. Food Science and Nutrition లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, ఇందులో ఫెనోలిక్, ఫ్లేవనాయిడ్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరానికి కొంతమేర ప్రయోజనాలను అందిస్తాయి.తక్షణ శక్తిని అందిస్తుంది..వ్యాయామం సమయంలో శరీరం గ్లైకోజెన్‌ను శక్తిగా వినియోగిస్తుంది. అలాగే చెమట ద్వారా నీరు, ఎలక్ట్రోలైట్స్ కోల్పోతుంది. దీంతో అలసట, నీరసం, డీహైడ్రేషన్ వంటి సమస్యలు వస్తాయి. అందుకే వ్యాయామం తర్వాత శరీరాన్ని మళ్లీ హైడ్రేట్ చేయడం, శక్తి నిల్వలను పునరుద్ధరించడం, కండరాల పునరుద్ధరణకు సహాయం చేయడం వంటివి చేయాలి. చెరకు రసం సహజమైన, ప్రాసెస్ చేయని పానీయం. ప్యాకేజ్డ్ డ్రింక్సలలో ఉండే రసాయన పదార్థాలు ఇందులో ఉండవు. అలాగే ఇందులో ఉన్న ఫ్లేవనాయిడ్లు యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వీశ్రీవఎబశ్రీవ లోని అధ్యయనం ప్రకారం, చెరకు రసంలో ఫ్లేవనాయిడ్ స్థాయి ఆరెంజ్ జ్యూస్, బ్లాక్ టీ వంటి పానీయాలకు సమానంగా ఉంటుంది. చెరకు రసం తక్షణ శక్తిని అందించే మంచి వనరు. ఇందులో గ్లూకోజ్, సుక్రోజ్ వంటి సహజ చక్కెరలు ఉండటంతో అవి త్వరగా శరీరంలోకి శోషించబడతాయి. ముఖ్యంగా హై ఇంటెన్సిటీ వర్కౌట్ చేసిన తర్వాత ఇది శక్తి నిల్వలను వేగంగా పునరుద్ధరించడంలో సహాయపడుతుంది.ప్రోటీన్లు చాలా అవసరం..హైడ్రేషన్ విషయంలో కూడా చెరకు రసం ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో నీటితోపాటు పొటాషియం వంటి కొన్ని ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి చెమట వల్ల కోల్పోయిన ద్రవాలను భర్తీ చేయడంలో సహాయపడతాయి. వేడి వాతావరణంలో ఇది సాధారణ నీటి కంటే మరింత తాజాదనాన్ని ఇస్తుంది. అయితే చెరకు రసం తీసుకునే విషయంలో జాగ్రత్తలు కూడా అవసరం. ఇది సహజమైనదైనా చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. ఎక్కువగా తాగితే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ లేదా ఇన్సులిన్ రెసిస్టెన్స్ ఉన్నవారికి ఇది సమస్యగా మారుతుంది. ఇంకా ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఇందులో ప్రోటీన్ ఉండదు. కండరాల పునరుద్ధరణకు ప్రోటీన్ చాలా అవసరం. చెరకు రసం మాత్రమే తీసుకుంటే అవసరం తీరదు. అందుకే దీన్ని ఒకే పోస్ట్ వర్కౌట్ ఆప్షన్‌గా భావించడం సరైనది కాదు. రోడ్డు పక్కన అమ్మే చెరకు రసం విషయంలో పరిశుభ్రత సమస్యలు కూడా ఉంటాయి. సరైన శుభ్రత పాటించకపోతే ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.వీటితో కలిపి తీసుకోవాలి..



హై ఇంటెన్సిటీ లేదా ఎక్కువసేపు చేసిన వ్యాయామం తర్వాత తక్కువ పరిమాణంలో చెరకు రసం తీసుకోవడం మంచిది. దీన్ని నట్స్, గుడ్లు లేదా ప్రోటీన్ షేక్‌తో కలిపి తీసుకుంటే మంచి ఫలితాలను పొందవచ్చు. అయితే తక్కువ వ్యాయామం చేసినప్పుడు, బరువు తగ్గాలని చూస్తున్నప్పుడు లేదా రక్తంలో చక్కెర సమస్యలు ఉన్నప్పుడు చెరకు రసం తగ్గించడం లేదా మానుకోవడం మంచిది. అలాంటి సందర్భాల్లో నీరు, కొబ్బరి నీరు లేదా సమతుల ఆహారం మంచి ఎంపికలు. చెరకు రసం ఒకవైపు మంచి రికవరీ డ్రింక్‌గా పనిచేస్తే, మరోవైపు అధికంగా తీసుకుంటే చక్కెర లోడ్‌గా మారుతుంది. సరైన పరిమాణంలో, సరైన సమయంలో తీసుకుంటే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ పూర్తి పోస్ట్ వర్కౌట్ సొల్యూషన్‌గా కాకుండా, సహాయక పానీయంగా ఉపయోగించడం ఉత్తమమని నిపుణులు తెలియజేస్తున్నారు.

# 307లో ఆర్మ్డ్ స్థలం 87.25 ఎకరాలు

## కబ్జా రాయుళ్ళు కటకటాలకు కష్టమేనా..?

**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోని సర్వే నెంబర్ 307లో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతూ ఆందోళన కలిగిస్తున్నాయి. రెవెన్యూ అధికారులు, హైడ్రా, పోలీసులు పలు మార్లు హెచ్చరించినప్పటికీ, కబ్జాదారులు తమ ఆగడాలను మాత్రం ఆపడం లేదు.ప్రాంతంలో నిత్యం పదుల సంఖ్యలో అక్రమ గదుల నిర్మాణం జరుగుతుండటం వలన కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలు అప్పనంగా కబ్జా రాయుళ్ళు కొట్టేస్తున్నారు. రాత్రివేళల్లో వేగంగా నిర్మాణాలు చేపట్టి, ఉదయానికి పూర్తి చేసి పాత గదులుగా చూపిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములను లక్ష్యంగా చేసుకుని కొందరు అక్రమార్కులు









వ్యవస్థీకృతంగా ఈ దందాను కొనసాగిస్తున్నట్లు సమాచారం.
ఈ అక్రమ నిర్మాణాల కారణంగా భవిష్యత్తులో రహదారులు, కాలువలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ఆటంకం కలగనుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, కొంతమేర చర్యలు తీసుకున్నా సమస్యకు పూర్తి పరిష్కారం కనిపించడంలేదు.స్థానికులు ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరుతున్నారు. కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుని, ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

**తనను ఏమి చేయలేరని ధీమా..!?**
ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తూ గదులు, షెడ్లు నిర్మిస్తున్నప్పటికీ, సంబంధిత శాఖల హెచ్చరికలను పట్టించుకోకుండా కబ్జాదారులు తమ కార్యకలాపాలను మరింత వేగవంతం చేస్తున్నారు. ఒక వైపు రెవెన్యూ అధికారులు, మరో వైపు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటామని చెబుతున్నప్పటికీ, స్థలంలో మాత్రం పరిస్థితి మారడం లేదు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై కూడా విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

“డబ్బులు ఇచ్చాం, ఎవ్వరూ ఏమీ చేయలేరు” అని బహిరంగంగా చెప్పడం ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని స్థానికులు అంటున్నారు.

**పోలీసులకు కేటాయించిన భూమిపైనా కబ్జా?**
ప్రభుత్వ భూములపై కబ్జాల సమస్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ఇప్పుడు పోలీసులకు కేటాయించిన భూమి కూడా ఆక్రమణలకు గురవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వివరాల ప్రకారం, 307 సర్వే నంబర్‌లో ఆర్మ్డ్ పోలీసులకు సుమారు 87 ఎకరాలు 25 గుంటల భూమి కేటాయించబడింది. అయితే, ఈ భూమిలో భాగంగా కొంత ప్రాంతాన్ని కబ్జాదారులు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నట్లు సమాచారం.స్థానికులు తెలిపిన మేరకు, ప్రభుత్వానికి చెందిన ఈ స్థలంలో అనుమతి లేకుండా గదులు నిర్మించడం జరుగుతుండటంతో, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా, పోలీస్ శాఖకు కేటాయించిన భూమినే కబ్జా చేయడం వల్ల, కబ్జాదారులకు చట్టంపై భయం లేకుండా పోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ భూముల సంరక్షణలో కీలక పాత్ర పోషించాల్సిన బాధ్యత గల అధికారులు తక్షణమే స్పందించి, అక్రమ నిర్మాణాలను తొలగించి భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై సంబంధిత శాఖలు సమగ్ర విచారణ చేపట్టి, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల ప్రక్షాళన అవసరం

### సైబర్ ముఠాలకు వరంగా మారుతున్న మ్యూల్ ఖాతాలు
### ఆర్బీఐ గవర్నర్‌కు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ కీలక లేఖ.

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్) :**
దేశంలో ముఠాగా ఏర్పడి విరుచుకుపడుతున్న సైబర్ నేరగాళ్లను అరికట్టాలంటే బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడం అత్యవసరమని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. అమాయకుల పేర్లతో సృష్టిస్తున్న ‘మ్యూల్ అకౌంట్స్’ ప్రస్తుతం సైబర్ మోసాలకు కేంద్ర బిందువుగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నగర పోలీసులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ఆపరేషన్ ఆక్టోపస్’దర్యాప్తులో వెలుగుచూసిన సంచలన వాస్తవాలతో పాటు బ్యాంకింగ్ వ్యవస్థలోని లోపాలను వివరిస్తూ.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా కి మంగళవారం ఆయన లేఖ రాశారు.ముఖ్యంగా బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేయడంలో కేవైసీ ధృవీకరణలో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఆయన ప్రస్తావించారు. బ్రాంచ్ స్థాయి అధికారుల జవాబుదారీతనాన్ని ఫిక్స్ చేస్తూ అన్ని వాణిజ్య బ్యాంకులకు కఠిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఆర్బీఐ జారీ చేసిన కేవైసీ మార్గదర్శకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయో లేదో తెలుసుకోవడానికి తక్షణమే ‘సిస్టమిక్ ఆడిట్’ నిర్వహించాలని సూచించారు.ప్రజల సొమ్ముకు రక్షణగా ఉండాల్సిన బ్యాంక్ సిబ్బందే సైబర్ నేరగాళ్లతో చేతులు కలుపుతున్నారని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని నాసిక్ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ లో జరిగిన ఉదంతాన్ని ఉదాహరణగా ప్రస్తావించారు. కమీషన్ల కోసం ఒక కేవైసీ వెరిఫైయర్, తన తోటి ఉద్యోగి లాగిన్ వివరాలను అక్రమంగా వాడుకుని మ్యూల్ అకౌంట్లు సృష్టించడం భద్రతా వైఫల్యానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. ప్రైవేటు బ్యాంకుల్లోనే ఇలాంటి అక్రమ ఖాతాలు ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని, ఆయా బ్యాంకుల్లోని ‘నిర్మాణాత్మక లోపాలను’ ఇది వేలెత్తి చూపుతోందని లేఖలో వివరించారు.ఆర్బీఐ నిర్దేశించిన కేవైసీ నిబంధనలను బ్యాంకులు తుంగలో తొక్కుతున్నాయని, అసంపూర్ణమైన, నకిలీ, సరైన ధృవీకరణ లేని పత్రాలతో ఇష్టారీతిన ఖాతాలు తెరుస్తున్నారని గుర్తు చేశారు. సైబర్ నేరాలకు సహకరించి అరెస్టయిన లేదా ఛార్జిషీట్ నమోదైన బ్యాంకు అధికారుల వివరాలను ఆర్బీఐకి నివేదించి, వారిని శాశ్వతంగా ‘బ్లాక్ లిస్ట్’లో పెడితే.. మ్యూల్ అకౌంట్స్ కి అడ్డుకట్ట పడుతుందని అన్నారు. మ్యూల్ అకౌంట్ల వ్యవహారాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ఆర్బీఐ ప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, హైదరాబాద్ సిటీ పోలీసులతో కూడిన జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలన్నారు.అనుమానాస్పద లావాదేవీలను క్షణాల్లో గుర్తించే సాంకేతిక వ్యవస్థలను బ్యాంకులు విధిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇదే సందర్భంలో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో వచ్చే “అధిక లాభాల” ప్రకటనలను నమ్మవద్దని సూచించారు. ఏ దర్యాప్తు సంస్థ వీడియో కాల్ ద్వారా విచారణ చేయదని, డబ్బులు అడగదని,‘డిజిటల్ అరెస్ట్’ పేరుతో వచ్చే బెదిరింపులకు జంకొద్దని అన్నారు. కమీషన్ల కోసం బ్యాంక్ ఖాతాలను ఇతరులకు అద్దెకు ఇవ్వడం శిక్షార్హమైన నేరమని, ఆ ఖాతాల ద్వారా క్రైమ్ జరిగితే బాధ్యులవుతారని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా ‘గోల్డెన్ అవర్’లో 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ కోరారు.

# బంగారం చోరీ చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్) :**
బస్సు ప్రయాణికుల నుంచి బంగారం చోరీ చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగ ను అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్ట్ చేసి 17 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... హైదరాబాద్‌లోని కొండాపూర్‌కు చెందిన డాక్టర్ డి.ఎస్. కీర్తన ఈ నెల 12వ తేదీ రాత్రి అనంతపురం నుండి హైదరాబాద్‌కు మీనా ట్రావెల్స్ బస్సులో బయలుదేరారు. మరుసటి రోజు ఉదయం ఆమె హైదరాబాద్ చేరుకున్నాక చూసుకోగా, తన బ్యాగులో ఉన్న సుమారు 20 తులాల బంగారు ఆభరణాలు (లాంగ్ హారం, మంగళసూత్రం, బంగారు గొలుసు, గాజులు, ఉంగరాలు) చోరీకి గురైనట్లు గుర్తించారు. దీనిపై ఆమె అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అఫ్జల్‌గంజ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు చోరీ కేసును ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు మీరు అందించిన వివరాలను తనిఖీ చేసి, పట్టికలోని సమాచారాన్ని కూడా పారాగ్రాఫ్ శైలిలో పొందుపరుస్తూ సిద్ధం చేసిన అధికారిక నివేదిక ఇక్కడ ఉంది కర్నూలు జిల్లా బుధవారపేటకు చెందిన అన్నారెడ్డి వెంకట శివారెడ్డి (35). సూపర్ మార్కెట్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న ఇతను, జూదం , విలాసాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించడం కోసం దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ప్రైవేట్ బస్సుల్లో ప్రయాణికులు నిద్రిస్తున్న సమయంలో వారి బ్యాగులను తనిఖీ చేసి బంగారాన్ని అపహరించడం ఇతని శైలి నిందితుడి నేర చరిత్ర నిందితుడు గతంలో అనేక నేరాలకు పాల్పడ్డాడు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం I టౌన్ , కర్నూలు IIIటౌన్ ,. , విజయవాడ సూర్యారావుపేట, కడప జిల్లాలోని వేముల),











ప్రొద్దుటూర్ రూరల్ , కడప రూరల్ , ప్రొద్దుటూర్ I టౌన్ , పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇతనిపై దొంగతనం , ఇతర సెక్షన్ల కింద కేసులు నమోదై ఉన్నాయి. గోల్కొండ జోన్ డీసీపీ జి. చంద్రమోహన్ పర్యవేక్షణలో, అఫ్జల్‌గంజ్ ఎస్‌హెచ్‌ఓ ఎన్. మోహన్ రావు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బి. రవికిరణ్ , క్రైమ్ టీమ్ సభ్యులు సీసీటీవీ దృశ్యాలను పరిశీలించి, పక్కా సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి చోరీ చేసిన 17 తులాల బంగారాన్ని (లాంగ్ హారం, మంగళసూత్రం, గొలుసు, గాజులు, ఉంగరాలు) స్వాధీనం చేసుకున్నారు.

# నీతి ఆయోగ్ నివేదికలో ఏపీ పర్యాటకానికి పెద్దపీట



**అమరావతి, ఏప్రిల్ 21 :** నీతి ఆయోగ్ 'దివ్య భారత్' నివేదికలో ఏపీ పర్యాటకానికి పెద్దపీట వేసింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ప్రకృతి అందాలను ఆస్వాదించాలంటే ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిందేనని దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు నీతి ఆయోగ్ సూచించింది. ఏపీని ఒక పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్న కూటమి ప్రభుత్వానికి నీతిఆయోగ్ నివేదిక ఒక మైలురాయిగా నిలవనుంది. 13 పేజీల సమగ్ర నివేదికతో పాటు, 1:20 నిమిషాల నిడివి గల ప్రత్యేక వీడియో ద్వారా ఏపీ పర్యాటక గమ్యస్థానాలను ప్రపంచానికి నీతి ఆయోగ్ పరిచయం చేసింది. భవిష్యత్ అంతా పర్యాటకానిదేనని ఆకాంక్షించే సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్‌లకు ఈ నివేదిక మరింత ఉత్సాహాన్నిచ్చింది. ఏపీలో ఏ నెలలో ఎక్కడికి వెళ్తే బాగుంటుందో వివరించింది. ఏపీని సందర్శించేందుకు అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు అత్యంత అనువైన సమయమని నీతి ఆయోగ్ సూచించింది. రాష్ట్రంలోని ప్రకృతి ప్రాంతాలు, ప్రసిద్ధ చారిత్రక కట్టడాలు, పురాతన కోటలు, సహజసిద్ధంగా ఏర్పడ్డ గుహలు, విశాల సముద్రతీరం, ఆధ్యాత్మిక ప్రాంతాలు, ప్రఖ్యాతి గాంచిన స్థానిక వంటకాలు, సంప్రదాయ వస్త్రాలు, హస్త కళాకృతులు, బౌద్ధారామాలు, పర్యాటక ఉత్సవాలు, ఘనమైన వారసత్వం తదితర విశేషాలను నీతి ఆయోగ్ తన జాబితాలో వెల్లడించింది .కూచిపూడి, విలాసిని నాట్యాల వంటి సంప్రదాయ కళలకు ఏపీ కేంద్రమని, ఇక్కడి ఆత్మీయ ఆతిథ్యం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుందని నీతి ఆయోగ్ తన జాబితాలో అభివర్ణించింది. ప్రకృతి ఒడిలో అరకు వ్యాలీ, లంబసింగి, మారేడుమిల్లి, పాపికొండలు, కురుపాం అటవీ ప్రాంతాలు, నల్లమల్ల అడవులు, హార్సిలీ హిల్స్, కొల్లేరు, పులికాట్ సరస్సు, కోనసీమలకు చోటు దక్కింది. కొత్తపల్లి, రంప, తలకోన, ఎత్తిపోతల జలపాతాలు, కంభం చెరువు, కోనం, తాటిపూడి రిజర్వాయర్లకు నీతి ఆయోగ్ జాబితాలో స్థానం లభించింది. వన్యప్రాణి సంరక్షణ కేంద్రాల్లో తప్పనిసరిగా చూడాల్సిన వాటిలో కంబాలకొండ, కోరింగ మడ అడవులు, నేలపట్టు, ఉప్పలపాడు పక్షి సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. చారిత్రక యాత్రగా బొర్రా గుహలు, బెలూం గుహలు, ఉండవల్లి, మొగల్రాజపురం, ఉదయగిరి గుహలు చూడాలని వెల్లడించింది. గండికోట (గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియా), కొండపల్లి కోట, చంద్రగిరి, గుత్తి కోటలు తప్పక సందర్శించాలని సూచించింది. రుషికొండ, సూర్యలంక, కొత్తపట్నం బీచ్‌లు, ఎర్రమట్టి దిబ్బలు, ఇటీవల గిన్నీస్ రికార్డుల్లోకెక్కిన 5 శతాబ్దాల నాటి తిమ్మమ్మ మర్రిమాను, కాకినాడ హోప్ ఐల్యాండ్‌కు స్థానం లభించింది. తిరుమల వేంకటేశ్వరస్వామి, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ, అన్నవరం, సింహాచలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, విశాఖపట్నం అప్పికొండ శ్రీ సోమేశ్వర ఆలయం, పాలకొల్లు క్షీరారామ క్షేత్రం, మహానంది, యాగంటి, పరిటాల ఆంజనేయ స్వామి, రామతీర్థం ఆలయాలకు జాబితాలో చోటు దక్కింది.అమరావతి మహాచైత్య, బావికొండ బౌద్ధ స్మారకాలు, కడప పెద్ద దర్గా, నెల్లూరు బారా షాహిద్ దర్గా, గుంటూరు జేఎం బాప్టిస్ట్ చర్చి, చేబ్రోలు చర్చిలు ఈ జాబితాలో ఉన్నాయి. రాజమహేంద్రవరం రైల్వే వంతెన, కోనసీమలోని దిండి, విజయవాడ కృష్ణానది, తిరుపతిలోని వేంకటేశ్వర దక్కింది.

## బంగాళాఖాతంపై ఆవర్తనం- ఏపీలో ఈ జిల్లాల్లో వర్షాలకు ఛాన్స్



**అమరావతి :** ఏపీలో రోజురోజుకూ ఎండ తీవ్రత అధిక మౌతోంది. ఉక్కపోత జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నడి వేసవి రాకముందే రోళ్లు పగిలేలా ఎండలు కాస్తోన్నాయి. ప్రజలు రోడ్ల మీదికి రావాలంటే హడలిపోయే పరిస్థితి నెలకొంది. ఇది ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. మున్ముందు ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు లేక పోలేదు. ఉపరితల ఆవర్తనం వల్ల మొన్న టివరకు వర్షాలు పడ్డాయి గానీ ఇప్పుడు పరి స్థితి మళ్లీ మొదటి కొచ్చింది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత దిమ్మతిరిగేలా చేస్తోంది. రికార్డు స్థాయిలో టెంపరేచర్ నమో దవుతోంది. 40 డిగ్రీలకు పైగా ఎండ కా యడం సాధారణమైపోయింది. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు దాదాపు అన్ని ప్రాంతాల్లో కూడా ఇదే స్థాయిలో ఉష్ణోగ్రత నమోద వుతోంది. ఈ ఎండలకు వడగాల్పులు తోడవు తున్నాయి. వేడి గాలులు మరింతగా జనాన్ని ఇబ్బందులకు గురి చేస్తోన్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో వేడిగాలులు, ఉష్ణోగ్రత పంజా విసురుతున్నాయి. ఈ పరిస్థితుల మధ్య తీపికబురు అందింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో నేడు, రేపు కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ద్రోణి ప్రభావంతో నేడు అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది.అదే సమయంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎండ, వడగాలులు, ఉక్కపోత తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఈ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. నేడు 46 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తాయని అన్నారు. మరో 29 మండలాల్లో సాధారణ వడగాలులు ప్రభావం చూపుతుందని చెప్పారు. మంగళవారం నాడు 54 మండలాల్లో తీవ్ర, 15 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం ఉందని వివరించారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## సమీపిస్తున్న వేసవి సెలవులు.. ఏపీ విద్యాశాఖ కీలక ఆదేశాలు.. అన్ని పాఠశాలల్లో కౌన్సిలింగ్..



**అమరావతి :** వేసవి సెలవులు వస్తున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఏపీ విద్యాశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. వడ దెబ్బ, వడ గాలుల ప్రభావం, నదులు, చెరువులు, కాలు వల వద్ద తీసు కోవాల్సిన జాగ్రత్తలపై పాఠ శాలల్లో విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వ హించాలని ఆదేశించింది. పాఠశాలలు పూర్త వ్వకముందే అన్ని స్కూళ్లల్లో ఈ కౌన్సిలింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.ఏప్రిల్ నెల చివరకు వచ్చేశాం.. మరో వారం, పది రోజు లలో ఈ నెల పూర్తవుతుంది. ఏప్రిల్ నెలాఖరు వచ్చిందంటే విద్యార్థులకు పండగే.. విద్యా సంవత్సరం పూర్తి అయ్యి.. వేసవి సెలవుల సీజన్ వస్తూ ఉండటంతో ఈ వారం రోజులు ఎప్పుడు పూర్తవుతాయా అని విద్యార్థులు అందరూ ఆసక్తిగా ఎదురు చూసుంటారు. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వేసవి సెలవులలో విద్యా ర్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా కౌన్సిలింగ్ నిర్వహించాలంటూ కీలక ఆదేశాలు జారీ చేసింది. పాఠ శాలలు పూర్తయ్యేలోపు కౌన్సిలింగ్ సెషన్లు నిర్వ హించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సాధారణంగా వేసవి సెలవులు వచ్చేసరికి విద్యార్థులు కాలువలు, చెరువుల్లో ఈతకు వెళ్తుంటారు. పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, వడ గాలుల నేపథ్యంలో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం కూడా ఉంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వేసవి సెలవుల్లో ప్రమాదాల బారిన పడకుండా, ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై విద్యార్థులకు పాఠశాలల్లో కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. స్కూళ్లు పూర్తికాకముందే ఈ కౌన్సిలింగ్ సెషన్లు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. జూన్ 11వ తేదీ వరకూ మొత్తం 49 రోజుల పాటు సమ్మర్ హాలీ డేస్ ఉంటాయి. ఈ నేపథ్యంలో సెలవుల్లో పెద్దల పర్యవేక్షణ లేకుండా కాలువలు, చెరువులు, నదుల సమీపానికి వెళ్లవద్దని విద్యార్థులను ఏపీ విద్యాశాఖ హెచ్చరించింది. తెలియని నీటి ప్రాంతాల్లో ఈతకు దిగవచ్చని సూచించింది. అలాగే ఏదైనా ప్రమాదకర పరిస్థితులు తలెత్తినప్పుడు ఇతరులను సూచించింది.

## ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం మాయ మాటే.. బొలిశెట్టి సత్యనారాయణ




**అమరావతి :** కొల్లేరు సరిహద్దుల అంశంపై కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. అభయారణ్యం పరిధి నుంచి ఆ 20వేల ఎకరాలను మినహాయించాలని కోరింది. అయితే ఈ లేఖపై జసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ స్పందించారు. కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాయడం మాయ మాటే అంటూ బాంబ్ పేల్చారు. ఏపీ ప్రభు త్వం మళ్లీ పాత పాటే పాడిందంటూ బొలిశెట్టి ఘాటుగా స్పందించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొల్లేరుకు సంబంధించిన అంశాలపై కేంద్రానికి లేఖ రాసింది. కొల్లేరు వన్యప్రాణి అభయా రణ్యం సరిహద్దుల మార్చేందుకు అనుమతించాలని కోరింది. అభయారణ్యం పరిధి నుంచి 20 వేల ఎకరాల జిరాయితీ, డీ-పట్టా భూ ముల్ని మినహాయించాలని కోరింది. ఏపీ కేబినెట్‌లో ఫిబ్రవరి 24న చేసిన తీర్మానాన్ని లేఖలో ప్రస్తావించారు. ఈ మేరకు కేంద్ర సాధికార కమిటీ సభ్య కార్యదర్శికి రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే లేఖ రాశారు. అయితే ఏపీ ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖపై జనసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ స్పందించారు.కొల్లేరు సరిహద్దులపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందని చెప్పడం పూర్తిగా మాయ మాటగా అభిప్రాయపడ్డారు బొలిశెట్టి సత్యనారాయణ. ఏపీ ప్రభుత్వం కేంద్ర సాధికార కమిటీకి (సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ) పంపిన లేఖను ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. తాజాగా ఏపీ ప్రభుత్వం కేంద్రానికి అంటూ విమర్శించారు.

## ఏపీ వక్ఫ్ బోర్డ్ కీలక నిర్ణయం.. విద్యార్థులకు భారీ విద్యా పథకం




**విజయవాడ, ఏప్రిల్ 21 :** ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 14వ వక్ఫ్ బోర్డ్ సమావేశం ఈరోజు (మంగళవారం) జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఆయా అజెండాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించారు. ఈ మేరకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ విద్య ఖర్చులను వక్ఫ్ బోర్డ్ భరిస్తుందని తెలిపారు. 'తాలీం ఏ హునర్' పేరుతో వక్ఫ్ బోర్డు ఇప్పటికే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు నడుపుతోందని.. అదే పేరుతో ఈ విద్యా పథకం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ప్రతి సంవత్సరం 500 మందికి ఉచిత ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్యను అమలు చేస్తామని వెల్లడించారు. రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు జేఈఈ మెయిన్స్, నీట్ కోసం ఉచిత శిక్షణ ఇప్పిస్తామని వివరించారు. మొదటి ఏడాది 250 మందితో ఈ పథకాన్ని ప్రారంభిస్తామని.. రెండో ఏడాది నుంచి ఏటా 500 మందికి ఉచిత విద్య అందజేస్తామని తెలిపారు.

# డీలిమిటేషన్ బిల్లు ఇలా నెగ్గించుకోండి-అమిత్ షాకు సాయిరెడ్డి 3 ఐడియాలు..



**అమరావతి :** దేశవ్యాప్తంగా లోక్ సభ సీట్ల పెంపుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన చేసేందుకు వీలుగా కేంద్రం ఈ మధ్యే మహిళా బిల్లును తీసుకొచ్చింది. అయితే దీన్ని లోక్ సభలో మూడింటి రెండొంతుల మెజార్టీ లేకపోవడంతో నెగ్గించుకలేకపోయింది. ఈ నేపథ్యంలో విపక్షాలపై ఎన్డీయే పార్టీలు ఇప్పటికే విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే కేంద్రం వద్ద ఈ బిల్లుల్ని ఇప్పట్లో నెగ్గించుకునే మార్గం కనిపించడం లేదు. అయినా త్వరలోనే మరో సారి ఈ బిల్లులు తెస్తామని కేంద్రం చెబుతోంది.ఈ తరుణంలో డీలిమిటేషన్ బిల్లు ఎలా నెగ్గించుకోవాలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సూచిస్తూ వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇవాళ ఓ ట్వీట్ చేశారు. ఇందులో ఆయన తాను చెప్పిన మూడు సూత్రాలు అమలు చేస్తే ఈ బిల్లులు నెగ్గించుకోవడం కష్టమేమీ కాదని, వాటిని వ్యతిరేకించే ధైర్యం కూడా ఎవరికీ ఉండదని తేల్చిచెప్పేశారు. ఈ మేరకు హోం మంత్రి ఏఅమిత్ షా కీలకమైన రక్షణలతో రాజ్యాంగ సవరణను తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు.డీలిమిటేషన్ బిల్లు నెగ్గేందుకు విజయసాయిరెడ్డి చెప్పిన మూడు సూత్రాల్లో బిల్లులో రాష్ట్రాల వారీగా సీట్లలో 50% పెరుగు దలను చూపే ఒక లిఖితపూర్వక షెడ్యూల్ ఉండా లన్నారు. అలాగే మహిళలకు 33% రిజర్వేషన్‌తో రాజ్యసభ సీట్లను 50% విస్తరించడం, దీంతో పాటు 1971 నాటి ప్రామాణికం ప్రకారం దక్షిణ భార తదేశ లోక్‌సభ వాటాను కొనసా గించడం చేయాలని సూచించారు. ఈ మూడు పాయింట్లను అమలు చేయగలిగితే డీలిమేషన్ బిల్లు నెగ్గడం అసాధ్యం కాదని విజ యసాయిరెడ్డి అమిత్ షాకు సూచించారు. వీటిపై అమిత్ షా ఎలా స్పందిస్తారో చూడాలి మరి.

# అంబటి రాంబాబుకు షాక్.. మళ్లీ కేసు..



**అమరావతి :** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు షాక్ తగిలింది. గుంటూరు నగరంపాలెం పోలీ సులు అంబటి రాంబాబుపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 18న గుంటూరు కలెక్టరేట్ వద్ద అంబటి రాంబాబు నిరాహార దీక్ష చేశారు. అయితే అంబటి రాంబాబు అనుమతి లేకుండా దీక్ష చేశారని.. ఫలితంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయని ఆరోపిస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు తన ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అంబటి రాంబాబు డిమాండ్ చేస్తున్నారు.
మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై మరో కేసు నమోదైంది. నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో సోమవారం రోజున అంబటి రాంబాబుపై కేసు నమోదు చేశారు. తన ఇంటి మీద దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబటి రాంబాబు ఏప్రిల్ 18న నిరాహార దీక్ష చేశారు. అయితే అంబటి రాంబాబు అనుమతుల్లేకుండా కలెక్టరేట్ ఎదురుగా నిరాహార దీక్ష చేశారని నగరంపాలెం పోలీసులు చెప్తున్నారు. కలెక్టరేట్ ఎదురుగా దీక్ష వలన ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని.. వేరే ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవాలని ముందే చెప్పినప్పటికీ .. అంబటి రాంబాబు అనుమతుల్లేకుండా దీక్ష శిబిరం ఏర్పాటు చేసినట్లు పోలీ సులు చెప్తున్నారు. దీంతో దీక్షా శిబిరం వద్ద పెద్ద సంఖ్యలో గుమికూడి, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించారని పేర్కొంటూ అంబటి రాంబాబుపై కేసు నమోదు చేశారు.మరోవైపు అంబటి రాంబాబు ఇప్పటికే పలు కేసులు ఉన్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అభ్యంతరకర వ్యాఖ్యల కేసుతో పాటుగా.. అక్రమంగా లాటరీ నిర్వహించారనే కేసులను అంబటి రాంబాబు ప్రధానంగా ఎదుర్కొంటున్నారు. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులోఅంబటి రాంబాబు జైలుకు కూడా వెళ్లి వచ్చారు. అయితే అంబటి రాంబాబు వ్యాఖ్యలపై తెలుగుదేశం శ్రేణులు భగ్గుమన్నాయి. ఈ క్రమంలోనే గుంటూరులోని అంబటి రాంబాబు ఇంటిపై దాడి జరిగింది. కొంతమంది టీడీపీ కార్యకర్తలు, మహిళలు అంబటి రాంబాబు నివాసం వద్ద భీభత్సం సృష్టించారు. కార్ల అద్దాలను ధ్వంసం చేసి.. ఇంటిపై దాడి చేసి, ఫర్నీచర్ ధ్వంసం చేశారు. అంబటి రాంబాబు ఇల్లు, చేశారు.

## ఆ ఒక్క కారణంతో నన్ను డిస్మిస్ చేశారు.. నాకు చంద్రబాబు ఉద్యోగం ఇవ్వలేదు, నా పోరాటం ఆగదు: వెంకట్రామిరెడ్డి



**అమరావతి :** ఏపీ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రశ్నించినందుకే.. తనను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేశారని చెప్పుకొచ్చారు ఏపీ ఉద్యోగ సంఘం నేత కాకర్ల వెంకట్రామిరెడ్డి . తాను ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసినట్లుగా ఆధారాల ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తాను ఆర్టీసీ డిపోలో ఎన్నికల ప్రచారం చేసినట్లుగా ఆరోపించారని.. ఆ డిపోలో సీసీ ఫుటేజ్ బయటపెట్టాలన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని.. అందుకే ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేయాలనుకున్న సమయంలో.. వారిని భయపెట్టడానికి తనను డిస్మిస్ చేశారని ఆరోపించారు.తనను ఉద్యోగం నుంచి తొలగించిన అంశంపై సీఎస్‌కు లేఖ ఇస్తానని.. ఈ నిర్ణయంపై పునరాలోచించాలని కోరతానన్నారు వెంకట్రామిరెడ్డి. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తానని తేల్చి చెప్పారు. తనకు చంద్రబాబు ఉద్యోగం ఇవ్వ లేదని.. లక్షలాది మందితో పోటీపడి ఉద్యోగం సంపాదించానన్నారు. తాను బెదిరింపులకు భయపడేవాడిని కాదని.. పోరాటం కొనసాగిస్తానన్నారు. తాను ఎన్నికల్లో ఎక్కడా ఏ పార్టీకి ఓటు వేయమని చెప్పలేదని.. గతంలో ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘ నేతల్ని పక్కన పెట్టుకుని ధర్నాలు చేయలేదా అం టూ వెంకట్రామిరెడ్డి ప్రశ్నించారు. తాను జగన్ బంటును అనుకుంటే అనుకోనివ్వండి.. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లు నెరవేర్చిందని.. ఈ ప్రభుత్వం ఈ రెండేళ్లలో ఒక్క హామీని అమలు చేయ లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులు రోడ్డుపైకి వస్తారనే భయంతో తనను డిస్మిస్ చేశారని.. ఉద్యోగులు అంత అమాయకులు కాదు, తగిన సమయంలో బుద్ధి చెబుతారని ఘాటుగా స్పందించారు.ఎన్నికల సమయంలో తాను తప్పు చేసినట్లు ఎలాంటి ఆధారాలు లేవని.. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడిగినందుకే కక్షసాధిస్తున్నారని వెంకట్రామిరెడ్డి ఆరోపించారు. అయినా సరే వెనక్కు తగ్గేదిలేదని.. ప్రభుత్వం ఉద్యోగులకు చేస్తున్న ద్రోహంపై నిలదీస్తూనే ఉంటానన్నారు. ఈ ప్రభుత్వంలో ఇప్పటి వరకు పీఆర్సీ లేదు, ఐఆర్ ఇవ్వలేదన్నారు. కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేదన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించినందుకు తనను ఉద్యోగం నుంచి తొలగించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కరోనా కష్ట కాలంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను చెప్పుకొచ్చారు.

## పెద్ద దస్తగిరి హత్య వెనక వైసీపీ పెద్దల హస్తం: మంత్రి కొలుసు పార్థసారథి




**అమరావతి, ఏప్రిల్ 21 :** వైసీపీ రాజకీయ పార్టీ కాదని.. హత్య రాజకీయాలకు డెన్‌గా తయారైందని ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత వైసీపీకి లేదని ధ్వజమెత్తారు. ఆ పార్టీ అనుమతులపైన ఎలక్షన్ కమిషన్ కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనక ఆ పార్టీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. ఐదేళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకోవడం, దాచుకోవడమే జగన్ పార్టీ చేసిందని విమర్శించారు. ఈరోజు (మంగళవారం) అమరావతి వేదికగా మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడారు. చీకట్లో చంపడం.. పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.దస్తగిరి ఇంట్లో విలువైన డాక్యుమెంట్లు దొరికాయి..పెద్ద దస్తగిరి ఇంట్లో వందల కోట్ల విలువ చేసే డాక్యుమెంట్లు దొరికాయని మంత్రి కొలుసు పార్థసారథి ప్రస్తావించారు. జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తుల డాక్యుమెంట్లు, హత్యకు గురైన పెద్ద దస్తగిరి ఇంట్లో ఎలా లభించాయని ప్రశ్నించారు. హత్యకు గురైన పెద్ద దస్తగిరి.. కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత ముఖ్యుడని చెప్పుకొచ్చారు.

# ఏపీలో రైతులకు ఊరట.. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు చాలా ఈజీ.. కీలక నిర్ణయం



**అమరావతి :** ఏపీలో రైతులు కొత్త విద్యుత్ కనెక్షన్ల కోసం నెలల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేదు. కొత్త విద్యుత్ కనెక్షన్లు రెండు నెలల్లోనే ఇచ్చే ందుకు డిస్కంలు ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నారు. ముందు పెండింగ్ దరఖాస్తుల్ని క్లియర్ చేసి.. ఆ తర్వాత రెండు నెలల్లో కొత్త కనెక్షన్ ఇచ్చేలా కసరత్తు చేస్తోంది. పెండింగ్ దరఖా స్తుల్ని మరో రెండు నెలల్లో క్లియర్ చేయాలని భావిస్తున్నారు .ఆంధ్రప్రదేశ్‌లో రైతులు కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల ప్రక్రియ సుల భతరం చేయాలని నిర్ణయించింది. ఇకపై నెలల తరబడి ఆలస్యం చేయకుండా.. రైతులు విద్యు త్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసిన రెండు నెలల్లోనే అందించేలా కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం అధికారుల దగ్గర పెండింగ్‌లో ఉన్న విద్యుత్ కనెక్షన్ల దరఖాస్తుల్ని జూన్, జులై నాటికి క్లియర్ చేయాలని భావిస్న?న్నారు. రైతులు కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం దర ఖాస్తు చేసుకోవడానికి ఆన్‌లైన్‌లో రూ.6వేలు చెల్లించాల్సి ఉంటుంది. డిస్కంలు రైతుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు అయ్యే ఖర్చును భరిస్తాయి. 180 మీటర్ల వైరు, మూడు విద్యుత్ స్తంభాలు రైతుకు అందిస్తారు. కాకపోతే రైతులు దర ఖాస్తును బట్టి ట్రాన్స్‌ఫార్మర్, ఇతర ఖర్చులతో సహా రూ.60వేల వరకు భరించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లవిషయానికి వస్తే.. ఎస్పీడీసీఎల్ (తిరుపతి)లో 28,594 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా యి. సీపీడీసీఎల్ (విజయవాడ)లో 10,526 దరఖాస్తులు.. ఈపీడీసీఎల్ (విశాఖపట్నం) పరిధిలో 4,100 దరఖాస్తులు ఉన్నాయి.

# నకిలీ ఈనో, నెస్కేఫ్ కాఫీ బ్రాండ్స్ గుట్టు రట్టు.. నలుగురి అరెస్ట్




**న్యూఢిల్లీ :** దేశ రాజధానిలో మరో నకిలీ దందా బయ టపడింది. బ్రాండెడ్ ఉత్పత్తులైన ఈనో నెస్కేఫ్ పేరిట నకిలీ ఉత్పత్తులను తయారుచేసి సొమ్ము చేసుకుంటున్న ముఠా గుట్టురట్టయింది. నకిలీ ఈనో పౌడర్, నెస్కేఫ్ కాఫీ పొడి తయారీ రాకె ట్‌ను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురు నిందితులు అరెస్ట్ అయ్యారు. రూ.20 లక్షల విలువైన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిర్దిష్ట సమా చారం ఆధారంగా మధు విహార్ ప్రాంతంలో పోలీసులు సోదాలు నిర్వహించి.. రెండు అక్రమ యూనిట్లను గుర్తించారు. అక్కడ ఫేక్ ఈనో పౌడర్, నెస్కేఫ్ కాఫీ పొడిని తయా రుచే స్తున్నట్టు అధికారులు తేల్చారు. నకిలీ జుచీూ పౌడర్, కల్తీ కాఫీ సాచెట్లను ఉత్పత్తి చేసి.. వాటిని హోల్‌సేల్, రిటైల్ ధరలకు పలు ప్రాం తాల్లోని మార్కెట్లకు సరఫరా చేస్తున్నారని అధి కారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సుమారు రూ.20 లక్షల విలువైన మూడు ప్యాకేజింగ్ యంత్రాలు, అమ్మకానికి సిద్ధంగా ఉన్న దాదాపు లక్ష ఈనో సాచెట్లు, యాభై వేల కాఫీ సాచెట్లు, 500 కిలోల కాఫీ పొడి, యాసిడ్ డ్రమ్ములు, ప్యాకేజింగ్ రోల్స్, స్టిక్కర్లు, కార్టన్, ఇతర తయారీ సామగ్రిని సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. సంబంధిత కంపెనీల ప్రతినిధుల తనిఖీ అన ంతరం వాటిని సీజ్ చేశామన్నారు. ఆ వస్తు వులను తాము తయారు చేయలేదని, అలాగే ఏ లైసెన్సింగ్ ఒప్పందం పేర్కొన్నట్టు చెప్పారు.

# పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ చిక్కుల్లో యూసఫ్ పఠాన్

**పశ్చిమ బెంగాల్ :** త్వరలో పశ్చిమ బెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గెలుపే లక్ష్యంగా అన్ని ప్రధాన పార్టీలు విస్తృతంగా ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయిలో ఉంది. ఇక పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ టీఎంసీ ఎంపీ, టీమిండియా మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్ చిక్కుల్లో పడ్డాడు. ఓ వ్యక్తిపై దాడి చేశారనే ఆరోపణలతో యూసుఫ్ పఠాన్ మామ, ఆయన కుమారుడు, మరో బంధువు కలిసి ఒక వ్యక్తిపై, అతని కుటుంబంపై దాడి చేశారనే ఆరోపణలతో ముంబై పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం..



మహానగరం ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో ఒక కారు వెళ్తున్న క్రమంలో గుంతలోని నీరు రోడ్డు పక్కన ఉన్న వ్యక్తిపై చిమ్మింది. ఈ చిన్న కారణంతో ఆగ్రహానికి గురైన నిందితులు, కారులో ఉన్న వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా చిలికి చిలికి గాలివానలా మారి.. పరస్పర దాడుల వరకు వెళ్లింది. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన బైకుల్లా పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా పోలీసులు పలు కీలక ఆధారాలను సేకరించారు. ఘటనా స్థలంలో ఉన్న సీసీటీవీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించారు. దాడికి ఉపయోగించిన కర్రలు, బేస్ బాల్ బ్యాట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై బీఎన్ఎస్ సెక్షన్ 118(2), 115(2), 324, 352, 351(2), 3(5) కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం ముగ్గురిని అరెస్ట్ చేయగా, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ, ఒక సిట్టింగ్ ఎంపీ అయిన యూసుఫ్ పఠాన్ బంధువులు ఇలాంటి గొడవల్లో అరెస్ట్ కావడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రత్యర్థి పార్టీలు ఈ అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించే అవకాశం ఉందని రాజకీయ యపడుతున్నారు.

# కౌంటింగ్ వరకూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవద్దు.. ఈసీ కీలక ఆదేశాలు




**తిరువనంతపురం:** కేరళలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓట్ల లెక్కింపు ముందు వరకూ ఎట్టి పరిస్థితుల్లోనూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవరాదని ఆదేశాలి చ్చింది. కోజికోడ్‌లోని పెర ంబ్ర నియోజకవర్గంలో ఈవీఎంలు ఉంచిన స్ట్రాంగ్‌రూమ్‌ను తెరిచారని, పాలక్కాడ్‌లోని నెన్మర నియోజకవర్గంలో మరో స్ట్రాంగ్ రూ మ్‌ను తెరిచేందుకు ప్రయ త్నిం చారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో కేరళ చీఫ్ ఎలక్టోరల్ అధికారి రతన్ యు కేల్కర్ తాజా ఆదేశాలు జారీ చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లు కానీ, సీల్‌వేయని రూములు కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవవద్దని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సమగ్రత, పారదర్శకత, భద్రతను పరిరక్షించేందుకు అధికారులంతా ఈ సూచనలను పాటించాలని కోరారు.కాగా, ఏ ఒక్క స్ట్రాంగ్ రూమ్‌ను వివరణ ఇచ్చింది.

# పెట్రోల్ కష్టాలకు చెక్: ఇక మద్యంతోనే పరుగులు తీయనున్న కార్లు

**హైదరాబాద్:** ప్రస్తుతం దేశంలో అమల్లో ఉన్న 20 శాతం ఇథనాల్ బ్లెండింగ్(ఇ20) కంటే ఓ అడుగు ముందుకేసి.. 85 శాతం ఇథనాల్, కేవలం 15 శాతం పెట్రోల్ ఉండేలా కొత్త నిబంధనలను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. దీని కోసం ప్రభుత్వ వర్గాల్లో ఇప్పటికే ఏకాభి ప్రాయం కుదిరిందని.. మార్కెట్ టెస్టింగ్ కూడా ప్రాథమికంగా పూర్తయిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీని వల్ల చెరకు, మొక్కజొన్న, ఇతర ధాన్యాల నుంచి తయారయ్యే ఆల్కహాల్ ఆధారిత ఇంధనమే భవిష్యత్తులో వాహనాలకు ప్రధాన వనరుగా మారనుంది.దిగుమతుల తగ్గింపు - ఆర్థిక భరోసాప్రస్తుతం భారత్ తన చమురు అవసరాల కోసం 90 శాతం విదేశీ దిగు మతులపైనే ఆధారపడుతోంది. మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు, అంత ర్జాతీయ చమురు సంక్షోభం దృష్ట్యా ఇంధన స్వయం



సమృద్ధిని సాధించడం భారత్‌కు అత్యవసరం. ఈ పరిస్థితుల వల్ల ముడిచమురు ధరలు పెరిగే అవకాశం ఉండటంతో ఇంధన భద్రత కోసం భారత్ ఈ ఆల్కహాల్ ఆధారిత ఇంధనపై దృష్టిసారించింది. ఇ85 ఇంధనాన్ని వినియోగంలోకి తీసుకురావడం వల్ల భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడమే కాకుండా, పర్యావరణానికి మేలు చేసే స్వచ్ఛమైన ఇంధనాన్ని అందించవచ్చు. ఇది రైతు లకు తమ పంటలకు మంచి ధర లభిం చేలా చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది.ఫ్లెక్స్ ఫ్యూయల్ ఇంజన్ల అవసరం సాధా రణ పెట్రోల్ ఇంజన్లు 85 శాతం ఇథనాల్‌ను తట్టుకోలేవు. అధిక ఆల్కహాల్ శాతం వల్ల ఇంజన్ భాగాలు తుప్పు పట్టడం లేదా సీల్స్ దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే, దీని కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు మాత్రమే ఈ ఇంధనాన్ని వాడాల్సి ఉంటుంది. రాబోయే రెండేళ్లలో ఇటు వంటి ఇంజన్లతో కూడిన వాహనాలను తయారు చేయాలని వాహన తయారీ సంస్థలను ప్రభుత్వం కోరే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇప్పటికే 100 శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలను ప్రదర్శించి, ఈ దిశగా సానుకూల సంకేతాలు ఇచ్చారు..మౌలిక సదుపాయాలు, భవిష్యత్తు సవాళ్లుఇ85 ఇంధన వినియోగం కేవలం వాహనాలకే కాకుండా, అంతర్జాతీయ విమానాల్లో వాడే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌లో కూడా కలిపేందుకు ప్రభుత్వం చేస్తోంది.

# తమిళనాడులో ఆ పార్టీదే అధికారం సట్టా బజార్ ఫిక్స్

**తమిళనాడు:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తోన్న కొద్దీ తమిళనాడులో ప్రచారం హోరెత్తుతోంది. డీఎంకే, అన్నా డీఎంకే, టీవీకే.. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. గెలిచి తీరాలనే పట్టుదలతో ఉన్నాయి. దీనికి అనుగుణంగా వ్యూహ ప్రతివ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. టీవీకే పూర్తిస్థాయిలో ఎన్నికల బరిలో నిల్చోవడం వల్ల త్రిముఖ పోరు ఏర్పడింది. దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ హోరాహోరి పోరు తప్పకపోవచ్చు.ఈ పరిణామాల మధ్య అసెంబ్లీ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై ఫాలోది సట్టా బజార్ తాజాగా తన అంచనాలను వెల్లడించింది. దీంతో పాటు అస్సాం, కేరళ, పశ్చిమ బెంగాల్, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే విషయంపై అంకెలు, సీట్ల మెజారిటీతో సహా తన ప్రిడిక్షన్ల గురించి వివరించింది.ఫాలోది సట్టా బజార్ అంచనాల ప్రకారం చూస్తే మొత్తం 234 మంది సభ్యులు ఉన్న తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో డీఎంకే ప్రభంజన కనిపిస్తుంది. ముఖ్యమంత్రి స్టాలిన్ సారథ్యంలోని డీఎంకే వరుసగా రెండోసారి అధికారంలోకి రావడం ఖాయమైంది. తన ప్రభుత్వాన్ని నిలబెట్టుకుంటుంది. 2021లో జరిగిన ఎన్నికల మాదిరిగానే పట్టును నిలుపుకొంటుంది. నాటి ఎన్నికల్లో డీఎంకే- కాంగ్రెస్ కూటమి స్వీపింగ్ విక్టరీ సాధించిన విషయం తెలిసిందే. డీఎంకే సొంతంగా 133 సీట్లు సాధించింది.మొత్తంగా కూటమి 159 సీట్లు గెలుచుకుని స్టాలిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు అప్పట్లో. ఇప్పుడు కూడా అదే స్థాయిలో సీట్లను డీఎంకే కూటమి దక్కించుకుంటుందని సట్టా బజార్ అంచనావేసింది. డీఎంకే కూటమికి మొత్తంగా 141 నుంచి 144 సీట్లు లభిస్తాయని పేర్కొంది. మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి నాయకత్వంలో ఏఐఏడీఎంకే ఈ ఎన్నికలతో ఉనికిని కోల్పోయే అవకాశాలు లేకపోలేదు. ఏఐఏడీఎంకే- బీజేపీ కూటమి ఇప్పుడు కూడా ప్రతిపక్ష పాత్రకే పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది



సట్టా బజార్ అంచనాలను బట్టి చూస్తోంటే. అన్నా డీఎంకే, ఇతర పార్టీల నుండి తీవ్ర పోటీ ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల ప్రకారం డీఎంకే ముందంజలో ఉందని ఈ సట్టా బజార్ తేల్చి చెప్పింది. ఏఐఏడీఎంకేకు 45-55 సీట్లు మాత్రమే గెలిచే అవకాశం ఉందని అంచనా వేసింది. విజయ్ సారథ్యంలోని టీవీకే ఎన్ని స్థానాల్లో గెలుస్తుందనే వివరాలు ఇందులో వెల్లడి కాలేదు.

ఎంతో ఉత్కంఠ రేపుతున్న పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (ఎఐజ), బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది.


# శబరిమల కేసులో సుప్రీంకోర్టులో కొనసాగుతున్న వాదనలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** శబరిమల కేసు విచారణలో భాగం సుప్రీంకోర్టులో రాజ్యాంగ ధర్మాసనం ముందు మంగళవారం వాదనలు కొనసాగుతున్నాయి. విగ్రహం కేవలం వస్తువు కాదు.. హిందూ ధర్మంలో విగ్రహం అనేది కేవలం మట్టి లేదా రాయి కాదు, అది నిర్దిష్ట లక్షణాలు కలిగిన 'సజీవ దైవం' అని పిటీషనర్ తరపు సీనియర్ న్యాయవాది వివి గిరి తన వాదన వినిపించారు. దేవాలయంలో ప్రతిష్టిం చిన విగ్రహానికి చట్టపరమైన వ్యక్తిత్వం ఉంటు ందంటూ సుప్రీంకోర్టు ధర్మాసనానికి ఆయన వివ రణ ఇచ్చారు.శబరిమల అయ్యప్పస్వామి 'నైష్ఠిక బ్రహ్మచారి' రూపంలో ఉంటారని.. ఆ స్వామి ప్రత్యేక లక్షణాలను గౌరవించడం ఆరా ధనలో భాగమేనని పేర్కొన్నారు. ప్రతి దేవా లయానికి దానికంటూ ఒక ప్రత్యేకమైన ఆరాధనా పద్ధతితోపాటు సంప్రదాయం ఉం టుందని వివరించారు. వాటిని మార్చడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు ధర్మాసనానికి గుర్తు చేశారు. గుడికి వెళ్ళేది దైవంపై నమ్మకాన్ని చాటుకోవడానికి.. అంతేకానీ అక్కడి దైవ లక్షణాలను లేదా సంప్రదాయాలను ప్రశ్నించడానికి కాదని వి.వి. గిరి తన వాదనలు వినిపి ంచారు.అలాగే మతపరమైన వాదనలు వినిపించారు.

# పాక్‌కు ప్యాంట్ తడిచిపోయే వార్నింగ్: ఏడాది తర్వాత మళ్ళీ..

**న్యూఢిల్లీ :** "మానవత్వం హద్దులు దాటితే.. మా స్పందన అత్యంత కఠినంగా ఉంటుంది. న్యాయం జరిగి తీరుతుంది. భారతదేశం ఎప్పటికీ మర్చిపోదు." ఇది సరిహద్దులో ఉగ్రవాదాన్ని పెంచి పోషి స్తున్న శత్రువులకు భారత సైన్యం పంపిన తాజా హెచ్చరిక. గతేడాది పహల్గామ్ అడవుల్లో జరిగిన పిరికిపంద ఉగ్రదాడికి ఏడాది పూర్త వుతున్న సందర్భంగా, భారత సైన్యం తన 'పటిష్ట సంకల్పాన్ని' సోషల్ మీడియా వేదికగా మరోసారి చాటిచెప్పింది. ప్రతీకారం అంటే ఎలా ఉంటుందో చూపించిన 'ఆపరేషన్ సిం దూర్' దృశ్యాలను గుర్తు చేస్తూ ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టించింది.పహల్గామ్ గా యం.. ఆపరేషన్ సిందూర్ మంట!సరిగ్గా ఏడాది క్రితం, ఏప్రిల్ 22, 2025న పహల గ్రామ్‌లో ఉగ్రవాదులు ఘాతుకానికి ఒడిగట్టారు. అయితే, భారత్ ఈసారి కేవలం ఖండనలతో సరిపెట్టుకోలేదు. దాడి జరిగిన రెండు వారాలకే.. అంటే మే 6-7 తేదీల్లో అర్ధరాత్రి వేళ భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరు తో ప్రళయంలా విరుచుకుపడింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఉగ్రవాద శిబిరాలపై ఖచ్చి తత్వంతో కూడిన దాడులు నిర్వహించి, శత్రువు కోటలను మట్టికరిపించింది.'ఆపరేషన్ సిం దూర్' భారత సైన్యం యొక్క వ్యూహాత్మక విజ యానికి నిదర్శనంగా నిలిచింది. తొమ్మిది ప్రధాన ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసు కున్న ఈ దాడుల్లో జైషే మహ్మద్, లష్కరే తోం యిబా, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి సంస్థలకు చెందిన 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఇందులో కేవలం ఉగ్రవాదులే కాకుండా, వారికి శిక్షణ ఇచ్చే మాస్టర్ మైండ్లు, సూత్రధారులు కూడా ఉండటం గమనార్హం.




పౌరులకు ఎటువంటి హాని కలగకుండా, కేవలం ఉగ్రవాద స్థావరాలనే ధ్వంసం చేయడం ద్వారా భారత్ తన సైనిక పటిమను ప్రపంచానికి చాటింది."కొన్ని హద్దులు దాటకూడదు"సైన్యం తాజాగా షేర్ చేసిన పోస్ట్‌లో "కొన్ని హద్దులను ఎప్పటికీ దాటకూడదు" అనే సందేశం పాకిస్థాన్‌కు నేరుగా ఇచ్చిన వార్నింగ్‌గా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నా, ఉగ్రవాదంపై పోరులో భారత్ అణుమాత్రం కూడా వెనక్కి తగ్గదని, మరోసారి అలాంటి ప్రయత్నం చేస్తే చేసింది.

# రాత్రి వేళ ద్విచక్ర వాహనాలు, పగలు పిలియన్ రైడింగ్‌పై నిషేధం: ఈసీ


**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా ద్విచక్ర వాహనాల రాకపోకలపై ఎన్నికల కమిషన్ కీలక ఆంక్షలు విధించింది. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి హింసకు తావులేకుండా స్వేచ్ఛగా, సజావుగా సాగేందుకు వీలుగా బైక్ ర్యాలీలపై నిషేధం, పిలియన్ రైడింగ్స్‌పై ఆంక్షలు అమల్లోకి తెచ్చింది. ఈ ఆంక్షలు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఈనెల 23న మొదటి విడత పోలింగ్ జరిగే 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈసీ విధించిన ఆంక్షలు అమలులో ఉంటాయి.ఈసీ ఆదేశాల ప్రకారం, సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ రోడ్లపై బైకులు, వాహనాలను అనుమతించరు. వైద్యం, కుటుంబ ఫంక్షన్ల వంటి ఎమర్జెన్సీ అవసరాలకు మాత్రం మినహాయింపు ఉంటుంది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి బెదిరింపులు, అడ్డంకులకు వీల్లేకుండా



బైక్ ర్యాలీలపై పూర్తిగా నిషేధం విధించినట్టు ఈసీ తెలిపింది. అత్యవసర సందర్భాల్లో మినహా ఉదయం 6 గంటల నుంచి సాయ ంత్రం 6 గంటల వరకూ పిలియన్ రైడింగ్‌పై నిషేధం అమల్లో ఉంటుంది.పోలింగ్ రోజు పరిమితమైన సడలింపులను ఈసీ కల్పించింది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఓటింగ్, ఇతర అత్యవసర పనుల కోసం పిలియన్ రైడర్స్‌గా ట్రావెల్ చేసేందుకు కుటుంబ సభ్యులను అనుమతిస్తారు.

# చావు అంచుల దాకా వెళ్లి.. గాల్లో 4 గంటల నరకం

**హైదరాబాద్:** హైదరాబాద్ టూ హుబ్లీ.. ఫ్లైట్ చేరాల్సిన సమయం దాటిపోయింది. కింద చూస్తే కారుమబ్బులు, పైన చూస్తే ప్రాణాల కోసం ప్రార్థనలు. ఆ విమానం ఒక గూడు లేని పక్షిలా గాల్లోనే చక్కర్లు కొడుతుంటే.. లోపల ప్రయాణికుల గుండె చప్పుడు వేగమందుకుంది. నిమిషం ఒక యుగంలా గడిచింది. అది సాంకేతిక లోపమా? లేక ప్రకృతి ప్రకోపమా? అంతుచిక్కని ఆందోళన మధ్య 'ఫ్లై91' ప్రయాణికులు అనుభవించిన ఆ నరకం అంతా ఇంతా కాదు!సోమవారం మధ్యాహ్నం సరిగ్గా 3 గంటలకు.. హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 'ఫ్లై91' విమానం ప్రశాంతంగా గాల్లోకి లేచింది. అంతా సవ్యంగా ఉంటే సాయంత్రం 4:30 కల్లా హుబ్లీలో ల్యాండ్ అవ్వాలి. కానీ, విధి మరోలా తలచింది. హుబ్లీ గగనతలంలోకి చేరుకోగానే




వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ప్రతికూల పవనాలు, దట్టమైన మేఘాలు ల్యాండింగ్‌కు రెడ్ సిగ్నల్ ఇచ్చాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుండి అప్రమత్తత సందేశం రావడంతో పైలట్ విమానాన్ని గాల్లోనే ఉంచాల్సి వచ్చింది.దిక్కుతోచని స్థితిలో నాలుగు గంటల ప్రయాణంపైలట్‌కు పరిస్థితి తెలుసు, కానీ ప్రయాణికులకు మాత్రం ఏం జరుగుతుందో అర్థం కాలేదు.

# లీకైన విజయ్ వ్యూహం! 40 శాతం ఓట్లతో సీఎం పీఠం

**తమిళనాడు:** తమిళ రాజకీయాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకటే చర్చ.. 2026లో కోటపై ఎగిరే జెండా ఎవరిది? అటు డీఎంకే, ఇటు అన్నాడీఎంకే వంటి దిగ్గజ పార్టీల మధ్య 'తమిళగ వెట్రి కజగం' అడుగులు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. జస్ట్ పార్టీ పెట్టడమే కాదు, ఏకంగా అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు దళపతి విజయ్ టీమ్ ఒక పక్కా 'రోడ్ మ్యాప్' సిద్ధం చేసింది. కేవలం 40% ఓట్లను సాధిస్తే చాలు.. తమిళనాడు పీఠం దక్కుతుందని టీవీకే అగ్రనాయకత్వం ధీమాగా ఉంది. అసలేంటి ఆ లెక్క? విజయ్ నమ్ముకున్న ఆ 40% ఓటర్లు ఎవరు?టీవీకే అగ్రనాయకత్వం నమ్ముతున్న లెక్కల ప్రకారం.. తమిళనాడు ఓటర్లలో 40 ఏళ్లలోపు ఉన్న యువత సుమారు 40% ఉన్నారు. వీరిలో



60% మంది యువత ఓట్లను రాబట్టగలిగితే, అది మొత్తం ఓటర్లలో 24 శాతానికి సమానం అవుతుంది. సినిమా క్రేజ్, విజయ్ పట్ల యువతలో ఉన్న క్రేజ్ తమకు ఈ 24% ఓట్లను సులువుగా తెచ్చిపెడుతుందని పార్టీ అంతర్గత విశ్లేషణలో తేలింది. ఈ యంగ్ ఓటర్లే విజయ్ గెలుపు గుర్రం కాబోతున్నారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.కరూరు తొక్కిసలాటలో మృతి చెందిన వారికి మీ నివాళులు అర్పించండిమహిళలు, కూలీలే తదుపరి టార్గెట్..కేవలం యువత మాత్రమే కాదు, ఇతర వర్గాలను కూడా ఆకర్షించేలా విజయ్ వ్యూహాలు ఉన్నాయి.మహిళా ఓటర్లు: 40 ఏళ్లు పైబడిన మహిళా ఓటర్లలో కనీసం 8% మంది మద్దతును కూడగట్టడం.బ్లూకాలర్ కార్మికులు: దైనందిన కూలీలు, బ్లూ కాలర్ ఉద్యోగులైన పురుషుల్లో మరో 8% ఓట్లను రాబట్టడం.ఈ విధంగా 24% (యువత) ం 8% (మహిళలు) ం 8% (కార్మికులు) కలిపి మొత్తం 40% ఓట్ల మార్కును చేరుకోవడమే టీవీకే లక్ష్యం. ఈ మేజిక్ ఫిగర్ గనుక సాధిస్తే, తమిళనాడులో కనీసం 120 స్థానాల్లో విజయం సాధించి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చని లేదా కనీసం హంగ్ ఏర్పడితే కింగ్ మేకర్‌గా మారొచ్చని ఆ పార్టీ నాయకత్వం బలంగా నమ్ముతోంది.ప్రముఖ ఎంటర్టైన్‌మెంట్ ట్రాకర్ రమేష్ బాలా వెల్లడించిన ఈ గణాంకాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, విజయ్ పార్టీ క్షేత్రస్థాయిలో ఈ వర్గాలను ఎంతవరకు ప్రభావితం చేయగలదన్నదే ఇప్పుడు కీలకం. ఒకవైపు నియోజకవర్గాల్లో పర్యటనలు, మరో వైపు పక్కాగా వేసుకున్న ఈ ఓటు బ్యాంక్ లెక్కలు చూస్తుంటే, 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాట పెను మార్పులు సంభవించేలా కనిపిస్తున్నాయి. దళపతి విజయ్ వేసిన ఈ '40% ఫార్ములా' వర్కౌట్ అయితే తమిళనాడు రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైనట్టే!

# వాతావరణ హెచ్చరికలు గుణపాఠం కావాలి !

భగభగమండుతున్న ఎండలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత విపరీతంగా ఉంది. దీనికితోడు ఈ యేడు వర్షాలు కూడాతక్కువేనని వాతావరణశాఖ ఇప్పటికే హెచ్చరించింది. వాతావరణ అసమతుల్యత కారణంగా ఇలా జరుగుతోంది. ఏటా హెచ్చరికలు వస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రజలకు బాధ్యత లేకుండా పోతోంది. అదేపనిగా నదుల్లో నుంచి ఇసుకను తోడేస్తున్నారు. కొండలను పిండి చేస్తున్నారు. అడవులను నరికి వేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. బయటకు వెళితే ఎక్కడైనా చెట్టునీడ కనిపించడం లేదు. ఇకపోతే ఇప్పటికే రైతులకు ఎరువులు అందడం లేదు. నీటి పారకం తగ్గింది.వాతావరణ కాలుష్యం పెరుగుతోంది. నీటిని సక్రమంగా వాడుకునే పద్దతులు నేటికీ అమలు కావడం లేదు. అధికంగా ఎరువులు వాడకం వల్ల భూసారం తగ్గిపోతోంది. ఒకవైపు అమెరికా యుద్ధోన్మాదం కూడా మన రైతాంగంపై పడుతోంది. మరోవైపు ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని, రుతు పవనాలూ మందగిస్తాయని భారత వాతావరణ శాఖ ఈపాటికే హెచ్చరించింది. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎల్ నినో పరిస్థితులు తలెత్తటం ఈ ఏడాది వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. మే, జులై నెలల మధ్య వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, అక్టోబరు వరకూ ఉండొచ్చుని అంటున్నారు. దీనివల్ల మనకు ఎక్కువ వర్షపాతాన్నిచ్చే నైరుతి రుతు పవనాలు మందగించి, తీవ్ర వర్షాభావం ఏర్పడవచ్చు. నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు రూపొందించి, కార్యాచరణకు పూనుకోవాలి. పరిస్థితులను ముందే గమనించి వచ్చే వర్షాకాలానికి తగిన ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. సాగునీటికి అవసరమైన వర్షాలు ఎలా ఉన్నా మిగతావన్నీ ప్రభుత్వాల సన్నద్ధతతో, ముందు చూపుతో ఆధారపడి ఉన్నాయి. ప్రతి ఏటా పాలకులు నిర్లక్ష్యం వల్ల, విత్తనాలూ, ఎరువులూ సమకూర్చక పోవటం వల్ల రైతులు నానా అగచాట్లకూ గురవుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డెక్కడం, ఆందోళనలకు దిగటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితులను గుర్తించి ముందుగానే మేల్కొని తగిన సన్నాహాలు చేయడం, సకాలంలో సహాయ సహకారాలు అందివ్వడం పాలకుల సంకల్పం కావాలి. ఏటా ఖరీఫ్ కాలం అన్నదాతకు ఆశలతో పాటు అనేక కష్టనష్టాలను కూడా మోసుకొని రావడం ప్రతి ఏటా చూస్తున్నాం. విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పెట్టుబడి తదితర అవసరాలు నలువైపుల నుంచి చుట్టుముట్టి రైతాంగానికి సమస్యలుగా పరిణమిస్తాయి. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే అయినా పాలకులు దృష్టిలోపం కారణంగా ఇబ్బంది పడాల్సి వస్తోంది. కూలీల కొరత కూడా తీవ్రంగా ఉంటోంది. జనాభా అత్యధికంగా ఉన్నా రైతులకు కూలీలు దొరకడం లేదు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోడంతో యువరైతులు వ్యవసాయం వదిలేస్తున్నారు. చిన్న కమతాల్లో కూడా ట్రాక్టరు ఆధారిత వ్యవసాయం నేడు సర్వసాధారణం అయిపోయింది. ట్రాక్టరు, మోటారు వంటి యంత్ర సాధనాలు నడవాలంటే డీజిలు చాలా అవసరం. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధ బీభత్సం చమురు దిగుమతుల పైనా, ఎరువుల తయారీకి ఉపయోగపడే ముడిసరుకు రవాణాపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దీంతో పాటు రష్యా, ఇరాన్‌ల నుంచి మన దేశ చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించటం సమస్యగా మారింది. సాధారణ పరిస్థితుల్లోనే మన రైతులకు అవసరమైన పరిమాణంలో ఎరువులను సకాలంలో పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇప్పుడున్న ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యేకంగా పూనుకుంటే తప్ప– అవసరమైన ఎరువులు, రుణాలు వంటివి సకాలంలో సమకూరవు. ఇప్పటికే పశ్చిమాసియాలో నెలకొని ఉన్న యుద్ధ వాతావరణంలో రైతాంగానికి ఎంతో నష్టం తెచ్చి పెడుతోంది.



రొయ్యలు, బియ్యం, పండ్లు, పూలు వంటి వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. సాగుకు అవసరమైన పరిస్థితులను కల్పించాలి. వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతలకు అనుగుణంగా ఎక్కడ ఏ పంట వేయాలో వ్యవసాయ శాఖ ద్వారా మార్గనిర్దేశనం చేయాలి. పరిస్థితులకు తగినట్టుగా వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొందించాలి. అవసరమైన విత్తనాలు, ఎరువులు, రుణాలు ఏర్పాటు చేయాలి. ప్రత్యేక నిధులు కేటాయించి, ఏ ప్రాంతంలో రైతులకు ఏది అవసరమో అది వెనువెంటనే అందించే సన్నద్ధత, యంత్రాంగ ఏర్పాటూ ఉండాలి.

ప్రపంచ పరిస్థితుల్లోనూ, ప్రకృతిలోనూ ప్రతికూలతలు పొటమరిస్తున్న వేళ పాలకులు ముందుచూపుతో సాగాలి. ఇకపోత తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఈ వేసవిలో సమస్య తీవ్రత కనిపిస్తోంది. తెలంగాణ, ఏపిల్లో ఎప్పటికప్పుడు సమస్యలను ఆకళింపు చేసుకుని సాగాలి. ఈ రెండు నెలల పాటు తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

# అప్పడు కెసిఆర్‌కు..ఇప్పడు రేవంత్‌కు.. ఎటిఎంలా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్

- **రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ బండి విమర్శలు**



**హైదరాబాద్,ఏప్రిల్21:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన స్కామ్ రూ.లక్ష కోట్లా? రూ.9వేల కోట్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంలో ఒక్కరిపై అయినా ప్రభుత్వం చర్యలు తీసుకుందా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్, రేవంత్ భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్‌కు.. ఇప్పుడు కాంగ్రెస్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కేంద్రానికి రేవంత్‌రెడ్డి రాసిన లేఖలో ఏముందని అడిగారు. రూ.9వేల కోట్ల అవినీతిపై దర్యాప్తు జరపాలని సీఎం రేవంత్ అంటున్నారని.. మరి లక్ష కోట్ల స్కామ్ గురించి ఎందుకు లేఖ రాయలేదని ప్రశ్నించారు. రేవంత్ రాసిన లేఖలను కరపత్రాల రూపంలో ఇంటింటికీ పంచుతామన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఒక్కొక్కరూ ఒక్కోలా మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళలు ఉన్నతస్థాయికి వెళ్లాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం మూర్ఖత్వమని మండిపడ్డారు. ఇందిరా, సోనియా, ప్రియాంక గాంధీకి పదవులు ఇస్తే మొత్తం మహిళలకు పదవులు వచ్చినట్టు భావిస్తున్నారన్నారు. విపక్షాల కుటుంబాల్లోని మహిళలకు పదవు లు వస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీగితే.. సీఎం రేవంత్ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్లేస్‌లో కూర్చోవాలని రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారంటూ కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. మహిళా బిల్లు వీగిపోవడానికి స్టాలిన్, రేవంత్ రెడ్డినే కారణమని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ కలవవని.. కలిసి పోటీ చేయమని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ఫార్మాసిటీ భూముల్లో సాగు కుదరదు

- **రైతులను హెచ్చరించిన అధికారులు**
- **క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన**

**రంగారెడ్డి,ఏప్రిల్21:** ఫార్మాసిటీ భూములకు సంబంధించి రంగారెడ్డి జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులు ఇకపై అక్కడ వ్యవసాయం చేయకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములను ఆర్డీవో అనంతరెడ్డి శనివారం స్వయంగా పరిశీలించారు. నానక్ నగర్, మేడిపల్లి, కుర్మిద్ద, తాటిపర్తి గ్రామాల్లో పర్యటించిన ఆయన.. అక్కడి అసైన్డ్ భూముల స్థితిగతులను అంచనా వేశారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి జారీ చేసిన తాజా ఆదేశాలను ఈ సందర్భంగా రైతులకు వివరించారు.గతంలోనే ఫార్మాసిటీ నిర్మాణం కోసం ప్రభుత్వం సుమారు 14 వేల ఎకరాలకు పైగా భూమిని సేకరించింది. ఈ భూములకు సంబంధించి రైతులకు ఇప్పటికే పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించడం జరిగిందని ఆర్డీవో గుర్తుచేశారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందుకున్న రైతులు, రాబోయే వర్షాకాలం సీజన్‌లో సేకరించిన భూముల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలు వేయకూడదని, ఎలాంటి పంటలు సాగు చేయవద్దని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నష్టపరిహారం పొందిన తర్వాత ఆ భూమిపై హక్కులు ప్రభుత్వానికే ఉంటాయని, కాబట్టి అక్కడ వ్యవసాయ కార్యకలాపాలు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. రైతులు అధికారుల సూచనలను పాటించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో స్థానిక తహశీల్దార్ అయ్యప్పతో పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. హైదరాబాద్ శివార్లలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఫార్మాసిటీ ప్రాజెక్టుపై గత కొంతకాలంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ.. భూముల స్వాధీనం విషయంలో ప్రభుత్వం పక్కాగా వ్యవహరిస్తోంది.

గతంలో భూసేకరణ సమయంలో కొన్ని గ్రామాల రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ.. మెజారిటీ రైతులకు పరిహారం అందించి భూమిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ భూములను అభివృద్ధి పనులకు సిద్ధం చేస్తున్న తరుణంలో.. అక్కడ మళ్లీ సాగు చేపడితే పనులకు ఆటంకం కలుగుతుందనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది. రైతులు ఎవరైనా ఆదేశాలు ధిక్కరించి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

# నోయిడా సందేశం



ఉత్పత్తి చక్రాలు తిరుగుతుంటే, లాభాల గణాంకాలు పెరుగుతుంటే, స్టాక్ మార్కెట్లు ఎగబాకుతుంటే వాటి వెనుక కనిపించని చేతులు కార్మికులవే. ఫ్యాక్టరీ గేట్ల వద్ద చెమటోడ్చే ఆ చేతులు లేకుండా యంత్రం కదలదు. పరిశ్రమ నడవదు. ఆర్థిక వ్యవస్థ నిలబడదు. కానీ, అదే కార్మికుడి జీవితం మాత్రం కనీస వేతనం లేక, హక్కులు లేక, భద్రత లేక అవమానాలతో నిండిపోవడం దేశంలోని అభివృద్ధి నమూనాకు మచ్చ. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా కార్మికులు చేపట్టిన పోరాటం ఈ అవమానాలకు, అసమానతలకు గట్టిగా ఇచ్చిన సమాధానం. ఓవైపు యాజమాన్యం బెదిరింపులు, మరోవైపు సర్కార్ అరెస్టులు, ఇంకోవైపు అణచివేతల సవాళ్లు– ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎత్తిన పిడికిలి దించకపోవడం అభినందనీయం. కార్మిక ప్రభంజనాన్ని చూసి ప్రభుత్వానికే వణుకు పుట్టింది. చివరకు చర్చలకు దిగొచ్చింది. అయితే, కేంద్ర బీజేపీ సర్కార్ లేబర్‌కోడ్స్ అమలు నేపథ్యంలో ఉవ్వెత్తున ఎగిసిన ఈ ఉద్యమం పాలకులకు ఓ గుణపాఠం. కాగా, కార్మికవర్గానికి ఇదొక పాఠం.ఢిల్లీకి కూతవేటు దూరంలో ఉన్న నోయిడా దేశంలోనే పేరెన్నికగల పారిశ్రామిక ప్రాంతం. దేశీ, విదేశీ కంపెనీలకు లాభాల కేంద్రంగా నిలుస్తోంది. మనం వాడే ఎలక్ట్రానిక్ వస్తువుల నుంచి, మొబైల్‌లో వాడే పరికరాల వరకు అక్కడి నుంచే సరఫరా అవుతాయి. ఆటో మొబైల్స్, టెక్స్‌టైల్, గిడ్డంగులు, లాజిస్టిక్, చిన్న పరిశ్రమల తయారీ యూనిట్లు– ఇలా ఎన్నో రంగాల్లో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. కానీ, వీరిలో శాశ్వత కార్మికులు చాలా తక్కువ. కాంట్రాక్టు కార్మికులు ఎక్కువ. పొడిగించిన పని గంటలు, కనీస వేతనం చెల్లించకపోవడం, ఈఎస్ఐ–పీఎఫ్ మోసాలు, హక్కుల అణిచివేత, మహిళా కార్మికులపై అవమాన ప్రవర్తన, చిన్నతప్పుకే తొలగింపులు వంటి సమస్యలతో ఈ పారిశ్రామిక ప్రాంతం నిత్యం సతమతమవుతోంది. కంపెనీలకు లాభాలు పెరిగినా కార్మికుల ఆకలి–వ్యవస్థ నిజస్వరూపాన్ని వెల్లడిస్తోంది. కనీస వేతనం అనే పదం చట్టంలో ఉన్నా అది కాగితాలకే పరిమితమవ్వడం ఓ భౌతిక వాస్తవం. పైగా ఓవర్ టైమ్ పనిచేసినా సరైన చెల్లింపులు లేకపోవడం, సెలవులు నిరాకరించడం శ్రమదోపిడీకి తార్కాణం.ఈ అసమానతల పర్వమే వారిని ఉద్యమానికి ఉసిగొల్పింది. పెరిగిన ద్రవ్యోల్బణం, ఇళ్ల అద్దెలు, ఆహార ధరలు, పిల్లల చదువులు, వైద్యం ఖర్చులు కార్మికులకు మోయలేని భారాలైన నేపథ్యంలో కార్మికులు సంఘటితమై, తమ బతుకులు మార్చుకోవాలని పోరుబాట పట్టారు. మే తొమ్మిదిన వందలాది మందితో ప్రారంభమైన ఈ సమ్మె పదమూడో తేదీ వరకు యాభైవేలకు చేరి ఉగ్రరూపం దాల్చింది. చర్చల పేరుతో కాలయాపన చేస్తూ యాజమాన్యం బెదిరింపులకు దిగింది. మూడువందల మందిని నిర్బంధించింది. వారిపై అల్లర్ల కేసులు పెట్టింది. ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదు చేయించింది. అయినప్పటికీ ఉద్యమం వెనుకడుగు వేయకపోగా, మరింత ముందుకు కదిలింది.

# దస్తగిరి హత్యపై ప్రభుత్వం సీరియస్



## నిత్యానంద రెడ్డి కోసం పోలీసుల గాలింపు

**కడప,ఏప్రిల్21:**నగరంలో జరిగిన వైసీపీ కార్యకర్త పెద్దదస్తగిరి హత్య కేసుపై ప్రభుత్వం సీరియస్ అయింది. పోలీసులు లోతుగా విచారణ చేస్తూ కేసును అన్ని కోణాల నుంచి పరిశీలిస్తున్నారు. హత్య వెనుక ఉన్న కారణాలను బయటపెట్టడానికి ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. దస్తగిరి హత్యతో సంబంధం ఉన్న వైసీపీ నేత, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నిత్యానంద రెడ్డిని వీలైనంత త్వరగా అరెస్ట్ చేసి విచారించాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.హతుడు పెద్దదస్తగిరి ఇంట్లో నిర్వహించిన తనిఖీల్లో వైసీపీ నేతలకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 145 ఎకరాల భూములకు సంబంధించిన పత్రాలు ఉన్నాయి. ఈ భూముల మొత్తం విలువ 100 కోట్ల రూపాయలకు పైగా ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి నివాసంలో గత రాత్రి నాలుగు గంటల పాటు పోలీసులు తనిఖీలు చేపట్టారు. పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు చేపట్టిన విచారణతో వైసీపీ నేతల్లో టెన్షన్ నెలకొంది.

బుధవారం, ఏప్రిల్ 22, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలి

**– మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, తాసిల్దార్ మారుతి రెడ్డి**



**గంభీరావుపేట :** మండలంలోని ఐకెపి పాక్స్ ఆధ్వర్యంలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు గంభీరావుపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ, తాసిల్దార్ మారుతి రెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ కలిసి ప్రారంభించారు, మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు సెంటర్ లోకి తీసుకువచ్చి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు, తాసిల్దార్ మారుతి రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు వద్దకు తెచ్చి మద్దతు ధర పొందాలని, ధాన్యము ఆరబెట్టి మట్టి, పొల్లు ,లేకుండా 17 మ్యాచ్ వచ్చేట్టుగా చూసినట్టయితే 40 కిలోల 600 గ్రా ములు తూకం వేసి కొనుగోలు చేస్తారని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి మద్దతు ధర పొందాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, పర్ష హన్మండ్లు , కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు , ఏపిఎం జయసుధ, జిల్లా అధ్యక్షురాలు భాగ్యరెడ్డి సీసీలు సురేందర్. బా బు . మహిళా సంఘాల సిఏలు వివో లు సభ్యులు,
వార్డు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగాలు ఇవ్వాలంటూ డి.యస్.సి. 1998 అభ్యర్థులు ప్రజావాణిలో వినతి

**– కాంగ్రెస్ ప్రభుత్వమైన ఉద్యోగాలు కల్పించాలంటూ అభ్యర్థులు ఆవేదన**



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 21 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన డి.యస్.సి.1998 ఉపాధ్యాయ నియామకాలలో జరిగిన అన్యాయాలపై దాదాపు మూడు దశాబ్దాలుగా న్యాయపోరాటం చేస్తున్న అభ్యర్థులు మంగళవారం ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలను ప్రభుత ్వం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించి, తమకు న్యాయం చేయాలని కోరారు.అభ్యర్థుల వివరాల ప్రకారం, 1998 డి.యస్.సి. నియామకాల సమయంలో అధికారులు నోటిఫికేషన్‌కు విరుద్ధంగా మార్పులు చేసి, అర్హులైన స్థానిక అభ్యర్థులను పక్కనబెట్టి కొంతమంది నాన్–లోకల్ అభ్యర్థులను నియమించారని ఆరోపించారు. ఈ అంశంపై ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో న్యాయపోరాటం చేసి అనుకూల తీర్పులు సాధించినప్పటికీ, గత ప్రభుత్వాలు మరియు అధికారులు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యారని తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో సుమారు 1000 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, అర్హులైన అభ్యర్థులు ఉన్నా కూడా వాటిని భర్తీ చేయకుండా క్యారీ ఫార్వర్డ్ చేయడం నోటిఫికేషన్‌కు విరుద్ధమని వారు పేర్కొన్నారు. గతంలో బి.ఆర్.ఎస్. ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా పలుమార్లు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, అమలు కాలేదని విమర్శించారు.ఇక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ. ఎంఎస్ నెం.27 (15–03–2023) ద్వారా 4567 మంది డి.యస్.సి. 1998 అర్హులైన అభ్యర్థులకు ఉపాధి కల్పించిందని గుర్తు చేశారు. అదే విధంగా తెలంగాణలో కూడా తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1998 డి.యస్.సి. అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో, ఆ హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించినట్లు అభ్యర్థులు తెలిపారు. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యకు ప్రభుత్వం త్వరలోనే పరిష్కారం చూపుతుందనే ఆశాభావాన్ని అభ్యర్థులు వ్యక్తం చేశారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ అశ్రిఫాకు సన్మానం



**గిద్దలూరు:** గిద్దలూరు యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్ నందు 992 మార్కులు సాధించిన స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ గా నిలిచిన యూటీఎఫ్ సభ్యులు సయ్యద్ సాధిక్ యొక్క కుమార్తె సయ్యద్ అశ్రిఫాకు అభినం దనలు తెలియజేస్తూ ఘన సన్మానాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు పేరును రాష్ట్రస్థాయిలో నిలపిన అశ్రిఫాకు, ఈమే తల్లిదండ్రులకు, ఉత్తమ విద్యా బోధన అందించిన శ్రీ జీవన జ్యోతి విద్యా సంస్థల అధినేతలకు, లెక్చరర్ల సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి.పిచ్చయ్య, మహిళా కార్యదర్శి మాధవి దేవి, జిల్లా సిపిఎస్ కన్వీనర్ ఆవులరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, గిద్దలూరు మండల ప్రధాన కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఖాదర్, రాచర్ల మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రంగారెడ్డి, రఘురాం, మూడు మండలాల సంఘ బాధ్యులు మరియు సభ్యులు పాల్గొని స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ కు అభినందనలు తెలియజేసి ఘన సన్మానం చేశారు


## వి.ఎస్.ఎస్. కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి



**మార్కాపురం జిల్లా :** కంభం మండలం, కంభం పట్టణ స్థానిక సోమా శేషు కుమార్ వారి కుటుంబ ఆధ్వర్యంలో నూతనంగా వి.ఎస్.ఎస్. కన్వెన్షన్ హాల్ భూమి పూజ కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్ర మానికి గిద్దలూరు నియోజకవర్గ శాసనస భ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. గిద్దలూరు ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక వసతులతో ఇలాంటి కన్వెన్షన్ హాల్స్ రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. వ్యాపారవేత్తలు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మౌత్‌వాష్ అధిక రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుందా

చాలా మంది నోటి పరిశుభ్రత కోసం మౌత్‌వాష్‌ను ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా యువతలో దీని వినియోగం పెరిగింది. అయితే మౌత్‌వాష్‌ను ఎక్కువగా వాడటం వల్ల అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్) వచ్చే ప్రమాదం పెరగవచ్చని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి.
పరిశోధనల ప్రకారం, మన నోటిలో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను సడలించి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. కానీ బలమైన యాంటీబ్యాక్టీరియల్ మౌత్‌వాష్‌లు ఈ మంచి బ్యాక్టీరియాను కూడా నశించేలా చేస్తాయి. దీని వల్ల నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు తగ్గి, రక్తపోటు పెరిగే అవకాశం ఉంటుంది.మౌత్‌వాష్ ప్రమాదకరమా?మౌత్‌వాష్ ప్రమాదకరం కాదు. బలమైన



రసాయనాలు ఉన్న మౌత్‌వాష్‌లను అధికంగా వాడితేనే ప్రమాదం. తక్కువ రసాయనాలు ఉన్నవి లేదా డాక్టర్ సూచించినవి పరిమితంగా వాడితే సాధారణంగా ప్రమాదం ఉండదు. పరిశోధనల ప్రకారం, వారానికి ఒకటి లేదా రెండు సార్లు వాడితే పెద్దగా ప్రమాదం ఉండదు. కానీ రోజుకు పలుమార్లు వాడితే మంచి బ్యాక్టీరియా తగ్గి హై బీపీ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.
జాగ్రత్తలు రోజుకు రెండుసార్లు బ్రష్ చేసుకోవాలి.ఏడాదికి కనీసం ఒకసారి దంత పరీక్ష చేయించుకోవాలి.
మౌత్‌వాష్‌ను వైద్యుల సలహా మేరకు మాత్రమే వాడాలి.మౌత్‌వాష్‌ను మితంగా వాడితే ప్రయోజనం ఉంటుంది. కానీ అధికంగా వాడటం వల్ల అనవసర ఆరోగ్య సమస్యలు రావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## వాస్తును 100కు 100 శాతం అనుసరిస్తే నిజంగా డబ్బులు వస్తాయా? నిలబడతాయా?

వాస్తు శాస్త్రాన్ని 100% అనుసరిస్తే అద్భుతాలు జరుగుతాయా? అంటే అది మీ 'నమ్మకం' మీద ఆధారపడివుంటుంది. అంతేకాదు.. తార్కిక, మానసిక కారణాలు కూడా ఉంటాయి. దీన్ని అర్థం చేసుకోవాలంటే మూడు కోణాల్లో ఆలోచించి అర్థం చేసుకోవాలి. అంత తేలికైన పనేంకాదు.మనపై వాస్తు చూపించే మానసిక ప్రభావంవాస్తు అనేది ఒక రకమైన 'ఆర్కిటెక్చర్ సైన్స్' లాంటిది.గాలి, వెలుతురు, ఖాళీ ప్రదేశాల అమరిక సరిగ్గా ఉన్న ఇంట్లో మనసు ప్రశాంతంగా ఉంటుంది.ఇంట్లో సానుకూల వాతావరణం ఉంటే ఒత్తిడి తగ్గుతుంది.ఒత్తిడి తక్కువగా ఉన్న మనిషి తన పనిపై లేదా వ్యాపారంపై ఎక్కువ శ్రద్ధ పెడతాడు.దీనివల్ల సంపాదన పెరిగే అవకాశం ఉంటుంది.వాస్తు నియమాలు ఇల్లు లేదా ఆఫీసును శుభ్రంగా ఉంచమని చెబుతాయి.ఒక క్రమ పద్ధతిలో ఉన్న ప్రదేశం మన ఆలోచనల్లో కూడా స్పష్టతనిస్తుందిొన్ని శక్తులకు ప్రతిరూపాలు:నైరుతి దిశ 'స్థిరత్వానికి' చిహ్నం.ఇక్కడ బరువైన వస్తువులు లేదా బీరువా ఉంచడం వల్ల అనవసర ఖర్చులు తగ్గుతాయి.డబ్బు నిలబడుతుందని నమ్మకం.ఇది ఒక రకమైన 'సేవింగ్స్ మైండ్‌సెట్'ను ప్రోత్సహిస్తుంది.ఉత్తరం కుబేర స్థానం. ఇక్కడ అడ్డంకులు లేకుండా ఉంచడం వల్లకొత్త అవకాశాలు వస్తాయని చెబుతారు.అవకాశాల కోసం మన మనసును సిద్ధం చేయడం అన్నమాట.ఈశాన్యం స్పష్టతకు చిహ్నం. ఇక్కడ బరువులు లేకుండా ఉంచితే
తీసుకునే నిర్ణయాలు సరిగ్గా ఉంటాయి.వ్యాపారంలో సరైన నిర్ణయాలు తీసుకుంటే సహజంగానే లాభాలు వస్తాయి.



100% ఫలితం వస్తుందా?వాస్తు అనేది ఒక 'సపోర్ట్ సిస్టమ్' లాంటిదేకానీ 'ప్రత్యామ్నాయం'కాదు.
మీరు కష్టపడకుండా కేవలం వాస్తు మార్పులు చేస్తే డబ్బులు రావు.వాస్తు మీకు ఒక అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తుంది.ఆ వాతావరణంలో మీరు చేసే కష్టానికి ఫలితం త్వరగా దక్కుతుంది.కొన్నిసార్లు వాస్తు దోషం ఉన్న ఇంట్లో ఉంటే తెలియని అశాంతి, అనారోగ్యం కలుగుతాయి.
దీనివల్ల సంపాదించిన డబ్బు ఆసుపత్రులకు లేదా అనవసర ఖర్చులకు పోతుంది.వాస్తు సరిగ్గా ఉంటే అటువంటివి ఉండవు.వాస్తును 100% పాటించడం వల్ల డబ్బులు నిలబడతాయిఅనేదానికన్నా డబ్బులు నిలబడేలా చేసే 'మానసిక స్థితి''పరిసరాలు' ఏర్పడతాయి అనడం సరైనది.

## జన్మ నక్షత్రం ధనిష్ట, శతభిష ఉన్నవారి మే నెల జాతక ఫలం



తెలుగు సంప్రదాయం, వేద జ్యోతిష్య శాస్త్రం ప్రకారం జన్మ నక్షత్రానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఒక వ్యక్తి పుట్టినప్పుడు చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటే, దాన్నే ఆ వ్యక్తి 'జన్మ నక్షత్రం' అని పిలుస్తారు. జాతక చక్రం మొత్తం ఈ జన్మ నక్షత్రం ఆధారంగానే నిర్మించబడుతుంది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం చంద్రుడు మనస్సుకు అధిపతి. కాబట్టి, పుట్టినప్పుడు చంద్రుడు ఉన్న నక్షత్రం ఆ వ్యక్తి ఆలోచనా తీరును, ప్రవర్తనను, స్వభావాన్ని నిర్ణయిస్తుంది. మనకు తెలుగులో 27 నక్షత్రాలున్నాయి. ఇవి కాకుండా ఉత్తరాషాఢ, శ్రవణా నక్షత్రాల మధ్య సూక్ష్మమైన అభిజిత్ నక్షత్రం ఉంటుంది. శుభ ముహూర్తాల కోసం దీన్ని పరిగణనలోకి తీసుకుంటారు.నక్షత్రం మాత్రమే మొత్తం జాతకాన్ని నిర్ణయించదు. జాతక చక్రంలో ఉండే లగ్నం, ఇతర గ్రహాల స్థితి , అవి ఇచ్చే దృష్టి కూడా ఫలితాలను మారుస్తాయి.అందుకే నక్షత్రాన్ని జాతకానికి పునాదిగా తీసుకుంటారు. వ్యక్తిగత జాతకంలోని గ్రహ స్థితులు, దశలను బట్టి ఫలితాల్లో అప్పుడప్పుడు స్వల్ప మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంటుంది. 2026లో కుంభ రాశి వారికి ఏలినాటి శని ప్రభావం తగ్గుముఖం పట్టడం, గురు గ్రహ అనుకూలత వల్ల ఈ నెల చాలా కీలకమైన మార్పులకు వేదిక కానుంది.కుజుడు అధిపతిగా ఉండే ఈ నక్షత్రం వారికి మే నెల విజయాలను అందిస్తోంది. కార్యాలయంలో మీ నాయకత్వ లక్షణాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. క్లిష్టమైన ప్రాజెక్టులను చాకచక్యంగా పూర్తి చేస్తారు. వ్యాపారస్తులకు మే 15 తర్వాత కొత్త కాంట్రాక్టులు దక్కే అవకాశం ఉంది. రియల్ ఎస్టేట్, టెక్నాలజీ రంగాల్లో ఉన్నవారికి ఈ నెల అత్యంత లాభదాయకంగా ఉంటుంది. ఆదాయం బాగుంటుంది కానీ ఖర్చులు కూడా అదే స్థాయిలో ఉంటాయి. ముఖ్యంగా గృహోపకరణాలు లేదా వాహన మరమ్మతుల కోసం డబ్బు వెచ్చించాల్సి రావచ్చు.దీర్ఘకాలిక పెట్టుబడులకు ఈ నెల అనుకూలం. సోదరులతో ఉన్న ఆస్తి వివాదాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. ముఖ్యంగా రక్తం లేదా కండరాలకు సంబంధించిన చిన్నపాటి ఇబ్బందులు తలెత్తుతాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మంచిది. మంగళవారం సుబ్రహ్మణ్య స్వామిని పూజించడం, 'కార్తికేయ అష్టకం' పఠించడం వల్ల అడ్డంకులు తొలగుతాయి.శతభిషం నక్షత్రంరాహువు అధిపతిగా ఉండే ఈ నక్షత్రం వారికి మే నెల మంచి విజ్ఞానాన్ని అందిస్తోంది. వృత్తిపరంగా కొన్ని ఆకస్మిక మార్పులు సంభవిస్తాయి. మీరు ఊహించని విధంగా కొత్త బాధ్యతలు చేపట్టాల్సి రావచ్చు. పరిశోధన, వైద్యం, విదేశీ వాణిజ్య రంగాల్లో ఉన్నవారికి ఈ నెల అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది. మీ ఐడియాలకు పై అధికారుల నుండి ప్రశంసలు అందుతాయి. మే ద్వితీయార్థంలో ఆకస్మిక ధనలాభం కలిగే సూచనలు కనపడుతున్నాయి. గతంలో నిలిచిపోయిన సొమ్ము చేతికి అందుతుంది. షేర్ మార్కెట్ లేదా రిస్క్ ఉన్న పెట్టుబడుల విషయంలో ఇతరుల మాటలు విని తొందరపడవద్దు. ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.
ఆధ్యాత్మిక యాత్రలు లేదా దూర ప్రయాణాలు చేస్తారు. కుటుంబ సభ్యుల మధ్య ఉన్న మనస్పర్థలు తొలగిపోతాయి. జీర్ణక్రియ సంబంధిత సమస్యలు రావచ్చు.. ఆహార నియమాలు పాటించండి. శనివారం రోజు శివాలయంలో నువ్వుల నూనెతో దీపం వెలిగించడం, 'రాహు కాలం'లో దుర్గాదేవిని పూజించడం వల్ల శుభ ఫలితాలు కలుగుతాయి. శతభిషం నక్షత్రంలో రాహువు సంచరిస్తుండటం వల్ల ఈ నక్షత్రం వారికి మేధోశక్తి పెరుగుతుంది కానీ కొన్నిసార్లు మానసిక గందరగోళం కలగొచ్చు. నిర్ణయాలు తీసుకునే ముందు పెద్దల సలహా తీసుకోవడం ఉత్తమం.

## ఆకస్మిక ధనలాభం ఉంది. హనుమాన్ చాలీసా చదవండి

పరాభవ నామ సంవత్సరం,వైశాఖ శుద్ధ తదియనక్షత్రం: మృగశిరవర్జ్యం: సాయ ంత్రం6.57 గంటల నుంచి రాత్రి 8.23 గంటల వరకురాహుకాలం: మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 4.30 గంటల వరకువ ంగళవారం రోజు కుజుడు, హనుమంతుని ఆరాధనకు అత్యంత ప్రశస్తమైన రోజు.
మేష రాశిఈ రోజు మీకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. వృత్తి పరంగా ఒత్తిడి ఉన్నప్పటికీ, పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. ఆర్థిక లావాదేవీల విషయంలో జాగ్రత్త అవసరం. అనవసర వాదోపవాదాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. హనుమాన్ చాలీసా ప ఠించండి.వ్యాపారస్తులకు నూతన అవకాశాలు లభిస్తాయి. ఆదాయం మెరుగుపడుతుంది. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు. ముఖ్యమైన పనుల్లో జీవిత భాగస్వామి సలహాలు మీకు బాగా



కలిసి వస్తాయి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. సుబ్రహ్మణ్య స్వామికి దీపం వెలిగించండి.
మిథున రాశిమీ పనితీరుకు అధికారుల నుండి ప్రశంసలు లభిస్తాయి. గతంలో ఉన్న సమస్యలు ఈ రోజు పరిష్కారమవుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. సంతానం విషయంలో శుభవార్తలు వింటారు. ఇతరులకు సాయం చేసే అవకాశం లభిస్తుంది. విష్ణు సహస్రనామ పారాయ ణం చేయండి.కర్కాటక రాశిఆర్థిక పరంగా కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. ప్రయాణాల సమయంలో అప్రమత్తంగా ఉండాలి. బంధువులతో చిన్నపాటి మనస్పర్థలు వచ్చే సూచనలు ఉన్నాయి. సహనంతో వ్యవహరించడం వల్ల పరిస్థితులు అదుపులోకి వస్తాయి. చంద్రునికి అర్ఘ్యం ఇవ్వండి లేదా శివుని పూజించండి.ధైర్యంతో తీసుకునే నిర్ణయాలు సత్ఫలితాలను ఇస్తాయి. ఆస్తికి సం

# 24 నుంచి గంగాభవాని అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**సిద్ధవటం,ఏప్రిల్ 21 :**కడప-చెన్నై జాతీయ రహదారి మాధవరం-1గ్రామపంచాయతీ బంగారుపేటలో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారి 34 వ. వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు ఈ నెల 24,25,26 తేదీలలో ఘనంగా నిర్వహించను న్నట్లు ఆలయ ఫ్యామిలీ ట్రస్ట్ అధ్యక్షులు మాడా పెద్ద సుబ్బరాయుడు,రామకృష్ణ లు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 24 శుక్రవారం ఉదయం 8 గంటల నుండి గణపతి పూజ, స్వస్తివాచనము-మాతృకాపూజ ఆచార్యాది ఋత్విక్ వరణము, రక్షాబంధనము- పంచగవ్య ప్రాశనము - నవగ్రహ - వాస్తు - సర్వతోభద్ర మండల ఆరాధనలు- అష్టోత్తర శత కలశాభిషేకం-అర్చన - మంగళహారతి- మంత్ర పుష్పం.మద్యాహ్నం 3 గంటలకు అమ్మ వారికి అత్యంత ప్రీతికరమైన పూజ 'లక్ష కుంకుమార్చన' (పుణ్య స్త్రీ వ్రతం), అనంతరం పూజలో పాల్గొన్న పుణ్యస్త్రీలందరికి అమ్మవారి ప్రసాదంగా మంగళప్రదమైన గాజులు, పసుపు కుంకుమలు



అందజేయబడును.ఏప్రిల్ 25 శనివారం ఉదయం 6-00 గంటల నుండి గణపతి హోమం రుద్రస్వాహాకార హోమం-లక్ష్మీసహస్రనామ హోమము- వాస్తు,సర్వతోభద్ర మండల హోమములు- శ్రీసూక్త -సరస్వతీ అష్టోత్తర శతనా మహోమం దుర్గా- మహోమం దుర్గా సరస్వతీ సూక్త హోమము లు - నవగ్రహ చండీహోమము - దేవి సూక్త హోమము -శాంతి హోమము-దిగ్బలి కూష్మాండ బలి ప్రధానము.ఉదయం 8 గంటల నుండి 9 గంటల లోపు "మహాపూర్ణాహుతి" - కుంభాజల ప్రోక్షణం-మంగళహారతి-మంత్రపుష్పం-మహదాశీర్వచనము.మధ్యాహ్నం 12 గంటల నుండి "అన్నదాన మహోత్సవము"సాయంత్రం 5-00 గంటల నుండి అమ్మవారి "గ్రామోత్సవము"ఏప్రిల్ 26 ఆదివారం ఉదయం 8 గంటలకు నుండి "బోణాల తిరుణాల" (భక్తుల మొక్కుబడుల చెల్లింపులు ఉంటాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ప్రభుత్వ పన్నులు అన్నీ కడుతున్న సంచార జాతుల జీవితం - ప్రభుత్వ దోపిడీ - అర్ధిక అసమానతలు - అభివృద్ధిలో మా వాటా , కోట ఏదీ ...

**అడిగితే అవమానాలు , దౌర్జన్యాలు.**
**డాక్టర్ గోరంట్ల శ్రీనివాస్ , రాష్ట్ర సంచార జాతుల అభివృద్ధి మండలి అధ్యక్షులు, , ఆంధ్రప్రదేశ్**

**జిల్లా జగయ్యపేట్ట నియోజకవర్గం ఏప్రిల్ 21**
జగయ్యపేట్ట మండలం చిల్లకాల్లు గ్రామంలో ని ఈరోజు న ఒక పత్రిక ప్రకటనలో తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచార జాతుల అభివృద్ధి మండలకి రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ

1. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పే నాయకులు సంచార జాతుల సమశ్యలను ఎందుకు పరిష్కరించట్లేదు . కనీస అవసరాలు ఎందుకు కల్పించట్లేదు.
2. సంచార జాతులు కూడా అందరిలాగే తినే తిండి , కట్టుకునే బట్ట మరియు అన్ని కొనుగోళ్లలో ప్రభుత్వ పన్నులు కడుతున్నారు
3. అభివృద్ధి చెందిన కుటుంబాలు , కులాల కోసం, మద్దతుగా




ప్రభుత్వాలు జాతీయ రహదారులు , విమానాశ్రయాలు , పార్కులు , రాజధాని , కాలేజీ లు ( ఐఐటీ , ఐఐఎం ), విదేశీ చదువులకు సహాయాలు మరియు ప్రభుత్వం పలు పథకాలు , లాంటి చాలా విషయాలలో ప్రభుత్వము వేల , లక్షల కొట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేస్తుంది . పేద సంచార జాతులకు ఇవి అన్ని ఉపయోగం లేవు . అన్నీ పన్నులు కడుతున్న సంచార జాతులకు వాటా ఏదీ , కనీస అవసరాలు ఎందుకు కల్పించట్లేదు

4. పేదలు , బలహీన వర్గాలైన సంచార జాతులనే లక్ష్యంగా చేసుకుని, వారిని మరింత దారిద్ర్యంలోకి నెట్టడం. ఆర్థిక , సమాజిక అసమానతలను పెంచి, దీర్ఘకాలికంగా వెనుకబడేలా చెయడమే ప్రభుత్వ లక్ష్యం మన ప్రభుత్వాలు అమలు చేసే ప్రణాళికబద్ధ అభివృద్ధి బడా బూర్జువా, అభివృద్ధి చెందిన కుటుంబాలు , కులాల , వర్గాల పురోగతికి తోడ్పడుతుంది తప్ప నిరుపేద సంచార జాతుల ప్రజల మౌలిక సమస్యలను పరిష్కారానికి ఉపయోగ పడలేదన్నది ఆవేదన.రాష్ట్ర సంచార జాతుల నాయకుడిగా ఆవేదనతో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నా . తెలిపినారు

# తంబళ్లపల్లె లో జేఎస్ జేబీ సెంట్రల్ టీం ఉపాధి పనుల పరిశీలన

**తంబళ్లపల్లె ఏప్రిల్ 21 :**తంబళ్లపల్లె మండలంలో మంగళవారం జేఎస్ జేపీ సెంట్రల్ టీం మండలంలో ఎన్ ఆర్ జి ఎస్ లో జరిగిన ఉపాధి హామీ కరువు పనులు క్షేత్రస్థాయిలో పర్యటించి క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఉదయం సెంట్రల్ టీం నోడల్ ఆఫీసర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కొటాల, గోపి దీన్నే, తంబళ్లపల్లె, పంచాలమర్రి, రేణుమాకులపల్లి పంచాయతీలలో సెంట్రల్ టీం ఎంపిక చేసిన 8 ఉపాధి హామీ కరువు పనులు ఫారంపాండ్లు, చెక్ డ్యాములు, జల శక్తి అభియాన్ అక్షాంశాలు, రేఖాంశాలు పూర్తిస్థాయిలో పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ అరుణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా జరిగిన 33 వేల ఉపాధి హామీ కరువు పనులలో ఒక్క శాతం 331



పనులను తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. జరిగిన పనులలో అక్షాంశాలు, రేఖాంశాలు, నాణ్యత లను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా మంగళవారం పెద్దమండెం, తంబళ్లపల్లె మండలాలలో క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించామని తెలిపారు. తంబళ్లపల్లెలో జరిగిన ఉపాధి హామీ పనులు నాణ్యత తో పాటు భవిష్యత్తులో నీటి సంరక్షణ కు ఉపయోగకరంగా ఉండడం హర్షనీయమన్నారు. ఆయన వెంట జిల్లా జిఏఎస్ నాగరాజు, ఈసీ మహేష్ బాబు, క్లస్టర్ టి ఏ బావాజీ, టి ఏ లు బాలగంగాధర్, పుష్పకుమారి, భూదేవి, సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, నాయక్, వేమ నారాయణ, తదితరులు ఉన్నారు.

# జనగణన స్వయం నమోదు అందరికీ ఆమోదయోగ్యం ఏవో థామస్ రాజా

**తంబళ్లపల్లె ఏప్రిల్ 21 :** 20 27 జనగణన స్వీయ నమోదు కార్యక్రమం అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని ఏవో థామస్ రాజా పిలుపునిచ్చారు. మంగళవారం కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తంబళ్లపల్లె స్వర్ణ గ్రామం జనగణన స్వీయ నమోదు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ జనగణన స్వీయ నమోదు ద్వారా ఖచ్చితమైన సమాచారం, గోప్యత, సమయం ఆదా, పూర్తి నియంత్రణ, సులభతరం అవుతుందని తెలిపారు. మొబైల్ లేదా లాప్టాప్ ద్వారా పూర్తి సమాచారాన్ని ఇవ్వాల్సి ఉంటుందన్నారు. జనగణన సమాచారాన్ని అందించి రిఫరెన్స్ నెంబర్ పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరూ 20 27 జనగణన స్వీయ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మారుతీ కుమార్,వీఆర్వో వెంకటరమణ,సిసిలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి ఐకెపి అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, వివో సభ్యులు, మహిళా సంఘాలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.



# కొత్తచెరువు వద్ద డంపింగ్ యార్డ్ కు స్థల పరిశీలన

**తంబళ్లపల్లె ఏప్రిల్ 21 ;**తంబళ్లపల్లె నియోజకవర్గం కేంద్రంలో డంపింగ్ యార్డ్ సమస్యతో వారం రోజులుగా చెత్త పేరుకుపోయినట్లు దినపత్రికల్లో వార్తా ప్రచురితమైనది. దీనిపై స్పందించిన అధికారులు మల్లయ్య కొండ కింద శివపురం రోడ్డు కొత్తచెరువు సమీపంలోని ప్రభుత్వ భూమిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఉదయం కార్యదర్శి శ్రీనివాసరావు కొత్తచెరువు డంపింగ్ యార్డ్ ప్రదేశాన్ని పరిశీలించి తాత్కాలికంగా తంబళ్లపల్లె నియోజకవర్గం కేంద్రంలో చెత్త పూర్తిగా తొలగించామన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు శాశ్వత చెత్త తరలింపుకు డంపింగ్ యార్డ్ స్థలం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆయన వెంట పద్మావతి,పంచాయతీ భాస్కర్, వీఆర్ఏ ప్రసాద్ తదితరులు ఉన్నారు.




# రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి త్రీవ గాయాలు.



**పుంగనూరు,ఏప్రిల్,21 :**
పుంగనూరు మండలం గాంధీపురం సమీపంలో 42వ జాతీయ రహదారిలో మంగళవారం ఉదయం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో పెద్దపంజాని మండలం వీరప్పల్లి గ్రామానికి చెందిన శివకుమార్, 27 సం,లు కుదవ పల్లి గ్రామానికి చెందిన ఆంజప్ప 45 సం,లు త్రీవంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు 108 కు సమాచారం తెలిపి గాయపడ్డ వారిని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించి పోలీసులకు సమాచారం అందించారు.

# గ్లోకోమా లక్షణాలు ఇవే.. ముందుగా స్పందించకపోతే శాశ్వత అంధత్వం వచ్చే అవకాశం..

గ్లోకోమా ప్రపంచవ్యాప్తంగా శాశ్వత అంధత్వానికి ప్రధాన కారణాలలో ఒకటిగా నిలుస్తోంది. ప్రపంచంలో 80 మిలియన్లకు పైగా ప్రజలను ఇది ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా భారతదేశంలో గ్లోకోమా రోగులలో దాదాపు 90 శాతం మందికి ఇది ఉన్నట్లు కూడా



తెలియకపోవడం ఆందోళనకర విషయంగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం దృష్టి లోపాలలో దాదాపు 80 శాతం వరకు సరైన సమయంలో గుర్తిస్తే నివారించవచ్చు లేదా చికిత్స చేయవచ్చు. కానీ లక్షణాలు ఎక్కువగా కనిపించకపోవడం వల్ల చాలామంది తీవ్రమైన దృష్టి నష్టం జరిగిన తర్వాతే వైద్యులను సంప్రదిస్తున్నారు. గ్లోకోమా ఒకే ఒక్క వ్యాధి కాదు. ఇది కళ్లలోని ఆప్టిక్ నర్వ్‌ను (కంటి నుండి మెదడుకు సమాచారాన్ని పంపించే నాడి) ప్రభావితం చేసే వ్యాధుల సమూహం. సాధారణంగా కంటి లోపల ఒత్తిడి పెరగడం లేదా నాడికి సరైన రక్తప్రసరణ లేకపోవడం వల్ల ఈ నాడి క్రమంగా దెబ్బతింటుంది. వయస్సు పెరగడం ఒక ముఖ్యమైన ప్రమాద కారకం అయినప్పటికీ, శిశువులు, పిల్లలు, యువతలో కూడా ఈ వ్యాధి కనిపించే అవకాశం ఉంది.మసక దృష్టి..గ్లోకోమా ప్రారంభ దశలో కనిపించే ముఖ్య హెచ్చరికలలో ఒకటి మసక దృష్టి. కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల స్పష్టంగా కనిపించకుండా ఉండటం జరుగుతుంది. విశ్రాంతి తీసుకున్నా లేదా కళ్లద్దాలు మార్చుకున్నా మసక దృష్టి తగ్గకపోతే, వెంటనే కంటి నిపుణుడిని సంప్రదించడం అవసరం. ఇంకో ముఖ్య లక్షణం కాంతుల చుట్టూ వలయాలు కనిపించడం.ముఖ్యంగా రాత్రి సమయంలో లైట్ల చుట్టూ హాలోస్ కనిపించడం గ్లోకోమాకు సంకేతంగా భావించాలి. ఇది కంటి ఒత్తిడిలో మార్పులను సూచిస్తుంది, డ్రైవింగ్ వంటి పనుల్లో ఇబ్బందులను కలిగిస్తుంది. తలనొప్పులు కూడా గ్లోకోమాతో సంబంధం ఉండే అవకాశాలు ఉంటాయి. కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల తరచుగా తలనొప్పి వస్తుంది. ఈ నొప్పి కొన్నిసార్లు స్వల్పంగా ఉండొచ్చు, కానీ కాలక్రమేణా తీవ్రంగా మారుతుంది.టన్నెల్ విజన్ మార్పు..తలనొప్పితో పాటు దృష్టి మార్పులు లేదా కంటి అసౌకర్యం ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. కొన్ని రకాల గ్లోకోమాలో, ముఖ్యంగా యాంగిల్-క్లోజర్ గ్లోకోమాలో, కంటి నొప్పి తీవ్రంగా ఉంటుంది. ఇది గుచ్చినట్లుగా లేదా మంటగా అనిపిస్తుంది. ఇలాంటి తీవ్రమైన నొప్పి ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవడం అత్యవసరం. వ్యాధి ముందుకు సాగుతున్న కొద్దీ పక్కదృష్టి తగ్గిపోవడం కూడా గమనిస్తారు. దీనిని టన్నెల్ విజన్ అని పిలుస్తారు. దృష్టి పరిధి క్రమంగా కుచించుకుపోతూ చివరికి పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.వైద్య పరీక్షలు చేయించుకోవాలి..40 సంవత్సరాల పైబడినవారు, డయాబెటిస్ ఉన్నవారు, అధిక మైయోపియా ఉన్నవారు లేదా కుటుంబంలో గ్లోకోమా చరిత్ర ఉన్నవారు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి. కంటి ఒత్తిడి కొలత, ఆప్టిక్ నర్వ్ పరీక్షలు వంటి సమగ్ర పరీక్షలు చేయించడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. త్వరగా గుర్తించడం ద్వారా చూపును కాపాడుకోవడం సాధ్యమవుతుంది. భారతదేశంలో అంధత్వాన్ని తగ్గించడానికి సమగ్ర చర్యలు అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో కంటి పరీక్షలను అందు బాటులోకి తీసుకురావడం, కంటి వైద్య శిబిరాలు, మొబైల్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం ముఖ్యం.అలాగే కటారాక్ట్, గ్లోకోమా, డయాబెటిక్ రెటినోపతి వంటి వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి. తక్కువ ఖర్చుతో చికిత్సలు, కళ్లద్దాలు వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజల కంటి ఆరోగ్యాన్ని రక్షించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# 2 వారాల పాటు ఈ గింజలను తినండి.. శరీరంలో ఎన్నో మార్పులు వస్తాయి..



చిన్నగా కనిపించే ఒక సూపర్ ఫుడ్ శరీరంలో కేవలం రెండు వారాల్లో మార్పులు తీసుకురాగలదా? అవును, అది చియా గింజల వల్ల సాధ్యమే. పోషక విలువలతో నిండిన ఈ గింజల్లో ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. పరిమాణంలో చిన్నవైనా, ప్రతిరోజూ తీసుకుంటే ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపిస్తాయి. నిపుణుల ప్రకారం, రోజూ ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను 14 రోజుల పాటు తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా శక్తి స్థాయిలు పెరగడం, హృదయ ఆరోగ్యం మెరుగుపడడం వంటి ప్రయోజనాలు పొందవచ్చు. వీటిలో ఉన్న అధిక ఫైబర్ గట్ (జీర్ణ వ్యవస్థ)లో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడుతుంది. అలాగే నీటిని ఎక్కువగా శోషించుకునే గుణం ఉండటం వల్ల ఎక్కువసేపు ఆకలి లేకుండా ఉంచి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది.జీర్ణక్రియ మెరుగుపడేందుకు..అలాగే జీర్ణక్రియ మెరుగుదల విషయంలో చియా గింజలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇవి ద్రవ్యంలో కరిగే ఫైబర్‌ను అధికంగా కలిగి ఉండటం వల్ల నీటిని పీల్చుకుని జెల్ రూపంలో మారుతాయి. దీంతో మలబద్ధకం తగ్గి, క్రమబద్ధమైన విసర్జనకు సహాయపడుతుంది. అంతేకాకుండా, గట్‌లోని మంచి బ్యాక్టీరియాకు పోషణను అందించి జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తాయి. అదేవిధంగా హృదయ ఆరోగ్యానికి కూడా చియా గింజలు మేలు చేస్తాయి. వీటిలో ఉన్న ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ద్రవ్యంలో కరిగే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు కలిసి చెడు కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్) స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుంది.షుగర్ లెవల్స్ తగ్గేందుకు..రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా ఇవి కీలకంగా పనిచేస్తాయి. చియా గింజలలోని ద్రవ్యంలో కరిగే ఫైబర్ జీర్ణక్రియను నెమ్మది చేస్తుంది. దీంతో కార్బోహైడ్రేట్ల శోషణ ఆలస్యమై, భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ ఒక్కసారిగా పెరగకుండా అడ్డుకుంటుంది. ఇక చియా గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం తీసుకోవడం ఉత్తమం. రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను నీరు లేదా పాలతో కలిపి తీసుకుంటే, వాటి పూర్తి పోషక ప్రయోజనాలను పొందవచ్చునని నిపుణులు సూచిస్తున్నారు.

# పగటి నిద్ర వల్ల వచ్చే ప్రయోజనాలు తెలిస్తే.. రాత్రి పూట అస్సలు నిద్రపోరు

నిద్ర అనేది మనుషుల చాలా అవసరమైన విశ్రాంతి స్థితి. ఇది మన శారీరక, మానసిక ఆరోగ్యానికి చాలా ముఖ్యం. నిద్రలో మన శరీరం, మెదడు పునరుజ్జీవనం పొందుతాయి. ఇది మన జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.అయితే చాలావ ంది పగటి పూట నిద్రిస్తే, ఆరోగ్యానికి మంచిది కాదని చెబుతుంటారు. కానీ వైద్యులు మాత్రం పగటి పూట నిద్ర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తోందని చెబుతున్నారు. పగటి పూట నిద్రించడం వల్ల వచ్చే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం

**ప్రయోజనాలు :** మెదడు పనితీరు మెరుగుపడుతుంది పగటిపూట కొద్దిసేపు నిద్రపోతే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. పగటిపూట నిద్రపోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది, గుండె జబ్బులు



వచ్చే ప్రమాదం తగ్గుతుంది.మధ్యాహ్నం కాసేపు నిద్రపోతే శరీరం, మనస్సు రిఫ్రెష్ అవుతాయి. కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి.

**నష్టాలు :** పగటిపూట ఎక్కువసేపు నిద్రపోతే రాత్రి నిద్ర పట్టకపోవచ్చు. పగటిపూట అతిగా నిద్రపోవడం వల్ల మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉంది.పగటిపూట నిద్రపోవడం వల్ల పనిపై శ్రద్ధ తగ్గుతుంది. మధుమేహం వచ్చే ప్రమాదం: నిత్యం పగటిపూట నిద్రించేవారిలో మధుమేహం వచ్చే అవకాశం ఉంది.

**ఎంతసేపు నిద్రించాలి?**

పగటిపూట 20-30 నిమిషాలు నిద్రపోవడం మంచిది. ఎక్కువసేపు నిద్రపోతే రాత్రి నిద్రకు ఆటంకం కలుగుతుంది. ఎప్పుడు నిద్రపోవాలి? మధ్యాహ్నం 1-3 గంటల మధ్య నిద్రపోవడం మంచిది.

**ఎవరు నిద్రపోకూడదు?**

రాత్రిపూట నిద్రలేమి సమస్య ఉన్నవారు నిద్రలేమి సమస్య ఉన్నవారు రాత్రిపూట షిఫ్టుల్లో పనిచేసేవారు గమనిక: పగటిపూట నిద్ర గురించి మీకు ఏమైనా సందేహాలు ఉంటే, వైద్యులను సంప్రదించడం మంచిది.

# జీవితంలో విజయం సాధించడానికి ఈ 7 విషయాలు గుర్తించుకోండి..

ఆచార్య చాణక్యుడు తన 'చాణక్య నీతి'లో మానవ జీవితానికి సంబంధించిన అనేక ముఖ్యమైన విషయాలను ప్రస్తావించాడు. వీటిని మనం అనుసరించి మన జీవితాల్లో కూడా విజయం సాధించవచ్చు.ఆచార్య చాణ క్యుడు తన 'చాణక్య నీతి'లో మానవ జీవితా నికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయా లను ప్రస్తావించాడు. అవి ఇప్పటికీ మానవ జీవితానికి వర్తిస్తాయి. మనం చాణక్య నీతి సూత్రాలను పాటిస్తే మన జీవితాల్లో కూడా విజయం సాధించవచ్చు. చాణక్య నీతి జీవితంలోని ప్రతి అంశం గురించి లోతుగా వివరించింది.ఆచార్య చాణక్యుడి ప్రకారం, ంవిజయం సాధించడానికి కష్టపడి పని చేస్తే సరిపోదు,కానీ కొన్ని ముఖ్యమైన లక్ష ణాలను కలిగి ఉండటం కూడా అవసరం.చా ణక్య నీతి ప్రకారం, జీవితంలో విజయం సాధి ంచడానికి ఈ 7 విషయాలను అనుసరించండి.



**1) సంకల్పం**

చాణక్యుడి ప్రకారం, బలమైన ప్రణాళిక, స్పష్టమైన లక్ష్యం లేకుండా జీవితంలో విజయం సాధించడం కష్టం.

**2) శ్రమ, అంకితభావం**

కృషి, అంకితభావం విజయానికి కీలకం. చాణక్యుడి ప్రకారం, కలలు కనడం మాత్రమే సరిపోదు, కానీ ఆ కలను వాస్తవంగా మార్చడానికి నిరంతరం కృషి చేయడం అవసరం.

**3) జ్ఞానం, విద్య**

చాణక్యుడు జ్ఞానం గొప్ప సంపద అని నమ్మాడు. ఒక వ్యక్తి తన సామర్థ్యాలను, జ్ఞానాన్ని పెంచుకోవడానికి ఎల్లప్పుడూ నిరంతర ప్రయత్నాలు చేయాలి. విద్య, శిక్షణ ద్వారా, ఎవరైనా తన పరిస్థితిని మార్చుకోవచ్చు, తన జీవితానికి కొత్త దిశానిర్దేశం చేయవచ్చు.

**4. సరైన మార్గదర్శకత్వం**

చాణక్యుడి ప్రకారం, విజయం సాధించడానికి సరైన మార్గదర్శకత్వం, సలహా తీసుకోవడం కూడా చాలా అవసరం. ,

**5. ఓర్పు , విశ్వాసం**

విజయానికి సమయం పడుతుంది. కాబట్టి, ఓపిక, నమ్మకం చాలా అవసరం. చాణక్య సూత్రం ప్రకారం, వైఫల్యానికి భయపడకూడదు. వాటిని నేర్చుకునే అవకాశాలుగా తీసుకోవాలి.

**6. సమయ నిర్వహణ**

సమయాన్ని సరిగ్గా వినియోగించడం విజయానికి కీలకం. చాణక్యుడు.. సమయం విలువను వివరిస్తూ, సమయాన్ని వృధా చేయడం వల్ల విజయ అవకాశాలు తగ్గు తాయని చెప్పాడు.

**7. నీతి, సమగ్రత**

చాణక్యుడు నిజాయితీ ప్రాముఖ్యతను వివరించాడు. విజయవంతమైన వ్యక్తి దీర్ఘకాలం విజయం సాధించాలంటే నైతిక విలువలతో నిజాయితీగా ఉండాలి.

# కొలెస్ట్రాల్ పెరిగితే చర్మంపై కనిపించే డేంజర్ సంకేతాలు ఇవే.. చెక్ చేసుకోండి!

మన శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే, అది కేవలం గుండె జబ్బులకే కాదు, చర్మ సమస్యలకు కూడా దారితీస్తుందని మీకు తెలుసా? అవును, మీరు విన్నది నిజమే! అధిక కొలెస్ట్రాల్ చర్మంపై వివిధ రూపాల్లో తన ఉనికిని చాటుకుంటుంది. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా, మనం కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. మరి, ఆ సంకేతాలు ఏమిటో, వాటిని ఎలా గుర్తించాలో తెలుసుకుందామా?

**కొలెస్ట్రాల్ అంటే ఏమిటి?** కొలెస్ట్రాల్ అనేది మన శరీరంలో ఉండే ఒక రకమైన కొవ్వు పదార్థం. ఇది కణాల నిర్మాణానికి, హార్మోన్ల ఉత్పత్తికి అవసరం. అయితే, కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే, అది రక్తనాళాల్లో పేరుకుపోయి, రక్తప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. ఈ ప్రభావం చర్మంపై కూడా కనిపిస్తుంది.

**కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు చర్మంపై కనిపించే సంకేతాలు:** జాంథోమాస్ : కొలెస్ట్రాల్ చర్మం కింద పేరుకుపోయినప్పుడు ఏర్పడే చిన్న, పసుపు రంగు గడ్డలు. ఇవి కనురెప్పలు, మోచేతులు, మోకాళ్లు, చేతులు, పాదాలు మరియు పిరుదులపై ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి నొప్పి లేకుండా ఉంటాయి,కానీ కొలెస్ట్రాల్ స్థాయి లు చాలా ఎక్కువగా ఉన్నాయని సూచిస్తాయి.

**జాంథెలాస్మా :** ఇది కనురెప్పలపై ఏర్పడే పసుపు రంగు మచ్చలు. ఇవి కొవ్వు పేరుకుపోవడం వల్ల ఏర్పడతాయి. ఇవి నొప్పిలేకుండా ఉంటాయి, కానీ కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తాయి.



**సోరియాసిస్ :** సోరియాసిస్ అనేది చర్మంపై ఎర్రటి, పొలుసుల మచ్చలు ఏర్పడే ఒక చర్మ వ్యాధి. అధిక కొలెస్ట్రాల్ సోరియాసిస్ తీవ్రతను పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అంటే, కొలెస్ట్రాల్ పెరిగితే, సోరియాసిస్ మరింత బాధ పెడుతుంది. చర్మం మంట, దురదతో ఇబ్బంది పెడుతుంది.

**ఎక్జిమా :** ఎక్జిమా అనేది చర్మంపై దురద, ఎరుపు మరియు పొడిబారడానికి కారణమయ్యే మరొక చర్మ సమస్య. కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినప్పుడు ఎక్జిమా మరింత తీవ్రమవుతుంది. చర్మం పొరలు ఊడిపోవడం, దురద భరించలేనంతగా ఉండటం జరుగుతుంది.

**చర్మం రంగు మారడం:** కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నప్పుడు చర్మం పసుపు రంగులోకి మారవచ్చు. ముఖ్యంగా అరచేతులు, అరికాళ్ల లో ఈ మార్పును గమనించవచ్చు. దీనికి కారణం అధిక కొలెస్ట్రాల్ రక్తప్రసరణను దెబ్బతీయడమే.

**నెయిల్ బెడ్స్‌లో మార్పులు :** గోళ్ల కింద ఉండే చర్మం రంగు మారడం, గోళ్లు పెళుసుబారడం లేదా గీతలు పడటం వంటివి కూడా కొలెస్ట్రాల్ పెరగడానికి సంకేతాలు కావచ్చు. గోళ్ల అంద విహీనంగా మారతాయి. చర్మంపై పుండ్లు ఏర్పడవచ్చు. ఇవి త్వరగా మానవు మరియు మళ్లీ మళ్లీ వస్తూ ఉంటాయి.

**జుట్టు రాలడం :** అధిక కొలెస్ట్రాల్ జుట్టు రాలడానికి కూడా కారణమవుతుంది. జుట్టు పలుచబడటం లేదా ఎక్కువగా రాలడం వంటి సమస్యలు ఉంటే, కొలెస్ట్రాల్ పరీక్ష చేయించుకోవడం మంచిది. అంతే కాకుండా చర్మం సహజ తేమను కోల్పోయి పొడిగా మారుతుంది. ఇది కొలెస్ట్రాల్ పెరగడం వల్ల రక్తప్రసరణ సరిగా జరగకపోవడం వలన జరుగుతుంది.

**కొలెస్ట్రాల్‌ని ఎలా నియంత్రించాలి?** ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చేపలు వంటివి ఎక్కువగా తినాలి. కొవ్వు పదార్థాలు, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్ తగ్గించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించవచ్చు. అధిక బరువు ఉంటే, తగ్గించుకోవడం చాలా ముఖ్యం. ధూమపానం మానేయాలి.ధూమపానం కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్‌ను నిర్లక్ష్యం చేస్తే, అది గుండె జబ్బులు, పక్షవాతం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. చర్మంపై కనిపించే సంకేతాలను గుర్తించి, సకాలంలో వైద్యుడిని సంప్రదించడం ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ సమస్యలకు దూరంగా ఉండవచ్చు.

# కొబ్బరి నూనెలో కొన్ని సహజ పదార్థాలు కలిపి రాస్తే జుట్టు రాలడం ఆగిపోతుంది, ఒత్తుగా పెరుగుతుంది

ప్రతి ఒక్కరి అందంలో కురులు కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా మహిళలు. ప్రతి మహిళ అందమైన,నలుపు,మందపాటి జుట్టు ను కోరుకుంటుంది. అయితే, బిజీ లైఫ్‌స్టైల్, ఒత్తిడి, దుమ్ము, కాలుష్యం కారణం గా జుట్టు మీద ఎక్కువ ప్రభావం ఉంటుంది. జుట్టు రాలిపోవడం, చుండ్రు, దురద, పల్చని వెంట్రుకలు వంటి సమస్యలు ఎదుర్కొంటు న్నారు. ఇక, చాలా మంది మహిళలు ఇంటి చిట్కాల నుంచి మార్కెట్లో దొరికే రకరకాల ప్రొడక్ట్స్ వాడుతుంటారు. అయినా, జుట్టు పెరగక ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్లో దొరికే ప్రొడక్ట్స్‌లో రసాయనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జుట్టును బలహీనపరుస్తాయి. జుట్టు నిర్జీవంగా మారుతుంది. దీంతో జుట్టు రాలిపోతుంది. అందుకే వెంట్రుకలు బాగా పెరగడం కోసం సహజ పద్ధతుల్నే ఫాలో అవ్వాలంటున్నారు నిపుణులు. ఇక, జుట్టు ఆరోగ్యంలో కొబ్బరి నూనె ప్రభావవంతంగా పనిచేస్తుంది. కొబ్బరి నూనెను బాగా అప్లై చేస్తే జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. కొబ్బరి నూనెలో కొన్ని పదార్థాల్ని కలిపి రాస్తే జుట్టు రాలడం ఆగి ఒత్తుగా పెరుగుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఆ పదార్థాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.



**జుట్టుకు కొబ్బరి నూనె చేసే మేలు**

కొబ్బరి నూనెలో సహజ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఈ లక్షణాలు జుట్టు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కొబ్బరి నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఈ లక్షణాలు జుట్టును ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. జుట్టును మృదువుగా చేస్తాయి. కొబ్బరి నూనె జుట్టు మూలాల్ని బలోపేతం చేస్తుంది. జుట్టు రాలడం ఆపి.. బాగా పెరిగేలా సాయపడుతుంది. కొబ్బరి నూనెలో కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి జుట్టుకు తగిన తేమను అందించడమే కాకుండా మెరుపును ఇస్తాయి. కానీ, కొబ్బరి నూనెను కొన్ని సహజ పదార్థాలతో కలిపినప్పుడు జుట్టు పెరుగుదలను మరింత వేగవంతం చేస్తుంది. ఆ సహజ పదార్థాలేంటో తెలుసుకుందాం.

**మెంతులు, కొబ్బరి నూనె**

మెంతులు జుట్టుకు చాలా ప్రభావవంతమైన ఇంటి నివారణ. మెంతుల్లో ఉండే ప్రోటీన్లు, నికోటినిక్ ఆమ్లం జుట్టును బలోపేతం చేస్తాయి. జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి. కొబ్బరి నూనెలో మెంతి గింజల పొడి కలిపి జుట్టు మూలాలకు రాయండి. 30-40 నిమిషాలు అలాగే ఉంచి, తర్వాత తలస్నానం చేయండి. ఇలా చేయడం వల్ల జుట్టు పెరుగుదల వేగవంతం అవుతుంది. అంతేకాకుండా జుట్టుకు మెరుపును ఇస్తుంది.

**ఉసిరి, కొబ్బరి నూనె**

జుట్టు ఆరోగ్యానికి ఉసిరి బెస్ట్ ఆప్షన్ అంటారు నిపుణులు. ఇందులో జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. కొబ్బరి నూనెతో ఉసిరి పొడి కలిపి జుట్టు మూలాలకు రాయండి. ఉసిరి నూనె జుట్టు నల్లగా ఉంచేలా చేస్తుంది.అంతే కాకుండా జుట్టు రాలడాన్ని కంట్రోల్ చేస్తుంది.

**వెల్లుల్లి, కొబ్బరి నూనె**

వెల్లుల్లిలో సల్ఫర్ మూలకం ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు ప్రయోజనకరంగా ఉంటుంది. వెల్లుల్లిని కొద్దిగా నలిపి, కొబ్బరి నూనెతో కలిపి జుట్టు మూలాలకు రాయండి. ఇది జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. అంతేకాకుండా జుట్టును బలంగా మారుస్తుంది. దీంతో జుట్టు రాలడం ఆగిపోతుంది.

**కలబంద, కొబ్బరి నూనె**


కలబందలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి.ఇవి తల దురద,మంట నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. అంతేకాకుండా కలబంద జుట్టు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఇందుకోసం కొబ్బరి నూనెలో కలబంద జెల్ కలిపి జుట్టు రాసుకోవాలి. ఆ తర్వాత తలపై ఓ గంట పాటు అలాగే ఉంచుకోవాలి. ఇలా చేయడం వల్ల జుట్టు బాగా పెరుగుతుంది. అంతేకాకుండా జుట్టు మృదువుగా, మెరిసేలా మారుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు

# థైరాయిడ్‌తో బాధపడుతున్నారా..?

## ఈ ఆహారాలను తినండి.. ఎంతో మేలు జరుగుతుంది..!

మన శరీరంలో ఉన్న గ్రంథుల్లో థైరాయిడ్ గ్రంథి కూడా ఒకటి. ఇది గొంతు మీద సీతాకోక చిలుక ఆకారంలో ఉంటుంది. ఇది అనేక విధులను నిర్వహిస్తుంది. శరీర మెటబాలిజంను, ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తుంది. మన శరీరంలో ఉన్న గ్రంథుల్లో థైరాయిడ్ గ్రంథి కూడా ఒకటి. ఇది గొంతు మీద సీతాకోక చిలుక ఆకారంలో ఉంటుంది. ఇది అనేక విధులను నిర్వహిస్తుంది. శరీర మెటబాలిజంను, ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తుంది. థైరాయిడ్ పనితీరులో అసమతుల్యతలు ఉంటే తద్వారా శరీరం మొత్తంపై ప్రభావం పడుతుంది. మన శరీర మెటబాలిజం, నిర్మాణం, శక్తి స్థాయిలకు అవసరం అయిన అనేక క్రియలను థైరాయిడ్ నిర్వహిస్తుంది. ఈ క్రమంలోనే శరీరంలో థైరాయిడ్ గ్రంథి పనితీరు కొందరికి మందగిస్తుంది. దీంతో థైరాయిడ్ వచ్చిందని అంటారు. శరీరంలో ఐయోడిన్ స్థాయిలు తగ్గితే థైరాయిడ్ సమస్య వస్తుంది. అందుకనే అయోడిన్ ఉన్న ఉప్పును తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది.

**పప్పు దినుసులు, బీన్స్..** పప్పు దినుసులు, బీన్స్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో అయోడిన్ సమృద్ధి గా ఉంటుంది. ఇది థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తుంది. వీటిని రోజువారి ఆహారం లో సలాడ్స్ లేదా సూప్స్‌లో తీసుకోవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. అలాగే మీరు తినే ఆహారంలో అయోడైజ్డ్ ఉప్పు ఉండేలా చూసుకోవాలి. ప్రస్తుతం చాలా వరకు కంపె నీలు అయోడైజ్డ్ ఉప్పును తయారు చేస్తున్నాయి. ఉప్పులో కచ్చితంగా అయోడిన్‌ను కలపాలని ఎప్పటి నుంచో ప్రభుత్వం ఆదేశాలు అమలులో ఉన్నాయి. కనుక అన్ని కంపెనీలు అయోడైజ్డ్ సాల్ట్‌ను మాత్రమే తయారు చేస్తున్నాయి. కాబట్టి మీరు వాడుతున్న ఉప్పు అయోడైజ్డ్ సాల్ట్ అవునా, కాదా.. అన్న విషయాన్ని నిర్ధారించుకుని వాడాలి. అయోడిన్ ఉన్న ఉప్పు వాడితే ఈ పోషక పదార్థ లోపం రాకుండా చూసుకోవచ్చు.





**పాలు, పాల ఉత్పత్తులు..** పాలు, పాల ఉత్పత్తుల్లోనూ అయోడిన్ అధికం గా ఉంటుంది. ముఖ్యంగా చీజ్, పెరుగు, పాల లలో అయోడిన్ ఉంటుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి కావల్సినంత అయోడిన్ లభిస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో అనేక జీవక్రియలు సాఫీగా నిర్వహించబడతాయి. కోడిగుడ్లలోనూ అయోడిన్ అధికంగానే ఉంటుంది. కోడిగుడ్లలో అయోడిన్‌తో పాటు జింక్, సెలీనియం కూడా అధికంగానే ఉంటాయి. ఇవి థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తాయి. కోడిగుడ్లను మీరు రోజూ ఉడకబెట్టి తింటే ఎం తో మేలు జరుగుతుంది.

**చేపలు..** చేపల్లో అనేక పోషక పదార్థాలు ఉంటాయి. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతోపాటు అయోడిన్ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. దీని వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడు తుంది. జీవక్రియలు సరిగ్గా నిర్వహించ బడతాయి. బెర్రీ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా థైరాయిడ్ సమస్య రాకుండా చూసుకోవచ్చు. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీ లు, రాస్ప్ బెర్రీలు ఇందుకు అద్భుతంగా పనిచే స్తాయి. ఈ బెర్రీ పండ్లలో ఉండే యాంటీ ఆక్సి డెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. జీవక్రి యల వేగం పెరుగుతుంది.థైరాయిడ్ వల్ల వచ్చే అనేక సమస్యలను తగ్గించుకోవచ్చు.

# తులసితో మచ్చలు, డార్క్ సర్కిల్స్ లేని ముఖం మీ సొంతం, ఎలా వాడాలో తెలుసా?

హిందూ మతంలో తులసి మొక్కకు గొప్ప ప్రాముఖ్యత ఉంది. తులసి మొక్కను పవిత్రమైనదిగా భావించి.. ఇళ్లల్లో పూజలు నిర్వహిస్తారు. మత విశ్వాసాలు పక్కన పెడితే.. తులసి మొక్క ఆరోగ్య పరంగా ఎంతో విలువైనది. ఆయుర్వేదంలో తులసి మొక్క తో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఆయుర్వే దంలో తులసి ఆకుల్ని విరివిగా వాడతారు. అనేక ఔషధాల్లో తులసి ఆకుల్ని ఉపయోగి స్తారు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే తులసి ఆకులు, చర్మ సౌందర్యానికి కూడా ప్రయోజన కరంగా ఉంటాయి. తులిసి ఆకులతో ముఖ ంపై ఉన్న మచ్చలు, డార్క్ సర్కిల్స్‌ని తగ్గించుకోవచ్చు. ముఖ అందం కోసం తులసి ఆకుల్ని ఎలా వాడాలో ఇక్కడ తెలుసుకుందాం.




**తులసి ఆకులతో చర్మానికి మేలు**

తులసి ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, ఫంగల్, వైరల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి, ఎన్నో ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి. తామర, దద్దుర్లు, చర్మంపై మంట, క్రిమి కాటు వంటి కొన్ని చర్మ వ్యాధులకు తాజా తులసి ఆకులను ఉపయోగించి సులభంగా చికిత్స చేయవచ్చు. తులసి ఆకుల రసాన్ని ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయడం వల్ల వాటి నుంచి రిలీఫ్ లభిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తులసి ఆకులు సహజ అనాల్జేసిక్ లక్షణాలు కలిగి ఉంటాయి. దీంతో.. వాపు, నొప్పిని తగ్గించడంలో సాయపడతాయి. తులసి యాంటీ ఏజింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది.తులసి ఆకుల్ని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం .

**తులసి ఆకుల పేస్ట్**

మచ్చలు, డార్క్ సర్కిల్స్ తగ్గడానికి తులసి ఆకుల పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసుకోవచ్చు. ఇందుకోసం 8 నుంచి10 తులసి ఆకులను తీసుకోండి. వాటిని బాగా కడగాలి. తరువాత దాన్ని గ్రైండ్ చేసి మెత్తని పేస్ట్ లా చేయండి. ఇప్పుడు ఈ పేస్ట్‌ని ముఖం, మెడపై అప్లై చేయండి. అరగంట తర్వాత, ముఖాన్ని నీటితో కడగాలి. ఈ పేస్ట్‌ని మీరు రోజూ ముఖానికి అప్లై చేసుకోవచ్చు. కొన్ని రోజుల తర్వాత మార్పును మీరే చూస్తారు.

**ఎండిన తులసి ఆకుల పేస్ట్**

ముఖానికి ఎండిన తులసి ఆకుల పేస్ట్ కూడా అప్లై చేసుకోవచ్చు. ఇందుకోసం తులసి ఆకులను బాగా కడిగి శుభ్రపర్చి ఎండలో ఎండబెట్టండి. బాగా ఎండిన తరువాత ఈ ఆకులను మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు అందులో తేనె కలిపి ముఖానికి అప్లై చేయాలి. 20-25 నిమిషాల తర్వాత ముఖా న్ని నీటితో కడుక్కోండి. మెరుగైన ఫలితాల కోసం, ఈ పేస్ట్‌ను వారానికి 2-3 సార్లు అప్లై చేయవచ్చు. తేనె చర్మాన్ని తేమగా, హైడ్రేట్ చేయడానికి సహాయపడుతుంది.

**తులసి, పెరుగు ప్యాక్**

మచ్చల్లేని ముఖం కోసం తులసి, పెరుగు ఫేస్ ప్యాక్ కూడా బెస్ట్ ఆప్షన్. ఇందుకోసం ముందుగా తులసి ఆకులను తీసుకుని నీటితో కడిగి.. మెత్తగా రుబ్బుకోవాలి. అందులో 2 చెంచాల పెరుగు కలిపి, ఆపై ముఖానికి అప్లై చేయాలి. ముఖం మీద మచ్చలు ఉంటే, ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుంది. పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది చర్మపు మచ్చలను తొలగించడంలో ప్రభావవంతంగా ఉంటుంది .

**తులసి రసం, బియ్యం పిండి**

ముందుగా తులసి ఆకుల రసం తీసి అందులో బియ్యం పిండి కలపండి. ఇప్పుడు ఈ పేస్ట్‌ని ముఖం మీద అప్లై చేయండి. 20 నిమిషాల తర్వాత, ముఖాన్ని తేలికగా రుద్దండి.ఇది ముఖంపై పేరుకుపోయిన చని పోయిన చర్మ కణాలన్నింటినీ తొలగిస్తుంది.ఆ తర్వాత చర్మం ప్రకాశవంత ంగా కనిపి స్తుంది. బియ్యపు పిండి చర్మం మీద ఉన్న మచ్చలను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. వారానికి రెండు నుంచి మూడు సార్లు ఇలా చేయడం వల్ల మెరుగైన ఫలితాలుంటాయి.

# మధ్య ఓవర్లలో పట్టు కోల్పోయాం: శుభ్‌మన్ గిల్



ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 99 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్.. ముంబై బౌలర్ల ధాటికి కేవలం 100 పరుగులకే చాపచుట్టేసింది. అయితే జట్టు మొత్తం బ్యాటింగ్‌లో విఫలమైనప్పటికీ.. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాత్రం ఈ ఓటమికి బౌలర్లనే బాధ్యులను చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రజెంటేషన్ కార్యక్రమంలో శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. తమ బౌలర్లు మధ్య ఓవర్లలో ధారాళంగా పరుగులు ఇచ్చేశారని అసహనం వ్యక్తం చేశాడు. పిచ్ స్లోగా ఉన్నందున ఇక్కడ 160 నుంచి 170 పరుగులు సరైన స్కోరు అని.. కానీ ముంబైని తక్కువ స్కోరుకు కట్టడి చేయడంలో తమ బౌలర్లు విఫలమయ్యారని గిల్ పేర్కొన్నాడు. సరైన లెంగ్త్‌లో బంతులు వేయకపోవడం వల్లే ముంబై భారీ స్కోరు సాధించిందని ఆయన అభిప్రాయపడ్డాడు. భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు కనీస పోరాట పటిమను కూడా కనబర్చలేదు. ఇన్నింగ్స్ మొదటి బంతికే సాయి సుదర్శన్ ఔట్ కాగా.. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు కూడా క్రీజులో నిలబడలేకపోయారు. ముంబై బౌలర్లు అశ్వని కుమార్ (4/24), మిచెల్ సాంట్నర్,అల్లా ఘజన్‌ఫర్ చెలరేగడంతో గుజరాత్ పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోయింది. చివరకు 100 పరుగులకే ఆలౌట్ అయి ఐపీఎల్ చరిత్రలో తమ జట్టుకు ఉన్న అతిపెద్ద ఓటమి రికార్డును (99 పరుగులు) నమోదు చేసుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్, తిలక్ వర్మ (101లి) వీరోచిత సెంచరీతో 199 పరుగులు చేసింది. నిజానికి గుజరాత్ బౌలర్ కగిసో రబాడ పవర్‌ప్లేలోనే 3 వికెట్లు తీసి ముంబైని దెబ్బతీసినా.. మిడిల్ ఓవర్లలో ఇతర బౌలర్లు తిలక్ వర్మను అడ్డుకోలేకపోయారు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో ముంబై బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోవడంతో గుజరాత్ చేతుల్లోంచి మ్యాచ్ జారిపోయింది. భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు కనీస పోరాట పటిమను కూడా కనబర్చలేదు. ఇన్నింగ్స్ మొదటి బంతికే సాయి సుదర్శన్ ఔట్ కాగా.. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు కూడా క్రీజులో నిలబడలేకపోయారు. ముంబై బౌలర్లు అశ్వని కుమార్ (4/24), మిచెల్ సాంట్నర్,అల్లా ఘజన్‌ఫర్ చెలరేగడంతో గుజరాత్ పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోయింది. చివరకు 100 పరుగులకే ఆలౌట్ అయి ఐపీఎల్ చరిత్రలో తమ జట్టుకు ఉన్న అతిపెద్ద ఓటమి రికార్డును (99 పరుగులు) నమోదు చేసుకుంది. ఈ అద్భుత విజయంతో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి ఎగబాకింది. ఆడిన 6 మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో 4 పాయింట్లు సాధించి నెట్ రన్ రేట్‌ను మెరుగుపరుచుకుంది. మరోవైపు ఈ భారీ ఓటమి వల్ల గుజరాత్ టైటాన్స్ ఆరో స్థానానికి పడిపోయింది. మూడు విజయాలు ఉన్నప్పటికీ.. రన్ రేట్ భారీగా దెబ్బతినడం ఆ జట్టును ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఓటమి ఓ చిన్న అడ్డంకి మాత్రమేనని, రాబోయే మ్యాచుల్లో బలంగా పుంజుకుంటామని శుభ్‌మన్ గిల్ ధీమా వ్యక్తం చేశాడు.

# చాహల్ వద్దు.. కోహ్లీ లాంటోడు కావాలి

**• బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా**

టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌తో తాను డేటింగ్ చేస్తున్నట్లు వచ్చిన వార్తలను బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా కొట్టిపారేసింది. ఇలాంటి వార్తలతో తాను విసిగిపోయానని అసహనం వ్యక్తం చేసింది. కలిసి డిన్నర్ చేసినంత మాత్రాన డేటింగ్ అంటూ ప్రచారాం చేస్తారా? అని మండిపడింది. యుజ్వేంద్ర చాహల్‌తో కలిసి షెఫాలీ బగ్గా ఉన్న వీడియో ఒకటి వైరల్ కావడంతో ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే పుకార్లు వెలువడ్డాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించిన షెఫాలీ బగ్గా.. తనకు చాహల్ వద్దని, కోహ్లీలాంటి అబ్బాయి కావాలని పేర్కొంది. ఇలాంటి చిన్న చూపుతో తాను విసిగిపోయానని పేర్కొంది. వాస్తవం ఏంటో తనకు, తన ఆత్మీయులకు తెలుసు అని పేర్కొంది. తనకు క్రికెటర్లతో డేటింగ్ చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. 'ఇది నా వృత్తి. నా ప్రొఫెషన్, వ్యక్తిగత జీవితాన్ని కలిపే ఉద్దేశం అస్సలు లేదు. అందుకే క్రికెటర్లతో డేటింగ్ చేసే ఆలోచన నాకు లేదు. నాకు విరాట్ కోహ్లీ లాంటి భాగస్వామి కావాలి. అతను ఎంత బిజీగా ఉన్నా అనుష్క పట్ల చూపించే ప్రేమ, అంకితభావం, ఆరాధన నాకు చాలా ఇష్టం. నా భాగస్వామి నాతో ఉన్నప్పుడు పూర్తిగా నాకే సమయం కేటాయించాలి. నాపైనే పూర్తి శ్రద్ధ పెట్టాలి. నా పార్ట్‌నర్‌కు లగ్జరీల కంటే ప్రేమించే మనసు,నన్ను కేర్ చేసే గుణం ఉంటే చాలు. ప్రస్తుతానికి ప్రేమ, పెళ్లి లాంటి విషయాల కంటే నా కెరీర్‌కే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాను. 'అని షెఫాలీ బగ్గా చెప్పుకొచ్చింది. ఐపీఎల్ లాంటి ప్రతిష్టాత్మక టోర్నీలకు యాంకర్‌గా వ్యవహరిస్తున్న షెఫాలీ.. త్వరలో బాలీవుడ్, సౌత్ ఇండియన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాల వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనుంది.






# చిక్కుల్లో యూసఫ్ పఠాన్

మహానగరం ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో జరిగిన ఒక చిన్న వివాదం చిలికి చిలికి గాలివానలా మారి, చివరకు పోలీసు కేసులకు దారితీసింది. టీమ్ ఇండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్ మామ, ఆయన కుమారుడు మరియు మరో బంధువు కలిసి ఒక వ్యక్తిపై, అతని కుటుంబంపై దాడి చేశారనే ఆరోపణలతో ముంబై పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ గొడవ రెండు రోజుల క్రితం ప్రారంభమైంది. ముంబైలో కురిసిన వర్షాలకు రోడ్లపై గుంతల్లో నీరు చేరింది. ఆ దారిలో వెళ్తున్న ఒక కారు, గుంతలోని నీటిని రోడ్డు పక్కన ఉన్న వ్యక్తిపై చిమ్మింది. ఈ చిన్న కారణంతో ఆగ్రహానికి గురైన నిందితులు, కారులో ఉన్న వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా ముదిరి పరస్పర దాడుల వరకు వెళ్లింది. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన బైకుల్లా పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా పోలీసులు పలు కీలక ఆధారాలను సేకరించారు. ఘటనా స్థలంలో ఉన్న సీసీటీవీ కెమెరాల ద్వారా నిందితులను స్పష్టంగా గుర్తించారు. దాడికి ఉపయోగించిన వెదురు కర్రలు, బేస్ బాల్ బ్యాట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 118(2), 115(2), 324, 352, 351(2), మరియు 3(5) కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం ముగ్గురిని అరెస్ట్ చేయగా, ఈ కేసులో మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం. నిందితులను కోర్టులో హాజరుపరిచినప్పుడు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు మరియు సీసీటీవీ ఫుటేజ్ తమ వద్ద బలంగా ఉన్నాయని పోలీసులు కోర్టుకు వివరించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచార పర్వం కొనసాగుతున్న తరుణంలో,ఒక సిట్టింగ్ ఎంపీ అయిన యూసుఫ్ పఠాన్ బంధువులు ఇలాంటి గొడవల్లో అరెస్ట్ కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రత్యర్థి పార్టీలు ఈ అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించే అవకాశం కనిపిస్తోంది. నగరాల్లో పెరుగుతున్న ట్రాఫిక్, ఒత్తిడి వల్ల చిన్న చిన్న కారణాలకే ప్రజలు విచక్షణ కోల్పోయి దాడులకు దిగడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డుపై వెళ్లేటప్పుడు సహనం పాటించకపోతే, అది ఎంతటి వారినైనా చట్టం ముందు నిలబెడుతుందని ఈ ఘటన మరోసారి నిరూపించింది. పోలీసులు పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు భారీ ఎదురుదెబ్బ



ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న యువ బ్యాటర్ ఆయుష్ మాత్ర గాయం కారణంగా ఐపీఎల్ 2026 మొత్తానికి దూరమయ్యాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ అధికారికంగా ధృవీకరించడంతో సీఎస్‌కే అభిమానులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. టోర్నీ కీలక దశకు చేరుకుంటున్న తరుణంలో ఇది జట్టుకు పెద్ద లోటుగా మారింది. ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆయుష్ మాత్రే బ్యాటింగ్ చేస్తుండగా కండరాల గాయానికి (హ్యామ్‌స్ట్రింగ్) గురయ్యాడు. క్రీజులో పరుగు తీస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిన ఆయుష్, నొప్పితో విలవిలలాడుతూ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ప్రాథమిక చికిత్స అనంతరం పరీక్షలు నిర్వహించిన వైద్యులు, గాయం తీవ్రత ఎక్కువగా ఉందని తేల్చారు. చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం తమ సామాజిక మాధ్యమ వేదిక ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. "ఆయుష్ మాత్రే ఎడమ కాలు కండరాల గాయం కారణంగా ఈ సీజన్ నుంచి తప్పుకుంటున్నాడు. అతను కోలుకోవడానికి కనీసం 6 నుంచి 12 వారాల సమయం పడుతుంది. ఈ క్లిష్ట సమయంలో అతనికి అండగా ఉంటాం, ఆయుష్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం" అని జట్టు యాజమాన్యం పేర్కొంది. ప్రస్తుత సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్, సంజూ శామ్సన్ ఓపెనర్లుగా వస్తుండగా, మూడో స్థానంలో ఆయుష్ మాత్రే నమ్మదగ్గ ఆటగాడిగా ఎదిగాడు. కీలక సమయాల్లో ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో అతను పోషించిన పాత్ర అమోఘం. ఇప్పుడు అతను అందుబాటులో లేకపోవడంతో, ఆ స్థానాన్ని భర్తీ చేసే సరైన ఆటగాడి కోసం కెప్టెన్, కోచింగ్ బృందం అన్వేషిస్తోంది. మిడిల్ ఆర్డర్‌లో అనుభవజ్ఞులైన ఆటగాళ్లపై ఇప్పుడు అదనపు భారం పడనుంది. ఆయుష్ స్థానంలో కొత్త ఆటగాడిని తీసుకునే అవకాశంపై సీఎస్‌కే ఇంకా స్పష్టత ఇవ్వలేదు. రీహాబిలిటేషన్ ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు మూడు నెలలు పట్టే అవకాశం ఉండటంతో, అతను వచ్చే దేశవాళీ సీజన్ నాటికి సిద్ధమవుతాడని భావిస్తున్నారు. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న చెన్నై జట్టుకు, ఈ మార్పులు ఏ మేరకు కలిసి వస్తాయో వేచి చూడాలి.

# క్రికెట్‌లో బిష్ణోయ్ గ్యాంగ్ కలకలం

క్రికెట్ ప్రపంచంలో మరో కలకలం రేగింది. పవిత్రమైన క్రీడగా భావించే క్రికెట్‌లో మాఫియా అడుగుపెట్టిందన్న వార్త క్రీడాభిమానులను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. టీ20 వరల్డ్ కప్ 2026 వేదికగా సాగుతున్న ఈ కుంభకోణంలో కెనడా జాతీయ జట్టు కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే ఇక్కడ విస్తుపోయే విషయం ఏమిటంటే... ఈ ఫిక్సింగ్ వెనుక భారత మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కోడై కూస్తోంది. ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ ఇప్పటికే రంగంలోకి దిగి విచారణను వేగవంతం చేసింది. కెనడియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ కథనం ప్రకారం.. జూలై 2025లో బ్రిటిష్ కొలంబియాలోని ఒక రెస్టారెంట్‌లో జరిగిన సంఘటన ఈ కుంభకోణానికి పునాది వేసింది. అక్కడ భోజనం చేస్తున్న కెనడా జాతీయ జట్టు స్టార్ ప్లేయర్ దగ్గరకు ఇద్దరు వ్యక్తులు వచ్చి, తాము బిష్ణోయ్ గ్యాంగ్ ప్రతినిధులమని పరిచయం చేసుకున్నారట. దిల్‌ప్రీత్ బజ్వాను జట్టులోకి తీసుకోవడమే కాకుండా, అతన్ని కెప్టెన్‌గా నియమించడానికి మద్దతు ఇవ్వాలని, లేదంటే అతని కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరించినట్లు సమాచారం. గన్ పాయింట్ బ్లాకులో పెట్టి బెదిరించి జట్టు కెప్టెన్‌ను మార్చడం క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి కావచ్చు. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా బౌలింగ్ చేసిన ఒక ఓవర్ విపరీతమైన అనుమానాలకు తావిచ్చింది. ఆ ఓవర్‌లో అతను అనూహ్యంగా పరుగులు ఇచ్చుకోవడం, బౌలింగ్ శైలి అనుమానాస్పదంగా ఉండటంతో ఐసీసీ అధికారులు అప్రమత్తమయ్యారు. స్పాట్ ఫిక్సింగ్ జరిగిందన్న బలమైన అనుమానంతో బజ్వా మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసి, అతనిపై విచారణ చేపట్టారు. ఈ క్రమంలోనే గ్యాంగ్‌స్టర్లతో అతనికి ఉన్న లింకులు బయటపడుతున్నాయి. జైలులో ఉంటూనే నెట్‌వర్క్ నడిపే బిష్ణోయ్, ఇప్పుడు క్రికెట్ బెట్టింగ్ మాఫియాలోకి కూడా ప్రవేశించాడని రిపోర్టులు చెబుతున్నాయి. కేవలం ఆటగాళ్లే కాకుండా, క్రికెట్ కెనడా ప్రెసిడెంట్ అరవిందర్ ఖోసా కూడా ఈ ముఠాకు సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దిల్‌ప్రీత్ బజ్వాను కెప్టెన్ చేయడంలో ఖోసా కీలక పాత్ర పోషించారని, ఇది కేవలం మ్యాచ్‌లు ఫిక్స్ చేసి డబ్బు సంపాదించడానికే అని కొందరు బోర్డు సభ్యులు ఆరోపిస్తున్నారు.

# ఐపీఎల్‌లో క్షుద్రపూజల కలకలం..

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా ఒక వింత సంఘటన చోటు చేసుకుంది. సీఎస్‌కే బ్యాటర్ అవుట్ కావడానికి సరిగ్గా కొన్ని సెకన్ల ముందు, ఒక ఎస్‌ఆర్‌హెచ్ అభిమాని నిమ్మకాయతో ఏదో తంత్రం చేస్తున్నట్టుగా ఉన్న వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఇది చూసిన క్రికెట్ ఫ్యాన్స్ షాక్ అయ్యారు. దీనిపై చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం బీసీసీఐకి అధికారికంగా ఫిర్యాదు చేసినట్టు ఒక లేఖ కూడా బయటకు వచ్చింది. అయితే, ఆ లేఖ ఏఐ సృష్టించిన ఫేక్ లెటర్ అని తేలినా, చర్చ మాత్రం ఆగలేదు. ఈ వివాదంపై ఐపీఎల్ వ్యవస్థాపక చైర్మన్ లలిత్ మోదీ స్పందిస్తూ ఒక పెద్ద బాంబు పేల్చారు. సీఎస్‌కే లేఖ ఫేక్ కావొచ్చు కానీ, ఐపీఎల్‌లో క్షుద్రపూజలు జరగడం మాత్రం పచ్చి నిజమని ఆయన ట్వీట్ చేశారు. "గతంలో ఒక టీమ్ ఓనర్ ప్రత్యర్థి జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో ఇలాంటి పూజలు చేయించిన విషయం నాకు తెలుసు. 2011 సీజన్‌లోనే దీనిపై ఆధారాలతో సహా సదరు టీమ్ ఓనర్లను హెచ్చరించాను" అని మోదీ పేర్కొన్నారు. అంతేకాదు, ఈ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడింది ఎవరో త్వరలో తాను తీయబోయే సినిమా లేదా టీవీ సిరీస్‌లో బయటపెడతానని ఒక క్లిఫ్ హ్యాంగర్ ఇచ్చారు. క్షుద్రపూజల గోల ఇలా ఉంటే, మైదానంలో ఆట మాత్రం జోరుగా సాగుతోంది. శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం 11 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆరు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలతో వారు దుమ్మురేపుతున్నారు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆరు మ్యాచ్‌ల్లో మూడు గెలిచి నాలుగో స్థానంలో ఉండగా.. ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ కేవలం ఒకే విజయంతో పట్టికలో అట్టడుగున ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.



బుధవారం, ఏప్రిల్ 22, 2026 | పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# ప్యారడైజ్ కోసం రెండేళ్లు

## నటి కాయదు లోహర్ సంచలన నిర్ణయం



తెలుగు సినీ పరిశ్రమలో ఒకే సినిమాకు ఏళ్ల తరబడి సమయం కేటాయించడం అరుదైన విషయం. గతంలో బాహుబలి వంటి భారీ ప్రాజెక్ట్ కోసం అనుష్క శెట్టి తన కెరీర్‌లో ఐదు సంవత్సరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో యువ నటి కాయదు లోహర్ కూడా సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న 'ప్యారడైజ్' సినిమా కోసం కాయదు లోహర్ దాదాపు రెండేళ్లుగా మరే ఇతర ప్రాజెక్ట్‌కి కమిట్ కాకుండా పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే దృష్టి పెట్టింది. ఎదుగుతున్న హీరోయిన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పెద్ద రిస్క్‌గా సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల కాయదు లోహర్ నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అలాంటి సమయంలో కొత్త అవకాశాలను పక్కన పెట్టి ఒక్క ప్రాజెక్ట్‌పైనే
ఆధారపడటం ఆమె కెరీర్‌కు సవాల్‌గా మారవచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ 'ప్యారడైజ్' ఆశించిన స్థాయిలో హిట్ కాకపోతే, దాని ప్రభావం ఆమె భవిష్యత్తుపై పడే అవకాశముంది. అయితే ఈ సినిమాలో కాయదు పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, నటనకు మంచి స్కోప్ ఉన్నట్టుగా తెలుస్తోంది. భావోద్వేగపూరిత సన్నివేశాల్లో తన ప్రతిభను చూపించే మంచి ఛాన్స్ ఆమెకు దక్కిందని సమాచారం. ఇదే కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కి అంత సమయం కేటాయించినట్లు తెలుస్తోంది. నాని వంటి ప్రతిభావంతుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం కూడా కాయదు కెరీర్‌కు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే, కాయదు లోహర్‌కు పెద్ద బ్రేక్ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పరిశ్రమలో వరుస సినిమాలు చేయడం కూడా నటీమణుల కెరీర్‌కు ముఖ్యమే. ఒకే ప్రాజెక్ట్‌పై ఎక్కువ కాలం ఆధారపడితే ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గతంలో 'సైజ్ జీరో' కోసం అనుష్క తీసుకున్న రిస్క్ తర్వాత ఆమె కొంతకాలం గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాయదు లోహర్ తీసుకున్న ఈ నిర్ణయం సక్సెస్ అవుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. 'ప్యారడైజ్' విడుదల తర్వాత ఆమె టాలీవుడ్‌లో టాప్ లీగ్‌లో చేరుతుందా అనే ప్రశ్నకు సమాధానం దొరకనుంది.




# జూన్ 11న డ్రాగన్ విడుదల

ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానున్న డ్రాగన్ చిత్రం కొత్త విడుదల తేదీని నిర్మాణ సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 11న విడుదల చేయనున్నట్లు తెలిపింది. తుపాను తన లక్ష్యాన్ని కనుగొంది. 2027 జూన్ 11న థియేటర్‌లలో తుపాను రావడం ఖాయం అంటూ కొత్త విడుదల తేదీతో పాటు ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. మొదట ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ భావించారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండడంతో దీన్ని ఈయేడాది జూన్ 25కు వాయిదా వేశారు. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు మిగిలిఉండడంతో ఇప్పుడు వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ప్రశాంత్ నీల్ మేకింగ్ విషయంలో ఎక్కడా రాజీపడకుండా దీన్ని రూపొందిస్తున్నారు. సినిమా ఆలస్యమైనా.. అభిమానులు కోరుకునేలా ఉండేలా చూస్తున్నారు.ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. 'డ్రాగన్' అనే పేరు ప్రచారంలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ తన లుక్ మార్చుకున్నారు. బరువు తగ్గి నాజూగ్గా కనిపిస్తున్నారు. ఇటీవల తన జిమ్ ఫొటో విడుదల చేయగా అది వైరల్ అయింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# నేను మలయాళీని కాదు.. తమిళ అమ్మాయిని


**తన మాతృభాష తమిళం అని మాత్రమే చెప్పానన్న పల్లవి ఏ భాషను తక్కువ చేసే ఉద్దేశం తనకు లేదని వ్యాఖ్య**



టాలెంట్, సహజమైన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న సాయి పల్లవి, ప్రస్తుతం బాలీవుడ్‌లో రణబీర్ కపూర్ సరసన 'రామాయణ' చిత్రంలో సీతగా నటిస్తూ బిజీగా ఉంది. అయితే, కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా, గతంలో తాను చేసిన ఒక వ్యాఖ్యను కొందరు వక్రీకరించడంపై తాజాగా ఆమె స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేసింది.
అసలు ఏం జరిగిందంటే... దాదాపు నాలుగేళ్ల క్రితం ఒక ప్రెస్ మీట్‌లో, "మీరు మలయాళీలు అయి ఉండి తమిళం ఇంత బాగా ఎలా మాట్లాడుతున్నారు?" అని ఒక రిపోర్టర్ ప్రశ్నించారు. దానికి సాయి పల్లవి సమాధానమిస్తూ, "నేను తమిళ అమ్మాయిని, మలయాళీని కాదు" అని స్పష్టం చేసింది. అయితే, రెండేళ్ల తర్వాత కొందరు ఈ మాటలను వక్రీకరించి, "మలయాళీ అని పిలిచినందుకు సాయి పల్లవికి కోపం వచ్చింది" అంటూ తప్పుడు ప్రచారం చేశారు.
ఈ ప్రచారంపై తాజాగా ఆమె స్పందిస్తూ.. "ఆ హెడ్‌లైన్ చూసి నేను షాక్‌కు గురయ్యాను. నేను అనని మాటలను నాపై మోపడం బాధాకరం. నేను కోయంబత్తూరులో పుట్టి పెరిగాను, నా మాతృభాష తమిళం అని మాత్రమే చెప్పాను. ఏ భాషను తక్కువ చేసే ఉద్దేశం నాకు లేదు" అని సాయి పల్లవి వివరణ ఇచ్చింది.

# శివాజీ చరిత్ర ఆధారంగా రాజా శివాజీ

మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరగాథను వెండితెరపై ఆవిష్కరిస్తూ రితేష్ దేశ్‌ముఖ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'రాజా శివాజీ' చిత్రం ప్రస్తుతం దేశవ్యాప్తంగా సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ చారిత్రక చిత్రానికి రితేష్ దేశ్‌ముఖ్ స్వయంగా దర్శకత్వం వహిస్తుండగా, ఆయన భార్య జెనీలియా దేశ్‌ముఖ్ తన సొంత నిర్మాణ సంస్థ ముంబై ఫిల్మ్ కంపెనీ మరియు జియో స్టూడియోస్ భాగస్వామ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే భారీ విజువల్స్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఒక కీలకమైన ప్రతినాయక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం చేసిన పోరాటాన్ని, ఆయన సాహసాలను ఎంతో గ్రాండ్‌గా చూపించబోతున్న ఈ సినిమాను మరాఠీ మరియు హిందీ భాషల్లో ప్రధానంగా రూపొందించారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా మే 1వ తేదీన
ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. గతంలో 'వేద్' వంటి భారీ విజయాలను అందుకున్న రితేష్-జెనీలియా కాంబో ఈ చారిత్రక చిత్రంతో మరోసారి బాక్సాఫీస్ వద్ద తమ సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు




# జైలర్-2 షూటింగ్ పూర్తి

సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'జైలర్ 2' సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ గురించి తాజాగా కీలక అప్‌డేట్ వెలువడింది. చిత్ర బృందం అధికారికంగా షూటింగ్ పూర్తయిందని ప్రకటించడంతో, అభిమానుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. షూటింగ్ పూర్తయిన సందర్భంగా చిత్ర యూనిట్ రజనీతో కలిసి కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరుపుకుంది. ఈ సందర్భంగా బయటకు వచ్చిన ఫోటోలు, వీడియోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి ప్రవేశించింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా పూర్తి చేస్తే, సినిమా అనుకున్న సమయానికి ముందే విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు చిత్ర బృందం అధికారిక విడుదల తేదీని ప్రకటించలేదు.




# 'సూర్య బి పాజిటివ్' చిత్ర టీజర్ విడుదల

కాళీ క్రాఫ్ట్స్ మరియు నిర్మలం డ్రామాస్ బ్యానర్లపై సుబ్బా మాధవరపు దర్శకత్వంలో రూపొందిన 'సూర్య బి పాజిటివ్' చిత్ర టీజర్ విడుదల వేడుక హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు కౌశిక్ పెగల్లపాటి (కిష్కింధపురి ఫేమ్), మురళీకాంత్ దేవసోత్ (దండోరా ఫేమ్) ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర టీజర్‌ను ఆవిష్కరించారు. చరణ్ పీసర్ల హీరోగా నటిస్తూ డైలాగ్స్ రాయడంలోనూ పాలుపంచుకున్న ఈ చిత్రంలో యానీ డయానా, దివ్య విశ్వకర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. టీజర్ ఆవిష్కరణ అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన మురళీకాంత్ దేవసోత్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఒక సినిమాను నిర్మించడం ఎంత కష్టమో తనకు తెలుసని, అమెరికాలో ఉద్యోగం చేస్తూనే సుబ్బా మాధవరపు ఇక్కడికి వచ్చి పట్టుదలతో ఈ సినిమాను పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. టీజర్‌లోని విజువల్స్, నటీనటుల ప్రతిభ సినిమాపై ఆసక్తిని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మరో అతిథి కౌశిక్ పెగల్లపాటి మాట్లాడుతూ, చరణ్ తనకు కాలేజీ జూనియర్ అని, హీరోగా గుర్తింపు తెచ్చుకోవాలనే తపన అతనిలో బలంగా ఉందని అన్నారు. టీజర్ ఎడిటింగ్ స్టైల్ చాలా ప్రత్యేకంగా ఉందని, ఒక సామాన్యుడి కథను వెండితెరపై ఆవిష్కరిస్తున్న తీరు ప్రేక్షకులను మెప్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరో చరణ్ పీసర్ల తన ప్రసంగంలో ఉద్వేగానికి లోనయ్యారు. గతంలో మూడు సినిమాలు చేసినా అవి విడుదల కాలేదని, ఈ నాలుగవ ప్రయత్నం ద్వారా నటుడిగా ప్రేక్షకుల నుంచి అర్హతను ఆశిస్తున్నానని తెలిపారు. నటి సుజాత దీక్షిత్ మాట్లాడుతూ, తన నిజస్వరూపానికి భిన్నంగా ఈ చిత్రంలో నిశ్శబ్దంగా ఉంటూ కళ్ళతో పలికించే పాత్రను దర్శకుడు తనతో చేయించారని తెలిపారు. హీరోయిన్లు యానీ డయానా, దివ్య విశ్వకర్మ తమకు తెలుగు రాకపోయినా చిత్ర బృందం ఎంతో సహకరించిందని, ఇదొక మంచి అనుభూతిని ఇచ్చిందని అన్నారు. బలగం సత్య, లిరిసిస్ట్ రాంబాబు గోసాల కూడా చిత్ర విజయానికి తమ ఆకాంక్షలను తెలియజేశారు. త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులను పలకరించనుంది.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com